ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda,Srikakulam
27-7-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 178 పేజీలు: 10+4 వెల: 6.50

సైన్యం బలోపేతానికే అగ్నిపథ్: ప్రధాని మోడీ
యేటా 2.5% పెరుగుతున్న కేన్సర్ కేసులు: నడ్డా
5లో


శుక్రవారం లడఖ్‌లో కార్గిల్ అమరవీరుల యుద్ధస్మారకం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# ఆ కుట్రలు తిప్పికొడతాం

## కార్గిల్ నుంచి పాక్‌కు ప్రధాని మోడీ హెచ్చరిక

## విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు నివాళులు

**లడఖ్, జులై 26:** గత చరిత్ర నుంచి పాకిస్థాన్ ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ప్రధాన మంత్రి దుయ్యబట్టారు. ఉగ్రవాదాన్ని అణచివేసి శత్రువు లకు ధీటైన బదులిస్తామని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలను పణంగాపెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కార్గిల్ 25వ విజయదివస్‌ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లడఖ్‌వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించిన అమరజవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. 'గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృతప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణ పాఠాలు నేర్చుకోలేదు. సరికదా.. ఉగ్రవాదం,

>>2

# ఢిల్లీ వెళ్లిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం సాయంత్రంతో ముగియడటంతో ఆయన డిల్లీకి వెళ్లారు. రాత్రి 8 గంటలకు వన్ జన్ పథ్ రోడ్డుకు చేరుకుంటారు. రాత్రి అక్కడే బస చేస్తారు. ఈ నెల 27న డిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి అయోగ్ సమావేశం జరగనుంది. ఈ సమావేశం సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఏపీకి సంబంధించిన అంశాలపై సమావేశంలో చంద్రబాబు ప్రస్తావించనున్నారు. పోలవరం ప్రాజెక్టు, కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంపై చంద్రబాబు మాట్లాడనున్నట్లు సమాచారం సమావేశం ముగిసిన తరువాత ప్రధాని నరేంద్ర మోడీ సహా, పలువురు కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఎవరెవరితో భేటీ అవుతారనే విషయంపై అధికారిక సమాచారం లేదు. శనివారం సాయంత్రం చంద్రబాబు తిరిగి విజయవాడ చేరుకోనున్నారు.


శుక్రవారం అర్ధరాత్రి తర్వాత (భారత కాలమాన ప్రకారం) ప్యారిస్‌లో అట్టహాసంగా జరిగిన ఒలింపిక్ క్రీడల ప్రారంభోత్సవ దృశ్యాలు

# అట్టహాసంగా ఒలింపిక్స్ ఆరంభం

## ప్యారిస్ వీధుల్లో ఒలింపిక్ క్రీడాభిమానుల సంబరాలు

**ప్యారిస్,జులై 26:** ప్రపంచవ్యాప్తంగా వచ్చిన దేశాల క్రీడాకారుల పతాక మార్చ్‌తో ఒలింపిక్స్ క్రీడలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఇతర క్రీడాభిమానులు, క్రీడాప్ర ముఖులతో ప్యారిస్‌లోని ఒలింపిక్స్ స్టేడియం నిండిపోయింది. ముందుగా ప్రపంచదేశాలను చుట్టివచ్చిఇన ఒలింపిక్‌క్రీడాజ్యోతితో వేదికవద్ద ఉన్న ఒలింపిక్స్ టార్చ్‌ను వెలిగించారు. అనంతరం ఆయా దేశాలక్రీడాకారుల బృందాలు ఒకదాని వెంట ఒకటిరావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 16 రోజులపాటు జరిగే ఈక్రీడలను తిలకించేందుకు కూడా భారీ సంఖ్యలోనే క్రీడాభి మానులు వచ్చారు. మొత్తం 10,500

PARIS 2024

>>2

# ఆర్థిక అరాచకం సృష్టించిన వారిని వదలం

## గత ఐదేళ్లలో లెక్కకు మించిన ఆర్థిక నేరాలు: డి.సిఎం పవన్



**విజయవాడ.జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆర్థికంగా అరాచకత్వాన్ని సృష్టించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు.గత అయిదేళ్ళకాలంలో అవకాశం ఉన్న అన్నిరంగాల్లో లెక్కకు మించిన ఆర్థిక నేరాలు జరిగాయన్నారు. ఇసుకదోపడి.మైనింగ్ తవ్వకాలు,ఇతరరత్రా అనేక ఆర్థిక నేరాలు జరిగాయన్నారు. ఇసుకను అడ్డుపెట్టుకుని రూ.కోట్లు సంపాదించుకునారన్నారు.యంత్రాలను వినియోగించడంతప్పని ప్రశ్నించిన వారిని చిత్రహింసలుకు గరిచేసిందన్నా ప్రతి ఆర్థిక నేరానికి బాధ్యులుగా ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టమన్నారు.నేరస్తులు ఏ స్థాయిలో ఉన్నా వారిపై ఉపేక్ష ఉండదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికి ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసారు.పవన్ ఈ అంశాలపె మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు


>>2

# లక్షలకోట్ల అప్పుల్లో మునిగాం

**విజయవాడ.జూలై26.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల అభిష్టానికి అనుగుణంగా, వారికిచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ దేశంలో అత్యంత శక్తివంతమై రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌ను నిలుపుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. వైకాపా హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. పలు అంశాలను ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటెషన్: ద్వారా వివరించారు. తమపై ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోమని చంద్రబాబు తెలిపారు.విభజన జరిగినప్పుడు చాలా సమస్యలు వచ్చాయి. గతంలో పింఛన్లు కూడా రావనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో ఆదాయం తక్కువ వస్తోంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఏపీకి 46శాతం, తెలంగాణకు 54 శాతం ఆదాయం వచ్చింది. కంపెనీలు, ఆస్తులు హైదరాబాద్‌లో ఉన్నాయి. పునర్వి భజన చట్టంలోని షెడ్యూల్ 9,10 సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. సేవల రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళ్తే ఏపీకి వ్యవసాయం వచ్చింది. రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళ్తుంది. నాకు పేరొస్తుందని పట్టిసీమను సరిగా నిర్వహించలేదు. పోలవరం పూర్తిచేస్తే ప్రతి ఎకరాకు సాగు నీరందుతుంది. రూ. 1.667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైకాపా పాలనలో పట్టిసీ మను కూడా సరిగా నిర్వహించలేదు. విజయవాడ, రాజమహేంద్రవరం, తిరువతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చాం. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశాం పోలవరం ప్రాజెక్టు కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం. తెదేపా అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసింది. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు సూచించారు. ఇప్పుడు రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ కట్టాల్సి న పరిస్థితి.న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తాం. గత అభివృద్ధి కొనసాగితే ఏపికి రాజధాని నిలయంగా మారేది. అమరావతికి 30 వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3 లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి. అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాం. గతంలో పరిశ్రమల ద్వారా 7.72 లక్షల ఉద్యోగాలు సృష్టించాం. వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచాం. తలసరి ఆదాయం 13.2 శాతానికి తీసుకురాగలిగాం. గత ఐదేళ్లలో వ్యవసాయంలో వృద్ధి రేటు 5.7 శాతం, సేవల రంగంలో 2 శాతం తగ్గింది. వృద్ధి రేటు 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయింది.దీంతో జీఎస్‌డీపీ కంట్రిబ్యూషన్

>>2

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ధ్వంసం చేసి వెళ్లింది..
అమరావతిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3 లక్షల కోట్ల ఆస్తి
సూపర్‌సిక్స్‌లోని అన్ని హామీలు అమలు చేస్తాం
ఎపికి పూర్వవైభవం తెస్తాం: సిఎం చంద్రబాబు
గత ఆర్థిక అవకతవకలపై శ్వేతపత్రం విడుదల



# అసెంబ్లీ నిరవధిక వాయిదా

## సభ్యుల సహకారానికి స్పీకర్ ధన్యవాదాలు



**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్ర వారం నిరవధికంగా వాయిదా పడ్డాయి,16వ శాసనసభ మొదటి సమా వేశాలు ఈ నెల 22న ప్రారంభమయ్యాయి.తొలిరోజు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు.తొలి రోజు సమావేశాలకు ఎన్డీఏ కూటమి విపక్షంగా ఉన్న వైకాంగ్రెస్ పార్టీ నల్లకండువాలతో హాజ రయి,కొద్ది సేపు గవర్నర్ ప్రసంగం జరుగుతుండగా ప్రభుత్వ హింసాత్మక విధానాలకు పాల్పడుతుందంటూ నినాదాలను కొద్దిసేపటి తరువాత వాకౌట్ చేసారు. తరువాత సమావేశాలకు హాజరు కాలేదు.సమావేశాలను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థికంశాలపై శ్వేత పత్రం విడుదల చేసిన అనంతరం ఆయనతో పాటు పలువురు శాసనసభ్యులు,మంత్రులు ఆ అంశంపై చర్చిం చారు. అనంతరం సభను నిరవధికవాయిదా వేస్తున్నట్లు స్పీకరు అయ్యన్న పాత్రుడు ప్రకటించారు.సభ అయిదు రోజులు జరిగితే రెండవ రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెబుతూ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చించారు.ల్యాండ్ టైటిలింగ్ రద్దు, ఆరోగ్య విశ్వవిద్యాలయానికి డాక్టర్ ఎన్టీ ఆర్ పేరును తిరిగి మార్పు చేసే తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. వీటినీ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. సభలో మద్యం పాలసీ,శాంతి భద్రతలు,ఆర్థికశాఖలపై చంద్రబాబు శ్వేత పత్రాలు విడుదల చేసారు. గత అయిదేళ్ళలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకే శ్వేత పత్రాలు విడుదల చేసినట్లు ప్రకటించారు.సభ నిరవధిక వాయిదా సందర్భంగా స్పీకరు అయన్నపాత్రుడు ఈ సమాచారాన్ని వెల్లడించారు.మొత్తం 27గంటల 28 నిమిషాలపాటు సభ కార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు. శాసనసభలో సభ్యులు 26 ప్రశ్నలు ప్రభుత్వానికి సంధించారు. అందులో స్వల్పవ్యవధి ప్రశ్న

>>2

# నీతి ఆయోగ్ భేటీ నేడే

## బిజెపియేతర సిఎంలు డుమ్మా

**న్యూఢిల్లీ,జులై 26:** స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ఉన్న మోడీ సర్కారు మూడోసారి పాలనచేపట్టిన తర్వాత మొదటిసారిగా జరగనున్న నీతి ఆయోగ్ పాలకవర్గ సమావేశానికి బిజెపియేతర ముఖ్యమంత్రులు డుమ్మా కొడుతున్నారు. ఎక్కువగా ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ఆధ్వర్యంలో ఉన్న రాష్ట్రాల సిఎంలే గైర్హాజరు అవుతున్నారు. ఒక్క బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాత్రమే ఈ సమావేశంలో పాల్గొంటామని రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని చెపుతున్నారు. ఇప్పటికే ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఇక కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కర్ణాటక సిఎం సిద్దరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు,తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిలు కూడా తాము నీతి ఆయోగ్ సమావేశా నికి హాజరుకావడంలేదని ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాలపట్ల పక్షపాతం చూపించారని వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా

>>2

పాఠశాలలో గోడ కూలి

# విద్యార్థి మృతి

## బాధితులను ఆదుకుంటామని అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి లోకేష్


మహేంద్ర (ఫైల్)

**నెల్లూరు,జులై 26 ప్రభాతవార్త-విద్య:** పాఠశాల ఆవరణలో గోడ కూలి విద్యార్థి మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం నెల్లూరు నగరంలో చోటు చేసుకుంది. బాధితులు,పోలీ సులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు నగరంలోని ఇస్కాన్‌సిటీ ప్రాంతంలో అపార్ట్ మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తూ కొత్తపాళెం గురవయ్య, రూపలు జీవనం సాగిస్తున్నారు. వీరికి కొత్తపాళ్లెం సందీప్, మహీంద్ర ఇద్దరు పిల్లలు, మహీంద్రా నెల్లూరు నగరంలోని బివినగర్‌లో గత చిన్న కెఎన్‌ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం పాఠశాలకు వెళ్లిన మహీంద్ర తోటి స్నేహితులతో కలిసి ఆడుకుం టున్న సమయంలో పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న అదనపు గదుల గోడ, సన్‌సెడ్ కూలి విద్యార్థి మహే ంద్ర తలపై పడటంతో సంఘటనా స్థలంలోనే విద్యార్థి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా సమ గ్రశిక్ష ఏపిసీ ఉషారాణి, ఆర్డీఓ మలోలా, తెలు గుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గును కుల కిషోర్‌లు సంఘటా స్థాలాన్ని పరిశీలించి మృతుని కుటంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుని కటుంబానికి అన్నీ విదాలా ఆదుకునేల చర్యలు తీసుకుంటామని నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ సంఘటన

>>2



## హామీలు అమలు చేయని సిఎం చంద్రబాబు

### జగన్ విమర్శ

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అసమర్ద స్దితిలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఉన్నారని వైకాంగ్రెస్ పార్టీ నేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.తమ పార్టీ ఇండియా కూటమితో జత కట్టడం లేదన్నారు.ఢిల్లీలో తాము జరిపిన

>>2

# గడపగడపలో కన్నీటి వ్యథలు

యస్.కె.యం.జాని/చింతూరు

**చింతూరు జూలై 26 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న నిర్వాశితుల కన్నీటిగాథలు కోకొల్లలు. గోదావరి-శభరి నదుల వరదలతో ప్రతి ఏటా సర్వం కోల్పోతూ నరకం చూస్తున్న ఇక్కడి ప్రజల జీవితాల్లోకి పాలకులు ఒక్కసారి తొంగిచూసి,ఇక్కడ మీరు ఉండి ఉంటె మీకు ఎంత బాధ అనిపిస్తూందో ఒక్కసారి మానవత్వంతో ఆలోచించండి.వరదలు వచ్చి ఊళ్ళపై పడితె.పిల్లా పాపలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని బ్రతుకుజీవుడా అంటూ ఎగువ ప్రాంతాలకు తరలిపోయి గుక్కెడి గంజి నీళ్ళకు కూడా గతిలేక బురదనీటితో ఆకలితీర్చుకున్న కుటుంబాల కన్నీటి గాథలెన్నో ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం కోల్పోయి,ఉన్న ఇంటిని,సాకిన ఊరిని,అన్నంపెట్టిన భూములను వదులుకోని ఎక్కడికో తరలివెళ్ళటానికి మానసికంగా సిద్దంగా ఉన్న ఒక్కో నిర్వాశిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించటం ఒక్కటే పరిష్కార మార్గం.నిత్యం వరదలతో నరకం చూస్తున్న నిర్వాశితులు కుటుంబాలకు న్యాయం చేయటం ,వారి జీవితాల్లో వెలుగులు నింపి వారికి పునఃజన్మ ప్రసాదించినట్టె .పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వీలిన మండలాలు అటంకా కూడదు అనే లక్ష్యంతో రాష్ట్రవిభజనలో పట్టుబట్టి ఏడు మండలాలను ఎపిలో కలుపుకున్న చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా

>>2

గోదావరి-శబరి వరదలతో
సర్వంకోల్పోతున్న నిర్వాసితులు
పోలవరం పరిహారమే పరిష్కారం
కుదేలైన వ్యవసాయం-యేటా వందల కోట్ల నష్టం


వరదలో సర్వం కోల్పోయిన ఓ గ్రామం(ఫైల్)



శుక్రవారం సుల్తాన్‌పూర్‌లో జిల్లా కోర్టుకు హాజరవుతున్న కాంగ్రెస్ నేత రాహుల్

# లక్షలకోట్ల అప్పులో మునిగాం

>> రూ.6.94 లక్షల కోట్లకు తగ్గింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా రూ.76,195 కోట్లు తగ్గిపోయింది.ఇసుక అక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ.7వేల కోట్లు గనుల దోపిడీ ద్వారా రూ.9,750 కోట్ల నష్టం జరిగింది. పోలవరం పూర్తయి ఉంటే రూ.45 వేల కోట్ల ఆదాయం వచ్చేది. గత ప్రభుత్వం కేంద్రం పథకాలను సరిగా వినియోగించలేదు. స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు చేశారు. 33 విభాగాల్లో ఉన్న రూ.4,700 కోట్లు మళ్లించారు. స్పెషల్ మార్జిన్ పేరుతో రూ.20,676 కోట్లు ఏపీఎస్‌బీసీఎల్‌కు మళ్లించారు. ఎఆర్ఈటీ పెట్టి రూ.14,275 కోట్లు మళ్లించారు. 15 ఏళ్ల ఆదాయం మళ్లించేందుకు ఎఆర్ఈటీ పెట్టారు. విశాఖపట్నంలో రూ.1,942 కోట్ల విలువైన ఆస్తులను తాకట్టు పెట్టారు. దాదాపు రూ.40 వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారు. స్థానిక సంస్థల నుంచి రూ.3,142 కోట్లు, డిస్కంల నుంచి రూ.2,66 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5,243 కోట్లు మళ్లించారు" అని చంద్రబాబు వివరించారు.ప్రజల జీవన ప్రమాణాలను ఏ విధంగా పెంచాలనేది ఆలోచిద్దామని సభ్యులను ఉద్దేశించి సీఎం అన్నారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను అవలంబిద్దామని వినూత్నమైన విధానాలతో రాష్ట్రాన్ని బాగుచేద్దామని చెప్పారు. "ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలను అమలు చేస్తాం. అటు కేంద్రం ప్రభుత్వ సాయం. ఇటు మనం కూడా కష్టపడి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముందుకెళ్దాం. గత పాలకులు రాష్ట్రానికి ఎంత అన్యాయం చేశారో ప్రజలకు తెలియాలి. అందుకే శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఏపీని మళ్లీ రీబిల్డ్ చేయాలి. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మనమంతా అనునిత్యం పనిచేయాలి" అని సీఎం కోరారు.ఏపీ నుంచి తెలంగాణాను విభజన సమయంలో ఏపీకి వచ్చిన రూపేణా అందిన ఆదాయం 46 శాతం అని వెల్లడించారు. అదే సమయంలో 58 శాతం జనాభా ఉంది. అక్కడినుంచే సమస్యలు ప్రారంభం అయ్యాయని, ఆస్తులు హైదరాబాద్‌లో ఉండిపోయాయని వివరించారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10 లోని అంశాలు ఇప్పటికి పరిష్కారం చేసుకోలేకపోయామని చంద్రబాబు చెప్పారు. 2014 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏపీ తలసరి ఆదాయం రూ.95 వేలుగా ఉంది. విభజన తర్వాత ఏపీ తలసరి ఆదాయం రూ.93,903. అదే సమయంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104కి పెరిగింది. ఆయా రంగాల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులు మనమే తీర్చాలి,కొన్ని రంగాల్లో దశాబ్దాన్నర పాటు బకాయిలు చెల్లిస్తునే ఉండాల్సొస్తుంది.2018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది.2019–24 మధ్య ఏపీ ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు.అన్నవస్త్ర ఇసుక విధానంతో 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధి కోల్పోయారు. మునుపెన్నడు జరగని విధంగా బిల్లు చెల్లింపుల కోసం దాదాపు 25000 కేసులు దాఖలయ్యాయన్నారు.అనేక కేసుల్లో అధికారులపై వ్యక్తిగత హాజరు,అరెస్ట్ వారెంట్లతో కూడిన ధిక్కార కేసులు నమోదైన ఫలితంగా బ్యూరోక్రసీని అవమానించడం .వారిని బలిపశువులను చేయడంతో పాటు పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మిళిత వృద్ధి రేటు 8.1శాతానికి పడిపోయిందన్నారు. రెవెన్యూ వ్యయం 7.8శాతం నుండి 10.5శాతానికి పెరిగిందన్నారు.మూల ధనం వ్యయం వృద్ధి దారుణంగా 26.4శాతం నుండి 3.4శాతానికి క్షీణించింది. ప్రజాస్వామ్యాన్ని పునస్థాపించడానికి,అపూర్వమైన తీర్పుతో ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాష్ట్రంలో 165 మంది ప్రజలు చూపిన సంకల్పానికి అభినందిస్తున్నానన్నారు. ఈ సంక్షోభమయంలో రాష్ట్రం తన పూర్వవైభవాన్ని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందన్నారు.గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో ప్రకటించారు. తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ అంబేద్కర్ జిల్లా,కాకినాడ, ఏలూరు జిల్లాల వరద ప్రభావానికి గురైనట్లు వివరించారు.4,137 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందన్నారు. 1.06లక్షల ఎకరాల్లో వరి నాట్లు మునకకు గురైనట్లు తెలిపారు.మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి.. అల్లూరి జిల్లాలోని కొన్ని చోట్ల వరద ప్రభావం ఉందన్నారు.,ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వ సహాయ శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు.శిబిరాల్లో ఉన్న వారికి రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయం.25కేజీల బియ్యం, లీటరు పామాయిల్, కందిపప్పు,బంగాళ దుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తామన్నారు. వ్యవసాయ,హోంశాఖ మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లి వరద బాధితుల్ని పరామర్శించాలని ఆదేశించానన్నారు.ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం కారణంగా బాధితులను పరామర్శించేందుకు వెళ్లలేక పోతున్నానని తెలిపారు.పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులు,అధికారులకు ఆదేశించానన్నారు.2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని సీఎం చంద్రబాబు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని రూ. 16 లక్షల కోట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని చెప్పారు. రూ. 5 లక్షల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. వైకపా అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తలసరి అప్పు రూ.1.44 లక్షలుగా ఉందని చెప్పారు.





శుక్రవారం న్యూఢిల్లీలోని నేషనల్‌వార్ మెమోరియల్ వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

>> ఒకటిగా పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు మూడు ప్రకటనలు చేసినట్లు తెలిపారు.రెండు బిల్లులు ప్రవేశపెట్టగా,అవి స్వల్ప చర్చతో ఆమోదం పొందినట్లు వివరించారు.మొత్తం శాసనసభలో 68 మంది సభ్యులు ప్రసంగించారని వెల్లడించారు.344 నిబంధన కింద ఒక చర్చ సాగిందన్నారు.ఇక ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో అత్యంత ఆసక్తికరంగా సాగింది.ప్రభుత్వ నిర్మాణాల్లో ఉక్కు అనే అంశంపై ఎంఎల్‌ఏపెన్నెత్స విష్ణుకుమార్‌రాజు,విశాఖలో హుద్‌హుద్ తుఫాను బాధితులకు ఇళ్ళపై ఎంఎల్‌ఏలు పిజివిఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణబాబు, దేవాదాయ భూముల పరిరక్షణపై ఎంఎల్‌ఏ వంశీకృష్ణరాజు, నిత్యావసర వస్తువుల ధరలుపై దాసరి సుధ,తాటిపర్తి చంద్రశేఖర్,రాష్ట్రంలో 50 ఏళ్ళుదాటిన ఎస్సీ,బీసీ.మైనార్టీలకు పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చెపట్టిందాఖు,మల్లవల్లి పారిశ్రామికవాడపై ఎంఎల్‌ఏ యార్లగడ్డ వెంకట్రావు,ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది. అత్య వసర మందుల కొరతపై బత్తుల రామకృష్ణ, గ్రామ పంచాయతీలకు 14వ,15వ ఆర్థిక నిధులపై కూన రవికుమార్, చింతమనేని ప్రభాకర్, బిఎన్ విజయకుమార్, గొండు శంకర్, గౌరు చరితారెడ్డి. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల సదస్సు పై వెలగపూడి రామకృష్ణబాబు,పీజీవీఆర్ నాయుడులు ప్రశ్నించారు. సభలో అయిదు రోజులు వివిధ అంశాలపై తీర్మానం చేసిన సందర్భంలోనే అనేకంశాల్లో స్పీకరు తెలు గును ఉపయోగాంచారు.తీర్మానాలకు ఆమోదం లభించినప్పుడు" అవునన్నారు.అవునన్నారు.అందరు అవునన్నారు,ఆమోదించడమైందంటూ "ఆయన వ్యాఖ్యానించడంతో

# హామీలు అమలు చేయని సిఎం చంద్రబాబు

>> ధర్నాకు కాంగ్రెస్ రాలేదన్నారు.శుక్రవారం మాజీ సీఎం జగన్ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ శ్వేతపత్రాలపై తీవ్రంగా స్పందించారు.వైట్‌పేపరు వ్యవహారం ఒక చేతగాని తనానికి నిదర్శనం అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నుంచి తప్పుకోవడానికే రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిందనే కట్టుకథను ఇటీవల చంద్రబాబు ఎక్కువగా చెబుతూ వస్తున్నారు. రాష్ట్రానికి రూ.14లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని గ్లోబెల్ తరహా ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాలును పక్కకు పెట్టాలని చూస్తున్నారన్నారు.52 రోజులుగా రాష్ట్రం పురోగతి వైపు వెళ్తుందా ? తిరోగమనంలో వెళ్తోందా ? అని ప్రశ్నించారు.ప్రశ్నించే స్వరం ఉండకూడదనే రీతిలో చంద్రబాబు పాలన ఉందన్నారు.బడ్జెట్ కుడా రెగ్యులర్ విధానంలో ప్రవేశపెట్టలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.

# అట్టహాసంగా ఒలింపిక్స్ ఆరంభం

>> మందికిపైగాక్రీడాకారులు రాగా మిలియన్లకొద్దీ అభిమానులుక్రీడలను వీక్షించేందుకు ముందునుంచే ప్యారిస్‌కు చేరుకున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ఇజ్రాయిల్ గాజిస్ట్రిప్ వివాదాలమధ్య భద్రత కొరవడుతుందని భావించారు. అందుకువిరుద్ధంగానే ఫ్రెంచ్ ఎలైట్ స్పెషల్ ఫోర్స్ సిబ్బంది మొత్తం ఆప్రాంతానిన తమ అదుపులోకి తీసుకుని భద్రతను పర్యవేక్షిస్తున్నారు. మొత్తంగా 3.20 లక్షల మందికిపైగా టికెట్లు టీసుకున్నారు. సీనీనది తీరంలో ఈఫిల్ టవర్‌వద్దనే వాలిబాల్‌నుప్రారంభించనున్నారు. ఈసారి ఒలింపిక్స్‌లో రెఫ్యూజీ టీమ్‌కూడా పాల్గొంది.

# ఆ కుట్రలు తిప్పికొడతాం

>> ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మాటలు.. ఉగ్రవాదులను తయారు చేస్తున్న వారికి నేరుగా వినపడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి శత్రువులకు తగిన జవాబిస్తాయి, అని మోడీ పాక్‌ను హెచ్చరించారు. 'కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్‌దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశంకోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్యన ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లడఖ్, జమ్ముకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొన్ని రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్ముకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురు చూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరుగెడుతోంది' అని మోడీ తెలిపారు. అంతకుమందు, యుద్ధస్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల కుటుంబాలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలిబ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌కు 15, 800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు.

# నీతి ఆయోగ్ భేటీ నేడే

>> తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, కేరళ సిఎం సిపిఎం నేత పినరయి విజయన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్, ఢిల్లీప్రభుత్వ ప్రతినిధులు కూడా ఈ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. బిజుజనతాదళ్ నాయకుడు సంసిత్‌పాత్రా కూడా ప్రతిపక్ష కూటమి పార్టీల సిఎంలు తీసుకున్న నిర్ణయాలను స్వాగతించారు. ఇక జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎంపి మహువామాజీ మాట్లాడుతూ పార్టీ ఒక నిర్ణయం తీసుకుందని, రాష్ట్రప్రయోజనాలకు విఘాతం కలుగని విధంగా తమ నిర్ణయాలుంటాయని అన్నారు. జెఎంఎం కూడా ఇండియా కూటమిలో భాగస్వామిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే శనివారం ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు అనువైన ప్రణాళికలపై సమగ్ర చర్చలు జరగనున్నాయి. నీతిఆయోగ్ పాలకవర్గ మండలిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు పాల్గొంటారు. ప్రధానిమోడీ నీతిఆయోగ్ ఛైర్మన్‌గా కొనసాగుతారు. కేంద్రం రాష్ట్రాలు పరస్పరం కలిసి పనిచేసే లక్ష్యంతో భాగస్వామ్య వ్యవస్థతోకూడిన పాలన సాగితేనే సత్వర అభివృద్ధి నమోదవుతుందని కేంద్రం భావిస్తోంది. అంతేకాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల జీవనశైలి మెరుగుపడేందుకు అవసరమైన ప్రణాళికలపైనా చర్చలు జరగనున్నాయి. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో రాష్ట్రాల పాత్రపైనా సమగ్రచర్చలు ఉంటాయని అధికారిక ప్రకటన వెలువరించారు. అలాగే ఇదే సమావేశంలో గత డిసెంబరులోజరిగిన ప్రధాన కార్యదర్శుల సమావేశంలో చేసిన సిఫారసులపైనా చర్చలు జరుగుతాయి. తాగునీటి సరఫరా, విద్యుత్, ఆరోగ్యం, విద్య, భూమి రికార్డుల డిజిటైజేషన్, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వంటివాటిపై చర్చలు జరగనున్నాయి. స్ఫూర్తిదాయక జిల్లాలు, బ్లాక్‌లపథకంపైనా చర్చలు జరుపుతారు. సైబర్‌సెక్యూరిటీపైనా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చలుంటాయని అధికారికంగా ప్రకటించారు. వికసిత్‌భారత్ లక్ష్యాల్లో ముఖ్యంగా ఆర్థికవృద్ధి, సామాజిక ప్రగతి, పర్యావరణ సుస్థిరత, సుపరిపాలన వంటివి కీలకాంశాలుగా ఉన్న సంగతి తెలిసిందే.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 287098
2nd Prize Rs.7000/- 64324
3rd Prize Rs.3500/-
12701 17580 33539 38410 45688
47664 76237 87101 95940 97158
4th Prize Rs.200/-
0371 0527 0642 1092 2009
5173 6139 6279 6300 8502
5th Prize Rs.100/-
0671 0941 0995 1491 1969
5885 8066 8746 8777 9430
6th Prize Rs.50/-
0016 1143 3306 5384 6793 8373
0165 1203 3451 5623 6819 8454
0171 1261 3502 5735 6970 8517
0291 1398 3749 5861 6986 8606
0333 1418 3823 5872 7071 8898
0348 1490 3840 5999 7305 8934
0494 1559 4075 6011 7534 8988
0535 1583 4078 6072 7646 9042
0617 1653 4138 6117 7770 9075
0730 2060 4234 6348 7786 9102
0743 2118 4556 6379 7797 9368
0760 2143 4732 6464 7812 9729
0921 2248 4819 6495 7872 9806
0965 2792 4889 6594 7921 9829
0978 3026 5206 6619 8057 9866
0988 3070 5228 6622 8121
1086 3120 5271 6639 8158

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 493577
2nd Prize Rs.7000/- 34365
3rd Prize Rs.3500/-
04026 08916 14984 23998 35576
36259 48803 51721 84689 94684
4th Prize Rs.200/-
1219 1601 2625 5239 5554
6220 6802 7529 8099 9410
5th Prize Rs.100/-
1244 1410 2866 2896 2906
3138 3421 4719 6760 6855
6th Prize Rs.50/-
0045 1521 3810 5831 7487 8837
0055 1703 4156 5836 7601 8869
0081 1914 4188 5854 7672 8878
0167 1990 4201 6294 7699 8923
0267 2011 4327 6482 7837 8946
0364 2161 4431 6504 8069 9000
0389 2216 4593 6852 8209 9004
0531 2639 4727 6877 8213 9106
0580 2840 4803 6972 8262 9137
0714 2961 4874 6984 8291 9347
0957 3330 4944 6990 8393 9495
1145 3388 5002 7006 8459 9646
1174 3423 5215 7012 8662 9702
1267 3478 5511 7064 8760 9718
1406 3666 5626 7333 8764 9982
1416 3682 5635 7383 8790
1479 3719 5739 7447 8829

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 265302
2nd Prize Rs.7000/- 11342
3rd Prize Rs.3500/-
00671 03324 16870 20200 31261
51156 73017 82312 92550 98863
4th Prize Rs.200/-
0884 1269 1843 2767 2831
3501 4392 4610 5983 8519
5th Prize Rs.100/-
0772 1407 2674 2788 3934
4479 5030 5201 6290 9294
6th Prize Rs.50/-
0071 1591 2226 4087 5778 8638
0115 1612 2249 4119 5797 8786
0167 1648 2262 4320 6016 8869
0259 1681 2291 4391 6018 8930
0420 1692 2383 4411 6070 8945
0471 1725 2513 4529 6121 9229
0493 1777 2623 4553 6246 9252
0507 1861 2687 4571 6559 9299
0665 1922 2699 4574 6786 9414
0684 1943 2832 4876 7156 9451
0843 1959 3060 4929 7632 9712
1019 1963 3732 4946 8014 9782
1354 1998 3759 5040 8218 9840
1388 2132 3773 5070 8279 9843
1405 2185 3775 5400 8337 9879
1446 2204 3821 5736 8409
1553 2214 3985 5745 8462

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 975586
2nd Prize Rs.7000/- 94097
3rd Prize Rs.3500/-
01128 13690 34870 39825 40156
48955 55101 70244 73298 76200
4th Prize Rs.200/-
0976 1697 1976 3034 5614
6302 6460 9006 9078 9552
5th Prize Rs.100/-
0118 1881 2415 3619 3781
3991 5224 5275 6681 7747
6th Prize Rs.50/-
0016 2112 3645 4536 6592 8431
0092 2113 3735 4718 6757 8452
0226 2255 3759 4856 6804 8544
0322 2295 3817 4889 6878 8572
0369 2573 3862 4899 6880 8624
0373 2832 3897 4994 6943 8687
0643 2856 3927 5210 6958 8747
0801 2935 4025 5214 6969 8756
0981 2977 4089 5238 7105 8805
1012 3111 4143 5264 7225 8979
1540 3122 4151 5686 7251 9002
1675 3128 4164 5700 7505 9051
1809 3305 4215 5998 7664 9433
1859 3399 4390 6194 7772 9638
1967 3461 4421 6239 7850 9808
2017 3517 4459 6317 8009
2084 3644 4465 6358 8374

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 347359
2nd Prize Rs.7000/- 71702
3rd Prize Rs.3500/-
14249 25175 25840 36799 58232
58535 58807 69736 82309 93487
4th Prize Rs.200/-
0114 0313 0680 0691 1424
2891 4472 4531 5698 7929
5th Prize Rs.100/-
1922 2646 3413 5045 5836
6784 7392 7879 9597 9723
6th Prize Rs.50/-
0175 1768 3023 4520 6200 7888
0228 1855 3034 4591 6340 8094
0358 1872 3143 4629 6348 8305
0459 1877 3325 4694 6381 8340
0649 1883 3343 5107 6385 8415
0848 1901 3788 5109 6445 8685
0941 1953 3814 5280 6514 8707
0999 2008 3863 5396 6632 8977
1029 2014 3901 5514 6777 9043
1086 2046 3923 5553 6795 9101
1251 2189 3950 5561 7085 9237
1320 2216 4131 5842 7435 9262
1397 2358 4137 5845 7525 9740
1430 2527 4142 5902 7605 9822
1439 2676 4195 6043 7647 9917
1556 2872 4202 6080 7689
1616 2934 4475 6092 7833

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 135110
2nd Prize Rs.7000/- 79292
3rd Prize Rs.3500/-
13495 24460 24660 35934 46294
57244 57999 68280 79631 92682
4th Prize Rs.200/-
0541 2619 2653 2798 6208
6404 6910 7676 8975 8994
5th Prize Rs.100/-
0658 1022 1909 2899 4816
5426 5729 6996 7544 9656
6th Prize Rs.50/-
0129 1639 2832 4263 5966 8151
0185 1683 3102 4270 6017 8329
0258 1817 3277 4320 6115 8495
0437 1923 3298 4458 6222 8621
0488 2063 3367 4475 6298 8733
0538 2125 3467 4487 6469 8828
0714 2211 3487 4701 6546 8884
0733 2223 3617 4919 6771 8954
0804 2233 3698 5109 6828 9047
0865 2341 3787 5230 7240 9112
0901 2458 3820 5250 7309 9225
0966 2477 4001 5448 7511 9455
0974 2544 4031 5532 7579 9673
1029 2614 4116 5665 7645 9704
1159 2693 4153 5704 7933 9713
1180 2702 4182 5777 8031
1466 2797 4198 5889 8084

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 136840
2nd Prize Rs.7000/- 20399
3rd Prize Rs.3500/-
00862 02910 06886 19512 20967
33542 40117 51498 64378 97446
4th Prize Rs.200/-
1941 2130 3534 5624 6173
6654 6958 7234 8098 9414
5th Prize Rs.100/-
0481 0510 1348 1608 4107
6749 7866 9170 9353 9704
6th Prize Rs.50/-
0013 1987 3329 5325 7087 8840
0222 2057 3563 5401 7094 9025
0224 2123 3720 5430 7152 9095
0509 2300 4243 5482 7399 9126
0747 2601 4299 5646 7463 9146
0778 2758 4449 5668 7483 9242
0981 2769 4592 6035 7521 9266
0998 2770 4599 6068 7527 9272
1016 2817 4661 6191 7743 9470
1136 2924 4672 6236 7774 9577
1168 3000 4881 6248 7926 9681
1224 3017 4900 6619 8235 9765
1370 3040 4947 6648 8371 9785
1485 3117 4997 6658 8553 9881
1596 3133 5031 6717 8690 9966
1788 3214 5068 6993 8734
1811 3322 5092 7076 8837

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 879235
2nd Prize Rs.7000/- 23970
3rd Prize Rs.3500/-
10440 17130 18361 30042 32636
34764 41205 59589 78322 95000
4th Prize Rs.200/-
0106 1470 2036 3554 4229
5478 6178 7651 7992 9119
5th Prize Rs.100/-
0785 1693 2246 2862 4698
4803 4991 7239 7773 9064
6th Prize Rs.50/-
0115 2207 3858 5325 6570 9289
0211 2287 4070 5348 6639 9328
0271 2383 4163 5583 6651 9398
0323 2505 4367 5593 6688 9426
0492 2666 4408 5661 6915 9442
0517 2792 4602 5670 7031 9452
0628 2885 4674 5705 7280 9457
0687 2886 4691 5855 7391 9590
0867 2893 4694 5889 7729 9625
0880 3025 4724 5903 7781 9676
1330 3112 4787 5914 8150 9717
1349 3176 4890 5945 8342 9725
1363 3214 4986 6034 8567 9790
1754 3311 5107 6145 9033 9848
1766 3438 5120 6252 9124 9880
1808 3645 5271 6409 9143
2073 3660 5287 6458 9246

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 124983
2nd Prize Rs.7000/- 43640
3rd Prize Rs.3500/-
21609 34761 40499 52923 60711
72074 74406 74529 75850 92113
4th Prize Rs.200/-
0420 1723 2174 2891 3250
4390 4895 7175 7732 9474
5th Prize Rs.100/-
0413 0710 4887 5498 5841
6334 6883 7135 7916 8179
6th Prize Rs.50/-
0046 2342 3907 5780 7347 8375
0112 2423 3930 6003 7578 8383
0198 2545 3937 6045 7618 8407
0301 2662 3938 6123 7724 8443
0653 2817 3995 6126 7810 8448
0731 2975 4007 6206 7870 8524
0885 3026 4115 6266 7902 8552
1023 3076 4183 6272 7950 8699
1177 3263 4427 6377 7952 8813
1249 3359 4446 6862 8145 8874
1616 3430 4952 6901 8159 9224
1675 3502 5038 6943 8206 9287
1701 3523 5141 6976 8234 9495
1711 3609 5148 7139 8242 9579
1772 3733 5180 7187 8282 9690
2165 3841 5473 7193 8287
2170 3845 5513 7325 8331

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 975529
2nd Prize Rs.7000/- 63749
3rd Prize Rs.3500/-
01761 25501 30591 59114 59604
59979 61788 73139 82048 83028
4th Prize Rs.200/-
0673 1429 2671 2973 3294
3540 4516 6327 8186 9141
5th Prize Rs.100/-
1457 1605 1965 2174 2652
2685 4677 9005 9225 9630
6th Prize Rs.50/-
0125 2119 3904 5095 6859 9060
0214 2120 3921 5325 7011 9075
0293 2182 4177 5396 7014 9089
0316 2237 4184 5505 7352 9147
0339 2512 4193 5737 7440 9186
0373 2521 4359 5742 7486 9529
0486 2607 4367 5833 7645 9584
0654 2672 4427 5914 7684 9739
1127 2702 4448 6113 7855 9785
1310 2766 4684 6230 7882 9823
1397 3072 4732 6248 7887 9833
1405 3075 4756 6503 8027 9899
1459 3230 4792 6505 8162 9922
1483 3288 4823 6572 8163 9926
1688 3350 4831 6638 8438 9944
1863 3768 4832 6672 8461
2006 3851 4862 6693 8507

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:26/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 612979
2nd Prize Rs.1000000/- 611623
3rd Prize Rs.7000/- 43505
4th Prize Rs.3500/-
01905 28541 30082 42278 54735
66778 71910 80998 89391 95725
5th Prize Rs.200/-
1336 1537 2519 3161 3332
3991 5068 5461 6600 9553
6th Prize Rs.100/-
0928 2225 2796 2842 3944
6101 6177 7053 9040 9628
7th Prize Rs.50/-
080 198 295 355 437
539 656 732 863 938
8st Prize Rs.100000/- 612979
9st Prize Rs. 50000/- 12979
10st Prize Rs. 30000/- 2979
11st Prize Rs. 1000/- 979
12st Prize Rs. 100/- 79
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 750833
2nd Prize Rs.1000000/- 795129
3rd Prize Rs.7000/- 41584
4th Prize Rs.3500/-
00370 15173 27257 41377 52758
56040 57578 58734 64034 81231
5th Prize Rs.200/-
0616 0861 1419 2560 2768
4147 7179 8457 8519 8697
6th Prize Rs.100/-
2410 2643 2838 3339 3526
3726 7067 7676 7681 9401
7th Prize Rs.50/-
014 109 273 342 488
523 627 769 899 962
8st Prize Rs.100000/- 750833
9st Prize Rs. 50000/- 50833
10st Prize Rs. 30000/- 0833
11st Prize Rs. 1000/- 833
12st Prize Rs. 100/- 33
13st Prize Rs. 10/- 3

# గడపగడపలో కన్నీటి వ్యథలు

>> ముంపు మండలాల ప్రజలకు న్యాయం చేసి వారి కన్నీళ్ళు తుడ వాల్సిన అవసరం ఉంది.పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా వర్షకాలం మూడు నెలలు ఇక్కడి ప్రజలు నరకం చూస్తున్నారు.సుముద్రాన్ని తలపిస్తున్న బ్యాక్‌వాటర్‌తో నదులు ఉప్పొంగి వ్యవసాయ భూములన్ని నీటమునిగి వ్యవసాయరంగం కుదేలు అయ్యింది.అన్ని చోట్ల తోలకరి జల్లులు కురవగానే వ్యవసాయం మొదలైతె ఇక్కడ మూడు నెలలు ఆలస్యంగా సెప్టెం బరు వ్యవసాయ పనులు ప్రారంభించి విత్తనాలు విత్తుకోవాల్సిన పరిస్థితి.ఏడాదంతా కష్టపడి సంపాదించింది అంతా గోదావరిలో కొట్టుకెల్లిపోవటమో లేక మూడు నెలలు పైసా సంపాదన లేక ఉన్నవి ఖర్చుపెట్టుకోవటమే మార్గంగా మారింది. ప్రతి ఎటా ఈ సమస్య అధికారులకు ,నిర్వాశితులకు నరకం చూపిస్తుండగా ప్రభుత్వానికి మాత్రం గుదిబండగా మారుతుంది.కోట్లది రూపాయల ప్రజా ధనం వృదా అవుతుంది.ఇది ప్రభుత్వానికి పెనుభారమే.మరో ప్రక్క 2004లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పుడు ఆర్ అండ్ ఆర్‌లో 18సం॥ నిండించిన ప్రతి ఒక్కరికి ఒక కుటుంభంగా గుర్తించి నష్ట పరిహారం చెల్లిస్తామని హామి ఇచ్చారు.ఆ తరువాత 2013 భూసేకరణ చట్టం వచ్చినా అదే అమలులో ఉంది.పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినప్పుడు పుట్టిన పిల్లలు ఇవాళ పెండ్లి చేసుకోవటానికి సిద్దంగా ఉండగా కొందరికి పెండ్లికూడా అయ్యి ఉంటది అనుకోండి.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల అప్పట్లో 276 గ్రామాలు ముంపునకు గురవుతాయని లెక్కలు కట్టారు.తరువాత ఆ సంఖ్య మరో 36 గ్రామాలకు పెరిగింది.ఇవిగాక తెలంగాణా,చత్తీస్‌ఘడ్,ఒరిస్సాలో గ్రామాలు అదనం.పోలవరం ప్రాజెక్టును 45.72మీటర్లు ఎత్తులో కడితె ఎపిలో నీటి అవసరాలు తీరటంతో పాటు రాయలసీమ,క్రిష్ణాడెల్టాకు సాగునీరు,విశాఖకు పారిశ్రామిక అవసరాలు,దాదాపు 611 గ్రామాలకు త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది.కాని పోలవరం వద్ద స్పిల్‌వేను 50లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా తట్టుకునేలా డిజైన్ చేశారు.కాని పోలవరం వద్ద 2022 లో వచ్చిన వరదలకు కూడా కేవలం స్పిల్‌వే వద్ద 35మీటర్లు మాత్రమే వచ్చింది,దీని ప్రభావం భద్రాచలం వద్ద గోదావరిలో 71.30 అడుగులు దాటి దాదాపు 21.78లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చింది.దాంతో వందలాది గ్రామాలు నీట మునిగి వందలకోట్ల ఆస్తినష్టం జరిగింది.గత ప్రభుత్వం ముంపు భూములకు రూ॥10లక్షలు ఇస్తామని ఆశ కల్పించారు,నిర్వాశితులకు 10లక్షలు అన్నారు.ఐదేళ్ళు గడిపారు.ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని ఇక్కడ నెరవేర్చలేదు.దాంతో వాస్తవాన్ని గ్రహించిన ప్రజలు మళ్ళి చంద్రబాబు వైపే మొగ్గుచూపారు.తమ జీవితాలను పణంగా పెడుతున్న నిర్వాశిత ప్రజలను మోసం చేయకుండా వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం జరగాలి.నిత్యంవరదలతో అనేమంది జీవితాలుచిన్నాభిన్నం కాగా ఎందరో చితికి పోయారు.పరిహారం వస్తుందన్న చిన్న ఆశతో కాలం వెళ్ళదీస్తున్న నిర్వాశితులకు న్యాయం జరగాలి.

# ఆర్థిక అరాచకం సృష్టించిన వారిని వదలం

>> భంగం కలిగించే వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు.ఏపీలో ఎక్సైజ్‌శాఖలో గుర్తింపులోకి రాని అక్రమాలు ఎక్కువగానే డిప్యూటీ సీఎం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ సీఎం తెలిపినట్లు రాష్ట్ర ఖజానాకు ఎక్సైజ్ శాఖ వల్ల రూ.18వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు.మద్యం కుంభకోణం కారకాలను కచ్చితంగా శిక్షించాలన్నారు.అమరావతికి రూ.15వేల కోట్లు కేంద్రం కేటాయిస్తే ఎంతో సంబరపడ్డామన్నారు.అదే ఎక్సైజ్‌శాఖ నుంచి ఖజనాకు రావాల్సిన రూ.18వేల కోట్లు వచ్చుంటే పోలవరం ప్రాజెక్టుపూర్తయ్యేది.రూ.20వేలు లంచం తీసుకున్న ఓ సాధారణ ఉద్యోగిని శిక్షించగలు గుతున్నామన్నారు. ఇంత భారీ మొత్తంలో దోపిడికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదన్నారు. ఆర్థిక పరంగా రాష్ట్రాన్ని దోచుకున్నవారి వివరాలు అన్ని ప్రభుత్వం వద్ద ఉన్నాయి.

# పాఠశాలలో గోడ కూలి విద్యార్థి మృతి

>> సాయంత్రం జరగటంతో పెను ప్రమాదం తప్పిందని, అదే పాఠశాల జరిగే సమయంలో జరిగిఉంటే మరింత పెద్ద ప్రమాదం జరిగేదని ఆందోళన వ్యక్తంచేశారు. సంఘటనపై విచారణ చేయిస్తున్నామని, దోషులకు తప్పకుండా శిక్షపడేలా చేస్తామన్నారు. కాగా పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న గదులు పూర్తి నాశిరకంగా నిర్మిస్తున్నారని, ఈ విషాద ఘటనకు సదరు నిర్మాణదారులే కారణమని వెంటనే వారిని శిక్షించాలని విద్యార్థి సంఘాలు పాఠశాల ఏదుట ఆందోళణ నిర్వహించారు. మృతుని మృతదేహాన్ని తరలిస్తున్న అంబులెన్స్‌ను అడ్డుకుని రాస్తా రోక్కో చేశారు. అక్కడే ఉన్న పోలీసులు విద్యార్థి సంఘ నాయకులను అడ్డుకుని మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాగా పాఠశాలకు వెళ్లిన తన కుమారుడు విగత జీవుడవ్వటంతో మృతుని తల్లిదండ్రుల ఆవేదనకు అవదులు లేకుండా పోయ్యాయి. విద్యార్థి మృతదేహాన్ని చూసూ_ ఆతల్లి చేసిన ఆర్థనాదాలతో పాఠశాల ఆవరణలో తీవ్ర విషాద చాయలు అలముకున్నాయి.

**మృతుని కుటుంబానికి అండగా ప్రభుత్వం: మంత్రి నారా లోకేష్**

నెల్లూరు నగరంలో పాఠశాల గోడ కూలి విద్యార్థి మృతి చెందిన సంఘట తెలుసుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ ఈ అంశంపై అసెంబ్లీలో స్పందించారు. పాఠశాలలో ఇటువంటి విషాద సంఘటన చోటుచేసుకోవటం విచారకమన్నారు. దీనిపై విచారణ చేపట్టి నిందితులను శిక్షిస్తామని, అలాగే మృతుని కుటుంబానికి అన్నీ విదాల తమ ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన ప్రకటించారు.

**మృతుని కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం :** గోడ కూలి విద్యార్థి మృతి చెందిన ఘటనలో బాధితులకు ప్రభుత్వం తరపున రూ.5లక్షల నష్టపరిహారాన్ని అందించనున్నామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రుల ఆద్వర్యంలో నేడు (శనివారం)బాధిత కుటుంబానికి నష్టపరిహార చెక్‌ను అందించటం జరుగుతుందన్నారు. త్వరిగ గతిన ఈ ప్రమాద ఘటనపై విచారణ చేపతామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-07-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.9.20
రేవతి మ.12.59
వర్జ్యం ఉ.7.59-9.30
దు.ఉ.ఉ.5.53-7.33
శుభసమయం : ఉ.10.40-12.15
సా.5.30-6.10
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం:** సన్నిహితుల నుండి కొత్త విషయాలు తెలుసుకొంటారు. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**మిథునం:** నిరుద్యోగులకు శుభవార్తలు అందుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ముఖ్యమైన కార్యక్రమాలలో సన్నిహితుల సాయం అందుకొంటారు.

**వృశ్చికం:** విద్య ఉద్యోగవకాశాలు పొందుతారు. అప్రయత్న కార్యసిద్ధి. ఆకస్మిక ధనలాభం.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలిగిస్తుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మీనం :** శ్రమకు తగిన ఫలితం. ఆస్తి వివాదాలను పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పుణ్యక్షేత్రం అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయండి



సిఎం చంద్రబాబునాయుడుకు పరిస్థితులు వివరిస్తున్న ఎమ్మెల్యేన సుధీర్‌రెడ్డి

## మూత పడ్డ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు మోక్షం కల్పించండి

## కళాశాల తెరుస్తాం: గోపాలన్న పేరు పెడదాం: సిఎం

**శ్రీకాళహస్తి,జులై 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో తిరుమల పుణ్యక్షేత్రం తరువాత అంతటి ప్రాముఖ్యమున్న పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రం అభివృద్ధి నియోజకవర్గంపై ప్రభావం చూపుతుంది. అయితే గత ఐదేళ్ళలో ఆలయ పాలన అస్తవ్యస్తమైందని నియోజకవర్గంలో ప్రజలకు చెందాల్సిన ఇళ్ళను తన అనుచరులకు, పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములను తన లెక్కల్లో వేసుకొని వైకాపా శాసనసభ్యుడు అరాచకాలు సృష్టించారని నియోజకవర్గం అభివృద్ధి మచ్చుకకు అయినా కనిపించటం లేదని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించినట్లు సమాచారం. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో కొంత సమయం దొరికినపుడు ముఖ్యమంత్రి ఛాంబర్లో కలసి శ్రీకాళహస్తి దుస్థితిని వివరించి ప్రత్యేక నిధులు మంజూరు చేయకుంటే కుదట పడదని వివరించినట్లు తెలిసింది. ఈ సమస్యలను విన్న చంద్రబాబు నాయుడు సుముఖంగా నిధులుమంజూరు చేయటానికి భరోసా ఇచ్చినట్లు సమాచారం. శ్రీకాళహస్తిలో గత ఐదేళ్ళ పాటు సాగిన పరిపాలన ఇక్కడ పరిపాలించిన వైకాపా శాసనసభ్యుడు చంద్రబాబునాయుడును ఆయన కుటుంబసభ్యుల గురించి వెటకారంగా చేసిన వ్యాఖ్యలుకు సంబంధించి యువ నాయకుడు లోకేష్ రెడ్‌బుక్‌లో నమోదు చేసి ఉన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుపేదల పిల్లల ఉన్నత చదువుల కోసం 1999లో మంత్రిగా ఉన్న గోపాలకృష్ణారెడ్డి దేవస్థానం మ్యాచింగ్ నిధులతో ఉమ్మడి రాష్ట్రంలోనే మొట్టమొదటి విద్యాసంస్థగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసారు. కోట్ల రూపాయల ఆస్తిని కల్పించారు. 2014 వరకు సజావుగా సాగిన ఇంజనీరింగ్ కళాశాల తరువాత ఖాయిలా పడింది. 2014 నుంచి 2019 వరకు శాసనసభ్యుడుగా ఉన్న గోపాలకృష్ణారెడ్డి ఈ కళాశాలను అనంతపురంలోని జెయన్‌టియుకు అప్పగించాలని నిర్ణయించారు.అయితే జెయన్‌టియు కళాశాల నిర్వహణకు సంబంధించి 99 సంవత్సరాల లీజు కోరారు.అయితే ఇందుకు దేవాదాయశాఖ అడ్డుపడింది.దాంతో ఈ ప్రతిపాదన ఆగింది. ఐదేళ్ల పరిపాలించిన వైకాపా ప్రభుత్వం శ్రద్ధ చూపలేదు. ఈ కళాశాలను తెరిపిస్తామని ఎన్నికల సమయంలో సుదీర్‌రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ విషయాన్ని సుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆ ఫైల్‌ను కదిలించాలని జెయన్‌టియుకు అప్పగించటమే కాకుండా ఆ కళాశాలకు 'గోపాలన్న' పేరు పెడదామని వ్యాఖ్యానించినట్లు తెలిసింది.వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'స్కిట్'ను నిర్వహించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిసింది. శ్రీకాళహస్తీశ్వరాలయం సమగ్రాభివృద్ధికి 2016లో ముఖ్యమంత్రిగా మీరు మాస్టర్‌ప్లాన్‌ను ప్రకటించారని ఈ మేరకు దేవాదాయశాఖ నిధులు రూ.100కోట్లు వెచ్చించి స్థల సేకరణ గావిం చారని కానీ ఐదేళ్ళు ఈ ప్రతిపాదన అటకెక్కించి వైకాపాకు లాభం చేకూర్చే విధంగా నిధులు వెచ్చించారని చంద్రబాబునాయుడు దృష్టికి సుధీర్‌రెడ్డి తీసుకొచ్చినట్లు సమాచారం. స్పందించిన చంద్రబాబునాయుడు వెంటనే చేపడదామని భరోసా ఇచ్చారు. అయితే ఇక్కడ ఒకే ఒక లాడ్జి యజమాని పేచి పెడుతున్నారని వివరించగా సంబంధిత అధికారులును సమావేశ పరచమని సూచించినట్లు సమాచారం.

# ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు రూ.1.5కోట్లు విరాళం



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు భారీగా తమవంతు విరాళాలందిస్తున్నారు. ట్రస్ట్‌లలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ తరువాత అత్యంత ముఖ్యమైన ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు గుంటూరు జిల్లా తెనాలికి చెందిన సత్యశ్రీనివాస్(నేషపల్ స్టిల్స్ సిఎఫ్ఓ) శుక్రవారం 1.5కోట్ల రూపాయలు చెక్కును టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు అందజేశారు. ఈ చెక్కును అందజేసిన దాత కుటుంబాన్ని ఇఒ శ్యామలరావు అభినందించారు.

# నేటి నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు యాద్గిర్‌లో హాల్ట్

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త** ప్రస్తుతం బెంగుళూరు-గుల్బర్గా-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 22232/31 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం నేటి నుంచి (ఈ నెల 27 శనివారం నుంచి) గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని యాద్గిర్ రైల్వేస్టేషన్‌లో హాల్టింగ్ కల్పిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 09-44/45 బయల్దేరి గుల్బర్గాకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 28 ఆదివారం నుంచి ఉదయం 05-15 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి యాద్గిర్ 6-54/55కు బయల్దేరి రాయచూరు 06-53/55 గంటలకు బయల్దేరి బెంగుళూరు వెళ్తుంది.

# గల్ఫ్ నుండి స్వదేశానికి చేరుకున్న వీరేంద్ర కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 26, (ప్రభాతవార్త) :** జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం కత్తర్ వెళ్లి ఏజెంట్ మోసంతో మరో దేశంలో ఒంటెల కాపరిగా నియమించబడి, ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరెళ్ల వీరేంద్రకుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సౌదీ అరేబియా నుండి శుక్రవారం హైదరాబాద్ విమానాశ్రయంలో దిగినట్లు కుటుంబ సభ్యులు, స్నేహితులు తెలిపారు. వీరేంద్రకుమార్‌కు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు చేయించుకుని అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామ పంచాయతీ మేరకపేటకు చేరుకుంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

# తిరుమల సమాచారం

## ఆగస్టు 5లోపు హోటళ్లలో నాణ్యతాప్రమాణాలు మెరుగుపడాలి

### - ధరల పట్టిక తప్పనిసరి: టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు సరసమైన ధరలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని, జనతా క్యాంటీన్లు, పెద్దహోటళ్ళు నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు స్పష్టం చేశారు. ఆగస్టు 5వతేదీ లోపు తిరుమలలోని హోటళ్ళ, ఫాస్ట్‌ఫుడ్ యజమానులు తప్పని సరిగా భద్రత,నాణ్యత ప్రమాణాలు అమలు చేయడంతో బాటు ధరల పట్టికను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. శుక్రవారం తిరుమలలోని గోకులం అతిధిగృహంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒలు ఆశాజ్యోతి, జయలక్ష్మి, ఇన్‌ఛార్జి ఆరోగ్య అధికారి డాక్టర్ సునీల్‌కుమార్, ఆహారభద్రత విభాగం డైరెక్టర్ పూర్ణచంద్రరావుతో కలసి హోటళ్ళలో, క్యాంటీన్‌లలో ఆహారభద్రత ప్రమాణాలు, నాణ్యత విషయంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమలకు వచ్చిన శ్రీవారి భక్తులకు సరసమైన ధరలతో పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఆహారభద్రత ప్రమాణాలపై త్వరలో అన్నప్రసాదం సిబ్బంది,హోటళ్ళ యజమానులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమలలోని పెద్ద,జనతా క్యాంటీన్‌లలో ప్రమాణాలను మెరుగుపరచుకునేందుకు ఆగస్టు5వ తేదీ వరకు సమయం ఇస్తున్నామన్నారు. ఆహారం చెడిపోవడం వల్ల కలిగే భౌతిక రసాయన జీవప్రమాదాలు. ముడిసరుకులు నిల్వ చేసే పద్ధతులు,వృధా నిర్మూలన ప్రణాళిక ,ఆహార భద్రత చట్టాలు ,ఉల్లంఘనలో శిక్షలు తెలిపారు.

## అదనపు ఇఒగా వెంకయ్యచౌదరి బాధ్యతల స్వీకరణ



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో గత ఐదేళ్లలో జరిగిన అనేక రకాల అవినీతి అక్రమాలపై నిగ్గుతేల్చేందుకు మరో సమర్ధవంతమైన అధికారి సిహెచ్. వెంకయ్యచౌదరి అదనపు ఇఒగా వచ్చారు. ఆయనను తిరుమల అదనపు ఇఒగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో శుక్రవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. టిటిడి ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, వంకీపురం పవన్, గుంటూరు రేఖ,మణికంఠ, సునీల్‌కుమార్‌యాదవ్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తులకు సౌకర్యాల కల్పన, మరింత సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించడం, ఉద్యోగుల సంక్షేమంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

అదనపు ఇఒగా నియమితులైన వెంకయ్యచౌదరి నేడు(శని వారం) ఉదయం శ్రీవారి ఆలయంలో సాంప్రదాయంగా బాధ్యతలు చేపట్టనున్నారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆయనకు బాధ్యతలు అప్పగించనున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మారిషస్ మంత్రి



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం మారిషస్ మంత్రి జార్జిఫిరేలెస్‌జోన్‌గార్డ్‌కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన వారికి ఆలయ అధికారులుస్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజాత



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సుజాత తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవాణి ట్రస్ట్ భక్తులకు శాశ్వత టిక్కెట్ల జారీ కేంద్రం

### - వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో భక్తులతో ఇఒ శ్యామలరావు మమేకం

**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో భాగంగా 10,500 రూపాయలు విలువైన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల జారీకి శాశ్వతకేంద్రం ఏర్పాటుచేయాలని అధికారులను టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. ప్రస్తుతం తిరుమలలో డిఎస్‌ఒ కార్యాలయాన్ని ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ల జారీకి ఉపయోగించుకోవాలన్నారు. భక్తుల సౌకర్యాలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్, కంపార్టుమెంట్లలో అందుతున్న సేవలపై ఆయన శుక్రవారం మధ్యాహ్నం అధికారులతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంతో కలసి ఇఒ తనిఖీలు చేశారు.కంపార్టుమెంట్లలో దర్శనానికి వేచిఉన్న భక్తులతో మమేకమై తాగునీరు. అన్నప్రసాదాలు అందుతున్న విషయం, దర్శనానికి పట్టే సమయంలో, ఎస్వీబిసి ప్రసారాలపై ఇఒ భక్తుల నుండి సమాచారం సేకరించారు. నూతనశ్రీవాణి బ్రేక్ దర్శనాల జారీ కేంద్రంలో టిక్కెట్లు జారీచేయు కౌంటర్లు, 200మంది భక్తులు వేచిఉండేలా సీటింగ్,వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు తదితర ఏర్పాటుచేయాలని అధికారులకు ఆదేశించారు. ఆలయ పరసర ప్రాంతాలను, తిరుమలనంబి ఆలయం,బయోమెట్రిక్ వద్ద జరుగుతున్న విషయాలను పరిశీలించారు.

# తెలుగు రాష్ట్రాల తొలి సర్వే పిసిసిఎంగా పద్మజ



**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వేలో అత్యంత కీలకమైన వాణిజ్య, వర్తక వ్యాపార, ఆదాయ తొలి మహిళా పిసిసిఎం (ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్) అధికారిణిగా కె.పద్మజ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న కె.ఆర్‌కె.రెడ్డి రైల్వే బోర్డు ట్రాఫిక్ విభాగం ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బదిలీ అయిన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానంలో పద్మజ పిసిసిఎంగా బాధ్యతలు స్వీకరించారు. 1991 ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీసెస్(ఐఆర్‌టిఎస్) బ్యాచ్‌కి చెందిన ఆమె హైదరాబాద్ డివిజన్‌లో ఎసిఎంగా తన కెరీర్‌ను ప్రారంభించిన ఆమె అంచెలంచెలుగా ఎదుగుతూ తెలుగు రాష్ట్రాలలో తొలి రైల్వే పిసిసిఎంగా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి మహిళా అధికారిణి. బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో పట్టభద్రులైన ఆమె సిపిఓ (సిస్టం)గా పని చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఏటిఎంగా, డిఓఎంగా, గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఎస్‌ఓగా, డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పిఆర్‌ఎస్‌0 సీనియర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా, తదుపరి జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయం ప్రధాన కార్యాలయంలో ఆమె డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్/కోచింగ్, చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్లానింగ్ మేనేజర్‌గా, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ జనరల్‌గా, చీఫ్ ప్యాసింజర్ ట్రాఫిక్ మేనేజర్‌గా, చీఫ్ ఫ్రైట్ ట్రాఫిక్ మేనేజర్, చీఫ్ కమర్షియల్ మ ఏనేజర్, ప్యాసింజర్ సర్వీసెస్ వంటి అనేక ఇతర కీలక పదవులు నిర్వహించారు. తన సుదీర్ఘ ఉద్యోగ ప్రస్తానంలో, సలహాలు (రవాణా) గోదావరి ఫర్టిలైజర్స్ కంపెనీ లిమిటెడ్, జనరల్ మ ఏనేజర్, కాంకర్, హైదరాబాద్‌గా కూడా పని చేశారు. దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అండ్ గైడ్స్‌కి రాష్ట్ర కమిషనర్‌గా, జోనల్ రైల్వే హ్యాండ్‌బాల్ విభాగానికి కార్యదర్శిగా, సికింద్రాబాద్‌లోని రైల్వే సాహిత్య, కళాసాంస్కృతిక లలిత కళా సమితి అధ్యక్షురాలిగా, దక్షిణ మధ్య రైల్వే జోనల్ ఆఫీసర్స్ అసోషియేషన్ ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పిసిసిఎంగా నియమించబడి, బాధ్యతలు చేపట్టారు.

# క్రమశిక్షణ, నిబద్ధతలతో పనిచేయండి

### - ప్రయాణికుల అవసరాల మేరకు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నాం: రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్



కొత్తగా నిర్మించిన రైల్వే కంట్రోల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త:**రైల్వే ప్రయాణికుల, వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైల్వే కార్మికుడు చిత్తశుద్ధి, నిబద్దత, క్రమశిక్షణలతో తమ విధులను నిర్వర్తించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం గుంతకల్లు డివిజన్‌లో పర్యటించిన ఆయన స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో డిఆర్‌ఎం ఎం.విజయ్‌కుమార్, అదనపు డిఆర్‌ఎం సుధాకర్‌లతో కలిసి డివిజన్ పనితీరును విభాగాల వారిగా అడిగి తెలుసుకుంటూ సందర్భానుసారం పలుసలహా సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు. అనంతరం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.48 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించిన డివిజనల్ కంట్రోల్ కార్యాలయాన్ని ఆయన డిఆర్‌ఎం విజయ్‌కుమార్తఓ కలిసి ప్రారంభించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల డిమాండ్ మేరకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మనోజ్, శ్రావణకుమార్, రామిరెడ్డి, శ్రీనివాస్, సూర్యనారాయణ, మురళీకృష్ణ, జయశంకర్‌చౌహాన్, మంగాచార్యులు, చంద్రశేఖర్, సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు



మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, తోపుడు బళ్లు పంపిణీ చేస్తున్న నారా భువనేశ్వరి

### - త్వరలోనే రాజమండ్రిలో బ్లడ్ బ్యాంక్ ఇరవై యేళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్‌చే సేవా కార్యక్రమాలు : సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, జూలై 26 ప్రభాతవార్త** ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేస్తామని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం పిఇఎస్ ఆడిటోరియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున శిక్షణ పొందిన 31మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, 11మందికి టిఫిన్, 15మంది చిరువ్యాపారులకు తోపుడు బళ్లను నారా భువనేశ్వరి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఇరవై ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్య, బ్లడ్ బ్యాంకులు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేయిస్తున్నామన్నారు. వైజాగ్, హైదరాబాద్, తిరుపతిలో బ్లడ్‌బ్యాంకులు నిర్వహిస్తున్నామన్నారు. రాజమండ్రిలో ఈనెలలోనే పూర్తిస్థాయిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గండిపేటలో ఎన్టీఆర్ స్కూల్, జూనియర్ కాలేజ్, మహిళా డిగ్రీ కాలేజ్ నడుపుతున్నామని తద్వారా వచ్చే ఆదాయంతో చల్లపల్లిలో 6500మంది పేద పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సిఎం చంద్రబాబు మహిళల గురించి ఆలోచించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ మహిళలకు తొమ్మిదిశాతం రిజర్వేషన్లు అమలు చేస్తే చంద్రబాబు వాటిని 33శాతానికి పెంచారన్నారు. మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డ్వాక్రా సంఘాలు ప్రారంభించారన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు వంటగ్యాస్ ఉచితంగా అందించారన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తారన్నారు. పేదల కోసం లక్షలాది ఇళ్లను కట్టించి వాటిని మహిళల పేరుమీద ఇచ్చారన్నారు.

అలాగ దళిత మహిళ ప్రతిభా భారతిని దేశ చరిత్రలో తొలిసారి మహిళా స్పీకర్‌ని చేశారన్నారు. తనకు చంద్రబాబు హెరిటేజ్ బాధ్యతలు అప్పగించే సమయంలో తనకు ఏమీ తెలియదని అయితే అధైర్యపడకుండా ముందుకుసాగుతున్నట్లు తెలిపారు. మహిళలు నమ్మకాన్ని ఎప్పుడూ కోల్పోరాదని సూచించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ 1997లో ఎన్టీఆర్ ట్రస్ట్‌ను సిఎం చంద్రబాబు ప్రారంభించారన్నారు. విద్య, ఆరోగ్యం, సాధికారత, విపత్తు నిర్వహణ సాయం, కోవిడ్ సమయంలో సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# హైదరాబాద్ మహంకాళికి దుర్గమ్మ పవిత్ర సారె

### - దుర్గమ్మకు బంగారు కాయిన్ విరాళం

**ఇంద్రకీలాద్రి, జూలై 26, ప్రభాత'వార్త' :** హైదరాబాద్ భాగ్యనగరంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారికి బెజవాడ దుర్గమ్మవారి పవిత్రసారెను శుక్రవారం అందించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నుండి ప్రతిఏటా జరుగుతున్న ఈ ఉత్సవం శుక్రవారం నాడు దుర్గమ్మ ఆలయం ఇఒ లింగం రమాదేవి, ఏఇఓ ఎన్ రమేష్, వైదిక సిబ్బంది హైదరాబాద్‌కు సారె తీసుకెళ్ళి శ్రీ మహంకాళి అమ్మవార్ల దేవస్తానానికి చేరుకున్నారు. అక్కడ వారికి మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్ర పఠనముల నడుమ శ్రీ మహంకాళి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ మహంకాళి అమ్మవారి వద్దకు తోడ్కొని వెళ్ళారు. అక్కడ పవిత్ర సారెను శ్రీ అమ్మవారికి సమర్పించారు. హైదరాబాద్ ఉప్పుగూడ లోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం, గాలిపురలోని కోట మైసమ్మ దేవస్థానం, సుల్తాన్‌శాయ్‌లోని జగదాంబ దేవస్థానం, లాల్ ధర్వాజ లోని సంహవాహిని దేవస్థానం, బేల ముత్యాలమ్మ దేవస్థానం, హరిబౌలిలోని బంగారు మైసమ్మ దేవస్థానం, అక్కన్న మాదన్న దేవస్థానం, మిర్యాలమండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవస్థానం లనుండి వేంచేసిన దేవతలకు పూజలు నిర్వహించి సారెను సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఆయా దేవాలయాల అధికారులు, సిబ్బంది, వేదపండితులు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు, వైదిక కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాస శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మకు హైదరాబాద్‌కు చెందిన కొమ్మ రాజు శివరామకృష్ణ శుక్రవారం 31 గ్రాముల బంగారు





మహంకాళి అమ్మవారికి పవిత్ర సారె

కాయిన్‌ను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను దర్శించుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయమంతా భక్తజనసందోహం నిండిపోయింది. శుక్రవారం సందర్భంగా ఒకవైపు ఆషాడమాస సారె సమర్పించే భక్తబృందాలు, మరోవైపు దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చే భక్తజనం తో ఆలయం క్రిక్కిరియడంతో అధికారులు తగు చర్యలు తీసుకుని దర్శనం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

వార్త

మనసును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి, అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# మాటల్లోనే యువజన సంక్షేమం?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారిసంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. ఈసారి మొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు కొంత ప్రాధాన్యత ఇచ్చారనే చెప్పొచ్చు. గతంలో ఇచ్చిన హామీల మేరకు ఉపాధి అవకాశాలు కల్పించలేదన్న కోపంతో మొన్నటి ఎన్నికల్లో యువత బిజెపికి దూరమైందన్న విషయాన్ని గ్రహించిన కేంద్ర పెద్దలు ఆ లోటును భర్తీ చేసేందుకు ఈ బడ్జెట్‌లో ప్రయత్నం చేశారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రాముఖ్యత ఇచ్చారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేశారు. ఇక రాబోయే ఐదేళ్లలో ఐదు పథకాల ద్వారా దేశంలో నాలుగు కోట్ల పదిలక్షల మంది యువతీయువకులకు లబ్ధి చేకూర్చేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు కేంద్ర విత్తమంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా వివరించారు. అంతేకాదు ప్రైవేట్ సంస్థలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వారికి తొలి నెల జీతం తామే చెల్లిస్తామంటూ కొత్త విధానానికి తెరలేపారు. అయితే ఈ హామీలు అన్నీ అమలు చేయగలుగుతారా? గతంలో చేసిన వాగ్దానాల లాగానే ఇవికూడా కాగితాలకే మిగిలిపోతాయా అనే అనుమానాలు యువతలో వ్యక్తమవుతున్నాయి. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపుకాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగినట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటు లేని కష్టం చేయలేక దేశంలోని కోట్లాది మంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నగరాలకు చేరుకొని అర్థాకలితో జీవనం గడుపుతూ ఏళ్ల తరబడి పోటీ పరీక్షలకు తయారవుతున్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్,ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశీ బాటపడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లితమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకుని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరంలేదు. మొన్నటి కేంద్ర బడ్జెట్ యువతకు కొంత చేయూతనిచ్చే విధంగా కన్పిస్తున్నది. ఇప్పుడే కాదు గతంలో కూడా వారికోసం చేస్తున్న కార్యక్రమాలు, ప్రకటిస్తున్న నిధులు పరిశీలిస్తే దేశంలో యువజన సంక్షేమం అచ్చెరువు గొలిపేలా పయనిస్తుందనిపిస్తున్నది. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతికే పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువజనుల్లో నిరుత్సాహం, నిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయని అనుమానాలు రాక తప్పదు. అటు గ్రామాల్లోని యువతే కాదు, ఇటు నగరాల్లోని యువత కుల,మత, వర్గభేదాలు లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి.రికార్డుల్లోకాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. ఇవి పాలకులకు తెలియవంటే నమ్మశక్యం కాదు. యువజన సంక్షేమంకోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం ఎందుకు నిరోధించలేకపోతున్నారు? ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన అర్హులైన లబ్ధిదారులకు చేరడంలేదు.డబ్బు పలుకుబడి ఉన్నవారికే దక్కుతాయనే ఆరోపణలను కొట్టివేయలేం. లబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకలు అన్నీఇన్నీకావు.రాజకీయ నాయకుల సిఫార్సుల లేఖలు,దళారుల దక్షిణలేకుండా మంజూరయ్యే అవకాశాలు లేకుండాపోయాయి. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏపథకాలైనా తీసుకోండి అందులో ఏమేరకు అర్హులకుచేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. అటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హుల పాలవుతుంటే నిరాశానిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు,లీకులు, కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి. యువజనసంక్షేమ కార్యక్రమాల అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం, అవిశ్వాసం అన్నవి మీ పట్ల మీకున్న ఆత్మవిశ్వాసం, అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి.



ఖలీల్ జిబ్రాన్

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.



జార్జ్ ఎలియట్

# ప్రజావాక్కు



## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్ ఉపాధికల్పన, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయడం సంతోషకరమైన విషయం. అలాగే బిజెపి నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ మనుగడ, ప్రయోజనాలకు అనుగుణంగా తమ భాగస్వామ్య పార్టీలుఅధికారంలో ఉన్న రాష్ట్రాలకు అధిక నిధులు ఇచ్చే మంచి ప్రయత్నం. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రబడ్జెట్లో రూ.15వేలకోట్ల ఆర్థిక సహాయం ఉపకరిస్తుంది. భవిష్యత్తులో రాజధానికి మరిన్ని నిధులు అందించే ప్రయత్నం సాగుతుందని కూడా ఆర్థిక మంత్రి హామీ ఇవ్వడం ముదావహం. తెలుగుజాతి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత కేంద్రం తీసుకుంటుందని ప్రకటించడం, కొన్ని రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధి కోసం పూర్వోదయ ప్రణాళిక రూపొందించే ప్రయత్నం హర్షణీయం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఉద్యోగుల నియామకాలు ఎక్కడ?

నేడు యువత ఇంజినీరింగ్, డిగ్రీ, ఫార్మా, సైన్స్ విద్య అభ్యసించిన వారంతా ఐటిరంగం వైపు మొగ్గుచూపుతున్నారు. అందుకు కారణం వారికి ఇతర రంగాల కన్నా ఎక్కువ జీతాలు చెల్లించడం, కాలేజీ విద్య పూర్తి కాకముందే చివరి సంవత్సరంలో కంపెనీలు సెలెక్ట్ చేసుకొని ఆఫర్ లెటర్ ఇవ్వడం జరుగుతుంది. కానీ ప్రపంచ మార్కెట్‌లో సంభవించే ఒడిదుడుకుల మధ్యనెలలు గడిచినను నియామకాలు చేయడం లేదు. యువతను దోపిడీ చేయడంలో ఐటి కంపెనీలకు భయంకరమైన రికార్డు ఉంది.ఏసంస్థ అయినా కార్మికులను తొలగించే ముందు ప్రభుత్వం నుంచి అనుమతిని పొందవలసి ఉంటుంది. ఐటి కంపెనీలకు స్టాండింగ్ ఆర్డర్‌ల నుండి మినహాయింపు ఇవ్వబడింది.

-ఆళవాందర్ వేణు మాధవ్, హైదరాబాద్

## పతకాలు సాధించాలి

అట్టహాసం అంగరంగ వైభవంగా పారిస్‌లోని ఒలింపిక్స్ క్రీడలు షూరు అయ్యాయి. భారత్ నుండి నూట ఇరవై మంది వరకు ఆటగాళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసారి మాత్రం మనవాళ్లు మంచి ప్రతిభతో రాణించాలి. దేశానికి ఎన్నో బంగారు పతకాలు తేవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఆదాయం పన్నుశాఖ కళ్లు తెరవాలి!

రాష్ట్రంలో గత పాలకులు వివిధ రూపాల్లో రాజకీయ అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్ల రూపాయలు దోచుకున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి.ఆధారాలు దొరక్కుండా ఫైళ్లను తగలబెడుతున్నారంటే అవినీతి ఏస్థాయిలో జరిగిందో ఊహించుకోవచ్చు. పాలక పక్ష నేతలు తమ ఎన్నికల ధృవపత్రంలో తమ కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాల్లో కూడా తప్పుడు సమాచారం ఇచ్చినట్లు పత్రికల్లో కథనాలు రావడం చూస్తున్నాం. ప్రతి జి.ఓ ప్రతి నిర్ణయం వెనుక అవినీతి చోటు చేసుకుంది. అయినా ఆదాయం పన్ను శాఖ ఆయా నేతల ఆదాయం, అక్రమంగా ఆస్తులు కూడబెట్టిన వైనాలపైవిచారణ జరపడం లేదు. మరి ఇక్కడ కూడా లాలూచి జరిగిందేమోనన్న సందేహం కలుగుతుంది. ఇప్పటికైనా ఆదాయం పన్నుశాఖ రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని, నేతల అధికారుల అక్రమ సంపాదనను వెలుగులోకి తీసుకురావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సిలబస్ భారం తగ్గించాలి

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోషల్, ఇంగ్లీష్ సబ్జెక్టులు భారంగా ఉన్నాయని విద్యార్థులువాపోతున్నారు. సోషల్‌కునాలుగు పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీష్‌కు మూడు పుస్తకాలున్నాయి.గతంలో ఇంగ్లీష్‌కు ఒకే పాఠ్య పుస్తకం ఉండేది. ఇప్పుడు టెక్స్ట్ బుక్‌కు అదనంగా ఉపవాచకం, వర్క్‌బుక్ కూడా వచ్చి చేరాయి. అప్పట్లో సిలబస్ కొంత తక్కువగా ఉండటం వల్ల ఉపాధ్యాయ సిబ్బంది త్వరగా సిలబస్ పూర్తి చేసేవారు. రివిజన్ చేయించేవారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇదిసాధ్యం కాకపోవచ్చు. కాబట్టి విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని సిలబస్‌ను తగ్గించాలి.

-యం.రాంప్రదీప్, తిరువూరు

## సామాజిక శాస్త్రాలను ప్రోత్సహించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలల్లోనూ, గురుకులకళాశాలలోనూ సామాజిక శాస్త్రాలైన ఎకనామిక్స్, హిస్టరీ, సివిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి కోర్సులు కనుమరుగయ్యే అవకాశం ఉంది. ఎక్కువగా సైన్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. సామాజిక శాస్త్రాలను చాలా నిర్లక్ష్యంచేస్తున్నారు. వెబ్‌ఆప్షన్‌లో కొన్ని కళాశాలలను చూపించి సెలెక్ట్ అయిన తర్వాత ఆకళాశాలకు వెళితే అక్కడ ఆ కోర్సులులేకచాలా ఇబ్బందులుపడుతున్నారు.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇంకెన్నాళ్లీ కప్పదాట్లు!

**ఇదేదో విమర్శల కోసమో, మరేవరినో కించపరిచేందుకు రాయడం లేదు. జరిగినా, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే. ఇప్పటికైనా నేతలు మనసుపెట్టి ఆలోచించాలి. ఈ కప్పదాట్లు కట్టడికి శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. రాజకీయాలకు అతీతంగా, అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తేతప్ప కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం. ఈ కప్పదాట్లు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.**

దామెర్ల సాయిబాబ

'ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్ తెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ' ఏనాడో అన్నాడో సుమతీ శతకకారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉండేమోకానీ దాన్ని దృష్టిలో పెట్టుకుని సుమతీ శతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు.కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అద్దంపడుతున్నది. అదేమి దురదృష్టమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను, ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలను మార్చగలుగుతున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం.ఈపార్టీ, ఆపార్టీ అని కాదు. దాదాపు అన్ని పార్టీలు ఈ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి.పార్టీల ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్నిచట్టాలు చేసినా,మరెన్ని నిబంధనలు పెట్టుకున్నా వీటన్నిటికంటే మించి పార్టీలపరంగా పసుపుబియ్యం ప్రమాణాలు, ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలిచ్చి పార్టీ ఫిరాయింపులు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వారూ వీరు అనికాదు. పేర్లు పెట్టివారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ, ప్రత్యర్థి పార్టీనేతలను హద్దు అదుపులేకుండా వ్యక్తిగత విమర్శలకు తెగబడ్డ నేతలు కొందరు తెల్లవారేసరికి తాము తూలనాడిన పార్టీలోకిచేరి వారిసేవలో తరించేందుకుచేస్తున్న విన్యాసాలు, పడుతున్న ఆరాటం చూసేవారికి కొన్ని సందర్భాల్లో జుగుప్సాకరంగా కన్పిస్తున్నాయి. ఒకనాడు ఉత్తర భారతంలోనే ఉన్న ఆయారాం, గయారాంల సంప్రదాయం ఇప్పుడు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో పరాకాష్ఠకు చేరిందనే చెప్పొచ్చు. ఏదోఒకటి, రెండు సందర్భాల్లో అర్థంచేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపులవల్ల ఊహించని అధికారం వెలగబెట్టడమో,లేక ఏకంగా అధికారపీఠాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలాని అది న్యాయమని, ధర్మంగా, నైతికంగా సరైందని చెప్పడం లేదు. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాటతప్పినా, బాటతప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు వైవాహికము లందు ప్రాణ విత్త మాన భంగమందు, జకిత గోకులాగ్ర జన్మ రక్షణమందు, బొంకవచ్చు, నఘముపొంద దధిప' అన్నారు. అలాంటి ఆపద సమయంలో గీతదాటవచ్చునని రాక్షసగురువుఆనాడు బలిచక్రవర్తికి ఉద్బోధించారు.ఇప్పుడా రాక్షస నీతినే మన రాజకీయ నాయకులు కొందరు అనుసరిస్తున్నారేమోననిపిస్తున్నది. రెండు తెలుగురాష్ట్రాల్లో జరిగిన, జరుగుతున్న కప్పదాట్లను చూస్తే ప్రజాస్వామ్యం ఎంతటి పతనావస్థకు చేరుకుంటున్నదో అర్థం చేసుకోవచ్చు. గతంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించినవారే ఇప్పుడు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వాస్తవంగా ఈ ఫిరాయింపులు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవికాదు. ఏనాటి నుంచో ఉన్నాయనే విషయం అందరికి తెలిసిందే. అయితే గతంలో పార్టీ అంతసులభంగా మార్చేవారుకాదు. ముందు, వెనుక ఎంతో ఆలోచించేవారు. ముఖ్యంగా తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకుఎలా జవాబు చెప్పుకోవాలనే జంకుబొంకు ఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీమారేనేతలు సిద్ధాంతాల పరంగా విభేదాలతో పార్టీని వదిలివెళ్లి మరోపార్టీలో చేరేవారు. గతంలో ఉన్న పార్టీద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలోచేరి ఆ పార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకివెళ్లి తీర్పు కోరేవారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అవతరణ తర్వాత పార్టీ ఫిరాయింపులు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు.ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్

**ఒక్క మాట**

అధికారానికి వస్తుందని ఎవరూ అంచనా వేయలేక పోయారు. అందరి ఊహలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా అధికారంలోకి రావడంతో అందులోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత తెలుగుదేశం ఆవిర్భావం పిదప అలాంటి పరిస్థితులే నెలకొన్నాయి.ఆనాటి ఎన్నికల ముందు తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీ అని, తీవ్ర పదజాలంతో విమర్శించిన పెద్దలెందరో తెలుగు దేశం గూటిలోకి చేరారు. తలదూర్చే సందు దొరికితే గుఢారమంతా ఆక్రమించుకునే ఒంటెలా పార్టీలో ఆదిలో ఉన్నవారికంటే ఫిరాయింపుదారులదే పార్టీ అన్నట్లుగా తయారైంది. తెలుగుదేశం మొదటి సారిగా ఆగస్టులో ఎదుర్కొన్న సంక్షోభం తర్వాత ఈ ఫిరాయింపులు జోరందుకున్నాయి. ఆ తర్వాత తిరిగి కాంగ్రెస్‌లోకి వెళ్లడం, మళ్లీ తెలుగుదేశంలోకి రావడం,మళ్లీ కాంగ్రెస్‌లోకి ఇలా అధికారం ఎక్కడుంటే అక్కడికి ఈ కప్పదాట్లకు పాల్పడిన పెద్దలెందరో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇటు తెలంగాణలో టిఆర్ఎస్ అవశేష ఆంధ్రప్రదేశ్‌లో టిడిపికి స్పష్టమైన ఆధిక్యతను ప్రజలు కట్టబెట్టారు. మరే ఇతర పార్టీలపై ఆధారపడాల్సిన పనిలేదు. ఐదేళ్లవరకు ఎన్నికలు లేవు. కానీ దురదృష్టవశాత్తు అటు తెలంగాణలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారు. వాస్తవంగా చూస్తే తెలుగు దేశం పార్టీలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు తెలంగాణ ఉద్యమంలోకి వెళ్తున్నప్పుడుటిడిపి ద్వారా వచ్చిన ఎమ్మెల్యే, డిప్యూటీస్పీకర్ పదవులను తృణ ప్రాయంగా త్యజించి మళ్లీ అక్కడి నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రజాతీర్పుతో ఆనాడు ఆయన చేపట్టబోయే ఉద్యమానికి బలం చేకూర్చడమేకాక వ్యక్తిగతంగా కూడా ఆయన ఇమేజ్ బాగా పెరిగింది.అలాంటి కెసిఆర్ ఆ తర్వాత పార్టీఫిరాయింపులను ప్రోత్సహించారు.ఇతర పార్టీలనుండి గెలిచిన శాసన సభ్యులను తన పార్టీలోకి చేర్చుకొని పదవులు ఇచ్చారు. ఇక తెలుగుదేశాధీశుడు చంద్రబాబునాయుడు కూడా ఫిరాయింపులను ప్రోత్సహించడంలో ఏమాత్రం వెనుకంజవేయలేదు. ప్రధానంగా కర్నూల్ జిల్లాకుచెందిన ఒక ఎంపిని నెల రోజులు తిరగకముందే తన పార్టీ కండువ కప్పారు. ఇక 2019లో జరిగిన ఎన్నికల్లో టిడిపి పరాజయంపాలై వైఎస్సార్‌సిపి అధికారంలోకి రాగానే టిడిపి శాసనసభ్యులకు తమ పార్టీ కండువాకప్పి ఫిరాయింపులనుప్రోత్సహించారు. ఇప్పుడు తెలంగాణాలోనూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి తమపార్టీ కండువా కప్పే ప్రయత్నాలు చేస్తున్నది. ఇప్పటికే బిఆర్ఎస్ పదిమంది ఎమ్మెల్యేలు, మరో అరడజన్ మంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరికొందరుశ్రావణమాసం మంచి రోజుల కోసం చూస్తున్నారు. దీనిపై బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వంనుండి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతుంటే నీవునేర్పిన విద్యే నీరజాక్ష అంటూ కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేస్తున్నది. ఇలా వారూవీరు అనికాదు.ఎవరికి అవకాశం దొరికితే వారు ఫిరాయింపులకు అగ్రపీఠమే వేశారు, వేస్తున్నారు.ఇక రాత్రికి రాత్రి కప్పదాట్లకు పాల్పడి పార్టీలుమార్చిన కొందరు నేతలు తాము నియోజకవర్గ అభివృద్ధికి, తద్వారా ప్రజలకుమరింత సేవలు చేసేందుకు పార్టీలు మార్చాల్సి వస్తుందని పదేపదే చెప్తున్నా,వారు ఎందుకు పార్టీలు మారారో,లక్ష్యాలు ఏమిటో తెలియని అమాయకులు కారు ప్రజలు.ప్రజా అవసరాలను, సమస్యలను గుర్తించి అవి పరిష్కరించి వారి హృదయాల్లో చోటు సంపాదించుకునే ప్రయత్నం చేయాలే తప్ప ఈపార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న నాయకులు చేయదగిన పనికాదు. కేవలం అధికారం కోసమో, లేక గతంలో తాము చేసిన పాపాలు,కుంభకోణాలు, కేసులరూపంలో పాశుపతాస్త్రాలుగా మారి తమను శాశ్వతంగా భూస్థాపితం చేస్తాయేమోననే భయందోళనతోనే అధికశాతం నేతలు పార్టీ మారుతున్నారనేది కాదనలేని వాస్తవం. రేపు పార్టీకి అధికారంపోతే దుర్భిణిపెట్టి వెతికినా ఇలాంటి వారు కన్పించ కుండాపోతారు.కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీని వదలకుండా సేవలందిస్తున్న కార్యకర్తలను,రెండు, మూడు శ్రేణి నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదేదో విమర్శలకోసమో, మరేవరినో కించపరిచేం దుకు రాయడం లేదు. జరిగినా, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే. ఇప్పటికైనా నేతలు మనసుపెట్టి ఆలోచించాలి. ఈకప్పదాట్ల కట్టడికి శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. రాజకీయాలకు అతీతంగా,అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నిస్తే తప్ప కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం.ఈకప్పదాట్లు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు. ●

# కొత్త కోర్సుల రూపకల్పన జరగాలి

ఎన్.సీతారామయ్య

ప్రాథమిక దశలో అక్షర దీపం వెలిగించి అనంతర కాలంలో ఆ కాంతుల్ని వెదజల్లుతుంది. విజ్ఞానంకోసం పెట్టే పెట్టుబడి ఎప్పటికీ సత్ఫలితాలు అందిస్తుందనేది అక్షరసత్యం. నేడు మనదేశంలో పిల్లల చదువులు ధనార్జన యంత్రాలుగా మారిపోయాయి. కొందరికి తప్ప విజ్ఞానధనులుగా తీర్చిదిద్దలేకపోతున్నదనేది వాస్తవం. విద్యాబోధనను వ్యాపారంగా మార్చేసి విద్యాసంస్థల యాజమాన్యాల ధోరణే దీనికి ప్రధాన కారణం. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు ప్రతిభా పాటవాల గుర్తింపు, పరీక్షల నిర్వహణలో విప్లవాత్మక మార్పులు, సర్కారీ బడుల్లో నాణ్యత పెంపు అంటూ బడి చదువులకు త్రిముఖ వ్యూహాన్ని నీతి ఆయోగ్ ప్రతిపాదించింది. ఇదంతా కొద్దిపాటి తేడాలతో ఎప్పటి నుంచో రకరకాల ప్రతిపాదనల్లో వచ్చిందే. ఉన్నత విద్యకు సంబంధించి కూడా ఉత్తమ పనితీరు కనబరిచే కళాశాలలకు,యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి కట్టబెట్టాలని కూడా ప్రతిపాదించింది. విద్యాలయాల్ని శ్రేణులుగా వర్గీకరించి, కార్యసరళినిబట్టి పరిశోధనా నిధులు కట్టబెట్టి ఆలోచనచేసింది. దీనివల్ల స్థాయిబేధాలు తీవ్రతరమవుతున్నాయన్న యధార్థాన్నినీతి ఆయోగ్ అర్థంచేసుకోలేకపోయింది. ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన నూతన విద్యావిధానంలో సమగ్ర దృష్టి కొరవడింది. దేశంలో చివరగా 1992లో విద్యావిధానం మార్పులకు గురైంది. తర్వాత గడిచిన మూడు దశాబ్దాల్లో మారిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, శాస్త్రసాంకేతిక రంగాల్లోని మార్పులకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికతో దీన్ని తీర్చిదిద్దారా అంటే లేదని అనేక మంది విద్యావేత్తలు, సామాజిక నిపుణులు, విద్యార్థిసంఘాల నాయకులు,మేధావుల నుండి విమర్శలు వెలువెత్తాయి. పునాది స్థాయి నుంచి విద్యావ్యవస్థను పటిష్టపరిచి, ఉన్నత చదువులకు కాయకల్ప చికిత్స చేసి అర్హులు, సుశిక్షితులైన బోధనా సిబ్బందిని కొలువు తీరిస్తేనే పాలకుల దశాబ్దాల అసమర్థ నిర్వాకుల బారి నుంచి జాతి తెరిపిన పడగలిగేది.ప్రస్తుతం దేశంలోని 19-23 సంవత్సరాల వయసుగల యువతీ యువకుల్లో 28.4 శాతం మంది మాత్రమే ఉన్నత విద్యను అందుకోగలుగుతున్నారు. ఈయేడాది మార్చి 7న విడుదల చేసిన ఉన్నత విద్యపై అఖిల భారత సర్వే 2022-23 ప్రకారం ఉన్నతవిద్యలో విద్యార్థుల భాగస్వామ్య రేటు లేదా స్థూలనమోదు నిష్పత్తి 28.4 శాతం పెరిగింది. ఇది 2020-21 నుంచి 1.1 శాతం పెరుగుదల చండీగఢ్, పుదుచ్చేరి, ఢిల్లీ, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ, తెలంగాణలో అత్యధిక బిఈఆర్ నమోదైంది. భారతదేశంలో ఉన్నతవిద్య అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ఆ సర్వే తెలిపింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని అట్టడుగు వర్గాలకు మధ్య గణనీయమైన అసమానత ఉంది. వారు నాణ్యమైన ఉన్నత విద్యను పొందడంలో గణనీయమైన అడ్డంకులను ఎదుర్కొంటున్నారని ఆ సర్వేపేర్కొంది. దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు అందిస్తున్న విద్య తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధనలు చాలా పరిమితంగా జరుగుతున్నాయి. బోధన సంస్థలు, పరిశోధన సంస్థలు వేర్వేరుగా ఉండడమే అందుకు కారణమని తేల్చింది. ఇతరదేశాలతో పోల్చితే భారతదేశంలో పరిశోధన, అభివృద్ధికి వెచ్చిస్తున్నఖర్చు, పరిశోధకుల సంఖ్య చాలాతక్కువని ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్ర సాంకేతికసంస్థ (యునెస్కో) 2017 నివేదిక పేర్కొన్నది. నాణ్యత లేకపోవడం, ఉద్యోగానికి ఉపయోగపడకపోవడంమన ఉన్నత విద్యలోనున్న పెద్ద బలహీనత. ఉద్యోగాల కోసం వెళ్లే గ్రాడ్యుయేట్లలో సగంమందికి ఇంటర్వ్యూలో పాల్గొనే మెలుకు వలు కూడా ఉండడం లేదని ఇండియా స్కిల్స్ రిపోర్టర్2023 వెల్లడించింది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 20 శాతంమంది మాత్రమే తగిన ఉద్యోగాలకు అర్హులవుతున్నారని ప్రైవేట్ ఏజెన్సీ రిపోర్టుపేర్కొంది.ఇలాంటి మౌలిక లోపాలు, లొసుగులు, బలహీనతలను అధిగమించే సిఫార్సులుమాత్రం ముసాయిదాలో కనిపించవు.భావిసవాళ్లను ఎదుర్కొనేలా కోర్సుల రూపకల్పన, జవాబుదారీతనం సాకారమైతేనే మన ఉన్నతవిద్య గాడినపడే అవకాశం ఉంటుంది. ●

# ఇసుక అక్రమ విక్రయాల్లో పాలకులే బాధ్యులు!

బొల్లిముంత సాంబశివరావు

మున్పైఏడు రోజుల క్రితం ఎన్డీయే కూటమి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వ ఇసుక విధానాలను తిరగతోడి ఇసుకను ఉచితంగా ఇస్తున్నట్లు జీవో విడుదల చేసి, అందుకు మార్గదర్శకాలను రూపొందించింది. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిల్వ చేసిన 43 లక్షల టన్నుల ఇసుక రాష్ట్రంలో ఉందని గనులశాఖ అధికారులు చెప్పారు. రాబోయే మూడు నెలల్లో 88 లక్షల టన్నుల ఇసుక అవసరం ఉంటుందని గుర్తించి, సంవత్సరానికి 3.20 కోట్ల టన్నుల ఇసుక డిమాండ్‌గా ఉందని చెప్పారు. ఉచిత ఇసుక విధాన పంపిణీ కలెక్టర్ల ఆధ్వర్యాన జరుగుతుందని, ఆయా జిల్లాల్లో ఎంత ఇసుక అందుబాటులో ఉంది, ఆ ఇసుకను ఎవరి పర్యవేక్షణలో అందచేయాలో జిల్లాకలెక్టర్లు, జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేసినిర్ణయం తీసుకుంటారు. ఇకపై ఇసుక నుంచి రూపాయి కూడా తీసుకోరాదని నిర్ణయించినట్లు చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించింది. ఉచిత ఇసుక విధాన ప్రకటనకు ముందే నిల్వ ఉన్న 43 లక్షల టన్నుల ఇసుకను టిడిపి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అక్రమ అమ్మకాలు జరిగిపోయాయి. ఉచిత ఇసుక అంటే, ఇసుక కావాల్సిన వారు రేవుకు వెళ్లి ఇసుకను తీసుకుని వెళ్లం. వారికి ఇష్టమైన పద్ధతుల్లో రవాణా సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం, సొంత వాహనంలో కూడా తీసుకుని వెళ్లడం. చంద్రబాబు ప్రభుత్వం అందుకు భిన్నమైన విధానాలు అమలు జరుపుతున్నది. వైసీపీ ప్రభుత్వం టన్ను ఇసుకకు 475 రూపాయలు వసూలు చేస్తే, చంద్రబాబుప్రభుత్వం ఇసుక సీనరేజ్ కింద రూ.88 గుత్తేదారు తవ్విన ఖర్చుల కింద 30 రూపాయలు వసూలు చేయనున్నారు. తమ వాహనాల ద్వారా రవాణా చేస్తూ అందుకు బాడుగ వసూలు చేయనున్నది.ఉభయ గోదావరి, గుంటూరు జిల్లాల్లో బోట్స్‌మెన్ హైసైటీల ద్వారా తవ్విన టన్ను ఇసుకకు రూ.225 చొప్పున తీసుకోనున్నది. రవాణా ఖర్చు కిలో మీటర్‌కి రూ. 4.90, నిర్వహణ ఖర్చు కింద రూ.20వసూలు చేయనున్నది.వీటి అన్నిటిపైనా 18 శాతం జిఎస్టీ విధించనున్నారు. ఇవన్నీ కలిపి టన్నుకు ఎంతఅనేది నిర్ణయం జరుగుతుంది. ఇలా ఇసుకపై వసూలు చేస్తున్నప్పుడు అది ఉచిత ఇసుక ఎలా అవుతుంది. ఉచిత ఇసుక పేరుతో ప్రాంతాలను బట్టి టన్నుకు 300 నుండి 1300 రూపాయలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వస్తే ఈ విధానం 2019 ముందున్న విధానమని టిడిపి నాయకులు మాట్లాడుతున్నారు.2014 నుంచి 2024వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక కుంభకోణాలు జరుగుతూనే ఉన్నాయి. ఇసుక మాఫియా పెద్దఎత్తున అక్రమ రవాణ ద్వారా వందల కోట్లు సంపాదించారు. సంపాదిస్తున్నారు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వ మంత్రుల అండదండలుఅక్రమ



తవ్వకదారులకు లభిస్తూనే ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం మారినప్పుడల్లా ఇసుక కుంభకోణాలు బయటకు వస్తున్నాయి. పరస్పర ఆరోపణలు, ఎక్వరీలతో ప్రత్యర్థి పార్టీల నాయకులపై కేసులు బనాయించబడుతున్నాయి. 2014లో జరిగిన ఎన్నికల్లోగెలిచిన ఎన్డీయేకూటమి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆయన పాలనలో ఇసుక అక్రమ తవ్వకాలు పెద్దఎత్తున జరిగాయి. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఉచిత ఇసుక విధానాన్ని చంద్రబాబు ప్రకటించాడు. ఇది కూడా తీవ్ర విమర్శలకు గురైంది. టిడిపి కార్యకర్తల, నాయకుల, జన్మభూమి కమిటీల చేతుల్లోకి ఇసుక రిచ్‌లువెళ్లి ఉచిత ఇసుక, ఖరీదైన ఇసుగామారింది. ట్రాక్టర్,లారీకి రేటు నిర్ణయించి కోట్లాది రూపాయలు వసూలు చేశారు.పెద్దఎత్తున అక్రమ తవ్వకాలు జరిగాయి. ఇసుక అక్రమ తవ్వకాలపై విచారణ జరిపిన ఎన్జీటి వంద కోట్లు జరిమానా విధించిందంటేనే అక్రమ తవ్వకాలు ఏ విధంగా జరిగింది వెల్లడవుతుంది. కాలుష్యనివారణ, నియంత్రణ మండలి నివేదిక ప్రకారం కృష్ణానదిలో పూడిక తీయడం కంటే ఇసుకను తీయడమే లక్ష్యంగా ఉందని పేర్కొన్నది. ఆంధ్రప్రదేశ్ అక్రమ మైనింగ్ తవ్వకాలను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని ఎపి హైకోర్టు పేర్కొంది.ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అధికారులు కల్లుమూసుకున్నారని వ్యాఖ్యానించింది.2019లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వైసీపీ పూర్తివిజయాన్ని సాధించి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. చంద్రబాబు పాలనలో 13 వందల కోట్ల ఇసుక కుంభకోణం జరిగిందని చెప్పి సమగ్ర ఇసుక విధానం ప్రకటించడానికి ఇసుక విక్రయాలనుమూడు నెలలు నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. ఈకాలంలో ఎమ్మెల్యేల పర్యవేక్షణలో పెద్దఎత్తున ఇసుక అక్రమ అమ్మకాలు జరిగాయి. కోట్లాది రూపాయలు సంపాదించారు. దీనిపై తీవ్ర విమర్శలు రావటంతో కొత్త ఇసుక పాలసీ ప్రకటిస్తూ జీవో 70 విడుదల చేసింది. దీని ప్రకారం టన్ను ఇసుకకు 475 వసూలు చేసింది.గనుల, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం1957 లోని సెక్షన్ 3(సి) కింద నిర్వహించిన ప్రకారం ఇసుక అనేది చిన్న ఖనిజం. ఎంఎండిఆర్ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం మైనర్ ఖనిజాల మైనింగ్ లీజుల మంజూరుకు సంబంధించి నియమాల ఏర్పాటుకు సంబంధించి, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారాలు ఇస్తుంది. చట్టంలోని సెక్షన్ 23సి దానితో అనుసంధానించబడిన ప్రయోజనాల కోసం ఖనిజ అక్రమ మైనింగ్, రవాణాను, నిల్వను నిరోధించడానికి,నియమాలు రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉంటుంది. అందువల్ల అక్రమ మైనింగ్ నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వాల శాసన,పరిపాలన అధికార పరిధిలో ఉంటుంది. టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు చట్టంలో పేర్కొన్న విధానాలను అమలు జరపటంలో పూర్తిగా విఫలమవటమే కాకుండా తామే చట్టాలను అతిక్రమించి ఇసుక కుంభకోణాలకు పాల్పడ్డాయి. పాల్పడుతున్నాయి. సామాన్య మధ్యతరగతి ప్రజల ఇసుక వినియోగం నామమాత్రంగానే ఉంటుంది. పెద్దపెద్ద బిల్డర్లు, సంపన్న వర్గాలకే ఎక్కువగా ఇసుక అవసరం ఉంది. గతంలో చంద్రబాబు అమలు జరిపిన ఉచిత ఇసుక విధానం అవినీతి, అక్రమ తవ్వకాలకు నిలయమైంది. ఇప్పుడు ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానానికి ఆ ప్రమాదం లేదనుకోలేం. ●

# సైన్యం బలోపేతానికే 'అగ్నిపథ్'

## విపక్షాల విమర్శలను ఖండించిన ప్రధాని మోడీ



**లడక్, జులై 26:** అగ్నిపథ్ పథకం దేశ సైన్యాన్ని బలోపేతం చేయడానికి తీసుకొచ్చిన సంస్కరణ అని మోడీ తెలిపారు. అగ్నిపథ్ పథకం పై విపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రధాని మోడీ తీవ్రంగా ఖండించారు. భారత బలగాలకు సంబంధించి పెన్షన్ నిధులు ఆదా చేయసేందుకే ఈ పథకం తీసుకువచ్చారంటూ చేస్తోన్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాన్ని సమర్థిస్తూ మాట్లాడిన ఆయన దేశ సైన్యాన్ని ఆధునీకరించడానికి, బలోపేతం చేయడానికి, బలోపేతం చేయడానికి అవసరమై సంస్కరణ అని తెలిపారు.'ఆర్మీ సంస్కరణకు అగ్నిపథకం ఒక ఉదాహరణ. ఆర్మీ అంటే రాజకీయనాయకులకు సెల్యూట్ చేయడానికి,పరేడ్లు చేయడానికి అని కొందరు అనుకుంటారు. కానీ సైన్యం అంటే 140 కోట్లమంది భారతీయుల విశ్వాసం' అని మోడీ వెల్లడించారు. రాజకీయ వివాదాలలో పాల్గొనడం కంటే సాయుధదళాల నిర్ణయాలను గౌరవించడం పై మోడీ వెల్లడించారు. రాజకీయ వివాదాలలో పాల్గొనడం కంటే సాయుధ నిర్ణయాలను గౌరవించడంపై ఎన్డీయే ప్రభుత్వం దృష్టి సారించిందని నొక్కి చెప్పారు. పెన్షన్‌కు సంబంధించిన తాము ఏ నిర్ణయాలు తీసుకున్నా. ఆ ప్రభావం భవిష్యత్తు ప్రభుత్వాలపైనే పడుతుందని వ్యాఖ్యానించారు. అగ్నిపథకంపై ప్రజల్ని తప్పుదోవ పట్టించేవారు సైనికుల రక్షణను పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. వారు గతంలో వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విషయంలో తప్పుడు వాగ్దానాలు చేశారని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం ఓఆర్ఓపీ విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. సైన్యంలో యువరక్తం ఉండేలా చూసు కోవడం, ఎల్లప్పుడూ యుద్ధానికి సిద్ధంగా ఉండేలా చూడటమే ఈ పథకం లక్ష్యం. దేశ భద్రతకు సంబంధించిన దీనిపై కొందరు మాత్రం రాజకీయాలు చేయడం దురదృష్టకరం. ఆర్మీలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు చేసింది వీరే' అని తీవ్రంగా విమర్శించారు. కార్గిల్ 25వ విజయ దివస్‌ను పురస్కరించుకొని శుక్రవారం ఆయన లద్దాక్ వెల్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమరజవాన్లకు నివాళు లర్పించారు. వీర జవాన్ల కుటుంబాలతో ముచ్చటించారు. ఈసందర్భంగా షింకులా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు మోడీ ప్రారంభించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు సైనిక బ్లాస్ట్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళా లను వేగంగా తరలించేందుకు సైనిక సామాగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడుతుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనున్నది.



లద్దాఖ్‌లోని యుద్ధ స్మారక స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తున్న ప్రధాని మోడీ

## కార్గిల్ అమరులకు రాష్ట్రపతి ముర్ము నివాళి

**న్యూఢిల్లీ, జులై 26 :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఎక్స్ వేదికగా అమరవీరుల త్యాగాలను గుర్తుచేసు కున్నారు. 'మన సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక విజయగాథ. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి జవాన్లకు నివాళులర్పిస్తున్నా. వారి త్యాగం,శౌర్యం నుంచి దేశ ప్రజలంతా స్ఫూర్తి పొందుతారు. జై హింద్ జై భారత్' అని రాష్ట్రపతి రాసుకొచ్చారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘన నివాళులర్పించారు. లద్దాఖ్‌లోని యుద్ధస్మారకాన్ని ఆయన సందర్శించారు. భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నించిన పాకిస్థాన్ సేనలను తరిమి కొట్టిన భారత సైన్యంవీర పరాక్రమానికి ప్రతీక. కార్గిల్ యుద్ధం ఆ విజయగాథకు నేటితో సరిగ్గా పాతి కేళ్లు. ఈ నేపథ్యంలో నాటి యుద్ధంలో అమ రులైన వీర జవాన్లకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నివాళులర్పించారు. కార్గిల్ 25వ విజయ్‌దివస్‌ను పురస్కరించుకుని కార్గిల్‌లోని ద్రాస్‌లో గల యుద్ధవీరుల స్మారకాన్ని ప్రధాని మోడీ సందర్శించారు. యుద్ధంలో ప్రాణాలర్పించిన వీర సైని కులకు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అమర జవాన్ల సతీమణులు, కుటుంబ సభ్యులతో ప్రధాని కొద్దిసేపు ముచ్చటించారు. ఇక,ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అమర జవాన్లకు నివాళులర్పించారు. ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధస్మారకంవద్ద చీఫ్ ఆఫ్‌డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్‌చౌహాన్ అంజలి ఘటించారు. వారి త్యాగాలను వృధా కానివ్వబోమని అన్నారు.



# భారత్‌లో యేటా 2.5 శాతం పెరుగుతున్న కేన్సర్ కేసులు

## లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్‌లో కేన్సన్ కేసులు పెరుగుతున్నాయని కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో కేన్సర్ రోగులకు అందుబాటు ధరల్లో చికిత్స, మందులు అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా లోక్‌సభకు తెలిపారు. శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన జెపి నడ్డా భారత్‌లో యేటా కేన్సర్ కేసులు 2.5 శాతం పెరుగుతున్నట్లు వెల్లడించారు. పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల కేన్సర్లు, మహిళల్లో రొమ్ము కేన్సర్ కేసులు పెరుగుతున్నట్లు చెప్పారు. దేశంలో యేటా 15.5 లక్షల కేన్సర్ కేసులు నమోదవుతున్నట్లు సభకు వివరించారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేన్సర్ చికిత్స కోసం వినియోగించే మందుల ధరలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు నియంత్రిస్తోందని తెలిపారు. ప్రభుత్వం విధించిన ధరల పరిమితి కారణంగా రోగులకు యేటా రూ. 294 కోట్లు ఆదా అవుతోందన్నారు. ఇక హెల్త్‌కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు నడ్డా స్పందిస్తూ ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని చెప్పారు. ఎక్కువ మంది వైద్యులు ఉండేలా మెడికల్ కాలేజీల విస్తరణ జరుగుతోందని వివరించారు. వైద్య విద్య నాణ్యత, పరిమాణంలో సమతుల్యత ఉండాలన్నారు. 2014లో మెడికల్ కాలేజీల సంఖ్య 387 ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 731కి పెరిగినట్లు చెప్పారు. ఇక అదే సమయంలో ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య 51,348 నుంచి 1,12,112 (1.12 లక్షలు)కు పెరిగిందని నడ్డా సభకు తెలిపారు. వైద్య విద్యార్థులకు పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు 2014లో 31,185 ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 72,627కు పెరిగినట్లు వివరించారు.

# కమలా హ్యారిస్‌కు ఒబామా దంపతుల మద్దతు

**వాషింగ్టన్, జులై 26:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు డెమొక్రాట్లనుంచి మద్దతు భారీగాపెరుగుతోంది. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆతని భార్య మిషెల్లీ ఒబామాలు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వానికి మద్దతుపలికారు. ఈ దంపతులతో కమలా హ్యారిస్ ముచ్చటిస్తున్నట్లుగా ఉన్న ఒక విడియోకాల్ నెట్‌లో వైరల్ అయింది. నేనుకానీ మిషెల్లీకాని మీరు ఓవల్ ఆఫీసులోనికి వచ్చేందుకు అవసరమైన అన్నిరకాలుగా మద్దతు ఇస్తామని ఈ ఎన్నికల్లో మా మద్దతు మీకే ఉంటుందని ఒబామా అన్నట్లు వైరల్ అయింది. మీరంటే మాకకు ఎంతో గర్వంగా ఉంది. ఇదొక చరిత్రాత్మకం అవుతుందని మాజీ ప్రథమ మహిళ కమలా హ్యారిస్‌తో అన్నారు. ఒబామా దంపతులు ఇచ్చిన ఎండార్స్‌మెంట్‌కు కమలా హ్యారిస్ కృతజ్ఞతలు చెప్పారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌పై పోటీకి కమలా హ్యారిస్



అనూహ్యంగా పోటీలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ పోటీనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన వెంటనే ట్రంప్‌కు మద్దతు భారీగాపెరిగింది. అ దేసమయంలో విరా ళాలు కూడా భారీ ఎత్తున అందాయి. అయితే హటాత్తుగా రేసులోకి కమలా హ్యారిస్ రావడంతో ట్రంప్‌కు గట్టి పోటీ ఏర్పడుతుందని పరిశీలకులు చెపుతున్నారు. అమెరికా మొట మొదటి నల్లజాతి అధ్యక్షుడుగా ఒబామా రెండుపర్యాయాలుపనిచేసిన సంగతి తెలిసిందే. డెమొక్రాట్‌పార్టీ తరపున ఆయన పనిచేసి దశాబ్దం కావస్తున్నందున మూడోసారి ఆయనకు అవకాశం లేదు. ఒబామా గత ఎన్నికల్లో బైడెన్‌కు మద్దతునిచ్చారు. బిగ్‌మనీ ఫండ్ రైజర్స్‌లో బైడెన్‌కు తోడుగా నిలిచారు. ఇపుడు కమలా హ్యారిస్‌పేరు అధికారికంగా ప్రకటించిన వెంటనే ఆమెకు కూడా విరాళాలు వెల్లువలా వచ్చిపడతాయని చెపుతున్నారు. తొలుత ఒబామా కమలా హ్యారిస్‌పట్ల ఎటూ తేల్చలేకుండా మౌనం వహించారు. బైడెన్ తన వైస్‌ప్రెసిడెంట్ కమలా హ్యారిస్‌కు మద్దతుప్రకటించడంతో ఆమెపేరు రేసులోకి వచ్చింది. అయితే పార్టీ అధికారికంగా ప్రకటించేంతవరకూ ఒబామా చెప్పకూడదనుకున్న మాటవాస్తవమే. ఇపుడు ఒబామా దంపతులు కమలాహ్యారిస్‌కు మద్దతు పలకడంతో ఆమెకు విరాళాలు కూడా వెల్లువలా వస్తుండటం విశేషం.

# వ్యవస్థలను నిర్వీర్యం చేశారు

## బిజెపి పాలకులపై యుపి మాజీ సిఎం అఖిలేష్ ధ్వజం



**న్యూఢిల్లీ, జులై 26:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కాషాయ పాలకులు లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. బిజెపి నేతలు ప్రతి వ్యవవస్థనూ నిర్వీర్యం చేశారని, ప్రతి విభాగాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. ఢిల్లీ వైఫైకి యుపి డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్య పాస్‌వర్డ్‌లా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని ఇలాగేనా నడిపేదని ఆయన ప్రశ్నించారు. యుపిని ఇలా పాలించరాదని పేర్కొన్నారు. కాషాయ పాలకులు యుపి ప్రజలను మోసగిస్తున్నారని మండిపడ్డారు. ఎస్పీ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని, తమ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని అఖిలేష్‌యాదవ్ స్పష్టం చేశారు. మరోవైపు కేంద్ర బడ్జెట్‌పై టిఎంసి ఎంపి శత్రుఘ్నసిన్హా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్‌లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలను సంతృప్తి పరిచేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారని, తెలంగాణ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ వంటి పలు రాష్ట్రాలను విస్మరించారని మండిపడ్డారు. బెంగాల్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఇది కేవలం కుర్చీని కాపాడుకునే బడ్జెట్ మాత్రమేనని దుయ్యబట్టారు. అగ్నివీర్ పథకంపై ప్రధాని మోడీ ప్రకటనను ప్రస్తావిస్తూ ఇది యువతకు వారి కుటుంబాలకు ఎలాంటి మేలు చేసే పథకం కాదని విమర్శించారు. ఇక దేశంలో అత్యంత ప్రముఖ నేతల్లో మమతా బెనర్జీ ఒకరని అనడంలో ఎలాంటి సందేహం లేదని శత్రుఘ్న సిన్హా పేర్కొన్నారు.

# ఫ్రాన్స్‌లో స్పీడ్‌రైల్వే నెట్‌వర్క్‌పై విద్రోహుల దాడి



**పారిస్, జులై 26:** ప్యారిస్ ఒలింపిక్స్‌ప్రారంభానికి ముందు ఫ్రాన్స్‌లో అత్యంత వేగంగా నడిచే రైల్ నెట్‌వర్క్‌కు విఘాతం కలిగింది. దుండగుల దాడులు, నెట్‌వర్క్ వైఫల్యాలు కొంత తోడవడంతో శుక్రవారం సుదీర్ఘ సమయం పాటు రైల్‌నెట్‌వర్క్ దెబ్బతిన్నది. ఎక్కువగా విద్రోహ చర్యలకు పాల్పడ్డారని ఈ దాడులతో చాలావరకూ రైళ్లను రద్దుచేసినట్లు ఎస్ఎన్‌సిఎఫ్ ప్రకటించింది. ఇది కచ్చితంగా విద్రోహచర్యలేనని అధికారగణం వెల్లడించింది. ఇదొక కుట్రపూ రితమైన భారీ దాడి అని టిజివినెట్‌వర్క్‌ను నిలిపివేసే దురుద్దేశ్యంతో జరిగిన దాడి అని ప్రకటించింది. ఎస్ఎన్‌సిఎఫ్ ఇలాగే గతంలో కూడా అనేక సార్లు ఏకకాలంలో అనేక దాడులకు గురయిందని ట్రైన్ ఆపరేటర్ వెల్లడించారు. అట్లాంటిక్, ఉత్తర, తూర్పులైన్లకు భారీ విఘాతం కలిగిందని వెల్లడించింది. ఆరాచక దాడులు తమ సౌకర్యాలను దెబ్బతీసేందుకు పెద్ద ఎత్తున అమలుచేస్తున్నారని అన్నారు. ఫ్రాన్స్ రవాణా మంత్రి పాట్రిస్ విర్‌గ్రెట్టీ మాట్లాడుతూ ఇదొక కుట్రపూరితమైన చర్య అని అన్నారు. టిజివి రైల్ నెట్‌వర్క్‌పై టార్గెట్‌గా దాడులు చేసారన్నారు. ఫ్రాన్స్‌లోని ఉత్తర, తూర్పు, వాయవ్య ఫ్రాన్స్‌లో ఈ వారంతంలోనే మరోసారి ఈకుట్రలు ఉంటాయన్న హెచ్చరికలు అందాయి. వీటన్నింటినీ కూడా తమ ప్రభుత్వం విఫలం చేస్తుందన్నారు.

ఎన్ఎన్‌షిఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జీన్ పియరీ ఫరాండో మాట్లాడుతూ ఎనిమిది లక్షల మందిప్రయాణీకులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. నెట్‌వర్క్ దాడి ఫలితంగా రైళ్లను ఇతర ట్రాక్‌లపైకి మళ్లించారు. అందులోనే చాలావరకూ రైళ్లను రద్దుచేయాల్సి వచ్చిందని నెట్‌వర్క్ చీఫ్ చెప్పారు. ఆగ్నేయ ఫ్రాన్స్‌లైన్ మాత్రమే దాడులకు గురి అయినా వెంటనే అణిచివేసారని తేలింది. ఈసందర్భంగా ప్రయాణీకులు తమ ట్రిప్‌లను వాయిదా వేసుకోవాలని, రైలు స్టేషన్లకు దూరంగా ఉండాలని అప్రమత్తం చేస్తూ సూచనలు జారీచేసారు.

# ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. చిక్కుకుపోయిన 50 మంది యాత్రికులు

**డెహ్రాడూన్, జులై26 :** భారీ వర్షాలు కురుస్తుండడంతో ఉత్తరాఖండ్‌లోని మద్మహేశ్వర దేవాలయం వద్ద 50 మంది యాత్రికులు చిక్కుకుపోయినట్లు అధికారులు వెల్లడించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడుతున్నాయి. మరోవైపు పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు హిల్‌స్టేట్‌కు వెళ్లిన యాత్రికులు ఈ వర్షాలకు చిక్కుకుపోతున్నారు. తాజాగా రుద్ర ప్రయాగ్ జిల్లాలోని మద్యహేశ్వర ఆలయం సమీపంలో సుమారు 50 మంది యాత్రికులు ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మార్కండ నదిపై నిర్మించిన తాత్కాలిక వంతెన కొట్టుకుపోయినట్లు పేర్కొన్నారు. దీంతో ఆలయానికి వెళ్లిన భక్తులు అక్కడ చిక్కుకు పోయినట్లు వెల్లడించారు. సమాచారం అందు కున్న రెస్క్యూటీమ్ యాత్రికులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.కాగా గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# పపువా న్యూగినియాలో దాడులు: 26 మంది మృతి

**పోర్ట్‌మోర్స్‌బీ(పపువాన్యూగినియా),జులై 26:** పపువాన్యూగినియాలోని మారుమూల ప్రాంతంపై ఒక యువకుల గ్యాంగ్ విచ్చలవిడిగా దాడులుచేయడంతో సుమారు 26 మంది చనిపోయారు. వారిలో 16మంది చిన్నారులు కూడా ఉన్నట్లు తేలింది. మృతుల సంఖ్య 50కిసైతం పెరిగే అవకాశం ఉంది. పపువాన్యూగునియాలోని మారుమూల గ్రామీణప్రాంతంలో ఈ దాడులు జరిగాయి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ చీఫ్ వోల్కర్ టర్క్‌మాట్లాడుతూ ఒక భూమి వివాదంలోనే ఈ హత్యాకాండ కొనసాగిందని భావిస్తున్నట్లు తెలిపారు. బాధ్యులైనవారిని వెంటనే అరెస్టుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్నర్ అల్లాన్ బర్డ్ మాట్లాడుతూ ప్రతి లక్షమందికి 20 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని, బాధితులంతా తూర్పు సెపిక్‌ప్రావిన్స్‌కు చెందినవారని అక్కడే ఈ దాడులు జరిగాయన్నారు. స్థానిక పోలీసులు దాడులకు పాల్పడినవారిలో 30 మందిని గుర్తించారని, ఈ దాడులన్నీ కూడా ఈనెల 16, 18 తేదీల్లో మాత్రమే జరిగినట్లు తేల్చారు.



అంగోరామ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీటర్‌మండి మాట్లాడుతూ ఈగ్యాంగ్ తుపాకులు, కత్తులు, గొడ్డళ్లతో దాడులకు పాల్పడ్డారన్నారు. ఈ గ్యాంగ్ బాధితులపై అత్యాచారాలు దాడులుచేసి చంపేసినట్లు తేలింది. మహిళలు బాధతో అల్లాడారని, చిన్నపిల్లలు అరుపులు కేకలుతో విలవిల్లాడారని అదృష్టం కొద్దీ వారి దృష్టిలో తాను పడలేదని ఆ పరిసరాల్లోనే నక్కి రక్షణపొందిన ఒక మహిళ చెప్పింది. ఇది ఆకస్మికదాడి అని మేం సాయం చేయలేకపోయామన్నారు. సెపిక్ నదీతీరంలోనే ఈ గ్రామం ఉండటంతో మృతుల్లో కొందరిని అలాగే వదిలివేసినా మరికొందరిని నదిలోకి పారవేయడంతో ఈ మృతదేహాలను మొసళ్లు లాక్కెళ్లాయి. గడచిన ఆరునెలలుగా ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు క్షీణించాయని గవర్నర్ బర్డ్ చెప్పారు. ఏడాది క్రితం భూయాజమాన్యంపై గిరిజన తెగల మధ్య వివాదం నడుస్తోంది. ఈ వివాదంతోనే ఎంగా ప్రావిన్స్‌లో మూడునెలలపాటు లాక్‌డౌన్ నడిచింది. దానితో పోలీసులు కర్ఫ్యూ విధించి ప్రయాణ ఆంక్షలు విధించారు. ఈప్రావిన్స్‌లోనే సుమారు 4.30 లక్షలమందివరకూ నివసిస్తున్నారు. అంతకుముందు ఇదే ప్రాంతంలో తీవ్రస్థాయి భూకంపం వచ్చింది. సుమారు 1000కి పైగా ఇళ్లు ధ్వంసం కాగా ఐదుగురుచనిపోయారు. కాగా దాడుల్లో 33 మంది అందరూయువకులే పాల్పడ్డారని ప్రావిన్స్ కమాండర్ జేమ్స్ బౌగేన్ తెలిపారు. పపువా న్యూగినియా యునిసెఫ్‌ప్రతినిధి ఎంజెల్లా కియార్నీ మాట్లాడుతూ గిరిజన హింస పేట్రేగుతోందని, మహిళలు చిన్నారులపైనే ఎక్కువ జరగడం విచారకరమని అన్నారు.

## ఒకే ఫ్యామిలీలో తొమ్మిది మంది సహా 14 మందికి జీవిత ఖైదు


**లక్నో, జులై 26:** 17ఏళ్లనాటి హత్య కేసులో బదౌనీలో ప్రత్యేక కోర్టు జడ్జి సంచలన తీర్పు ఇచ్చారు. 14 మందికి జీవిత ఖైదు, జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్ జిల్లా ఖర్కొల్ గ్రామంలో పాన్ సింగ్ అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో వీరంతా దోషులుగా తేలడంతో ప్రత్యేక జడ్జి రేఖా శర్మ వారందరికి శిక్షలుఖరారు చేశారు. వీరిలో ఆరుగురికి రూ.50 వేలు, ఎనిమిది మంది దోషులకు రూ.30 వేలు చొప్పున జరిమానా విధించారని ప్రభుత్వం తరఫు న్యాయవాది వెల్లడించారు. 2007 ఫిబ్ర వరిలో కరీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖార్కొల్ గ్రామంలో రాధేశ్యామ్ అనే వ్యక్తి హత్య కు గురయ్యాడు. ఈ ఘటన జరిగిన ఎనిమిది రోజుల తర్వాత అతడి కుటుంబసభ్యులు, బంధువులు పాన్‌సింగ్ ఇంటిపై దాడిచేశారు. పోలీసులకు బాధిత కుటుంబం చేసిన ఫిర్యాదు మేరకు పాన్‌సింగ్ ఇంటి వద్ద బహిరంగ కాల్పులు జరపడంతో పాటు కర్రలతో దాడి చేసి దోపి డీకి పాల్పడ్డాడు.ఆ తర్వాత అతడిని గొడ్డలితో నరికి చంపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు 12 మందిపై దోపిడీ, హత్య కేసులు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా మరో నలుగురిపైన ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో ఉండగానే వీరిలో ఇద్దరు మరణించారు. తాజాగా ఈ కేసు తుది విచారణలో రాధేశ్యామ్ సోదరుడు ఉర్మాన్‌తో పాటు14మందిని దోషులుగా నిర్ధారించి జీవితఖైదు విధిస్తూ జడ్జి రేఖాశర్మ తీర్పు ఇచ్చారు. దోషులంతా రాధేశ్యామ్ కుటుంబసభ్యులు లేదా బంధువులే కావడం గమనార్హం.



# రాజస్థాన్,బీహార్‌లకు కొత్త బిజెపి చీఫ్‌లు

న్యూఢిల్లీ,జులై 26: భారతీయ జనతాపార్టీ రెండు రాష్ట్రాలకు పార్టీ కొత్త అధ్యక్షులను ప్రకటించింది. బీహార్, రాజస్థాన్‌లలో ఉన్న ప్రస్తుత అధ్యక్షులను మారినచంది. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ఈమేరకు ప్రకటన విడుదలచేసారు. పార్టీ చీఫ్ జెపినడ్డా బీహార్‌కు దిలీప్ జైస్వాల్‌ను నియమించారని తెలిపారు., శాసనమండలి సభ్యులుగా ఉన్న జైస్వాల్ ప్రస్తుతం కొనసాగుతున్న సామ్రాట్‌చౌదరి స్థానంలో పనిచేస్తారు. చౌదరి ప్రస్తుతం బీహార్ డిప్యూటి సిఎంగా ఉన్నారు. అలాగే రాజ్యసభ సభ్యుడు మదన్‌రాథోర్‌ను రాజస్థాన్ కొత్త బిజెపి అధ్యక్షుడుగా నియమించారు. ప్రస్తుతం అక్కడ కొనసాగుతున్న సిపిజోషి స్థానంలో రాథోర్‌ను నియమించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకటించారు. ఈ నియామకాలు వెంటనే అమలులోకి వస్తాయని అరుణ్‌సింగ్ తెలిపారు.

# 37కు పెరిగిన గుజరాత్ చాందిపుర వైరస్‌కేసులు



**గాంధీనగర్, జులై 26:** రాష్ట్రంలో చాందిపుర వైరస్ కేసులు పెరుగుతున్నట్లు గుజరాత్ ఆరోగ్యశాఖప్రకటించింది. ఇప్పటివరకూ రాష్ట్రంలో 37 కేసులు వెలుగులోకి వచ్చినట్లు రాష్ట్ర ఆరోగ్యమంత్రి రుషికేష్ పటేల్ వెల్లడించారు. ఈవైరస్‌ను కట్టడిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన కార్యాచరణ అమలుచేస్తోందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఇప్పటివరకూ 133 చాందిపుర వైరస్ కేసులు నమోదయినట్లు ఆయన తెలిపారు. వీటిలో37 కేసులు మాత్రమే వైరస్‌తో ఉన్నాయని మిగిలిన కేసులు పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటికిప్పుడు ఈ చాందిపురవ ఐరస్‌ను అక్యూట్ వైరల్ సింట్రోమ్ అని గుర్తించలేమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కూడా రాష్ట్రంలో చాందిపురవైరస్ పరిస్థితిని సమీక్షించారు. అంతేకాకుండా ఈ మహమ్మారి వ్యాప్తిని అరికట్టేందుకు ఎప్పటికప్పుడు కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని పశ్చిమ, మధ్య, దక్షిణ ప్రాంతాల్లో ఈ వైరస్ జాడ ఎక్కువగా ఉన్నట్లు కేంద్రారోగ్యశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. పరిశుభ్ర వాతావరణం ఏర్పాటుచేసుకోవాలని, పరిశుభ్రతమే కీలకమని ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీచేసింది. ఎక్కువగా 15 ఏళ్లలోపున్న వారికే ఈ వైరస్ వెంటనే సోకుతున్నదని జ్వరంతోకూడిన అస్వస్థత నిరంతరం ఉంటుందని, కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీస్తున్నట్లు ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇప్పటివరకూ ఈ వైరస్ కట్టడికి స్పష్టమైనచికిత్స విధానం అంటూ ఏదీలేదు. 2024 జూన్‌నుంచి కూడా ఎక్యూట్ ఎన్‌సెఫలిటిస్ సింట్రోమ్ వ్యాప్తిలో ఉంది. 15ఏళ్లలో పున్న చిన్నారులకే గుజరాత్‌లో ఎక్కువగా ఈ ఎఇఎస్ వైరస్‌సోకుతున్నట్లు ఆరోగ్యశాఖ గుర్తించింది.

# మంగళసూత్రం ధరించవద్దన్న టీచర్ సస్పెన్షన్

**జైపూర్, జులై 26:** గిరిజన కుటుంబాలు సింధూరం ధరించవద్దని, అలాగే మంగళసూత్రాలను కూడా ధరించవద్దని, మహిళలు, బాలికలు ముందు విద్యపై మక్కువ పెంచుకోవాలని రాజస్థాన్ టీచర్ మనేకా దామోర్ చేసిన ప్రసంగంపై ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంది. ఆమెను సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.రాజస్థాన్ విద్యాశాఖ ప్రతిష్టను ఆమె దిగజార్చారని, రాజస్థాన్ ప్రతిష్టకు కూడా మచ్చతెచ్చారని విద్యాశాఖపరిధిలో రాజస్థాన్ కండక్ట్ రూల్స్ పరిధిలో ఆమెను సస్పెండ్‌చేసినట్లు ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈనెల 19వ తేదీ బన్స్‌వారాలోని మంగర్‌లో జరిగిన మెగా రాలీలో దామోర్ మాట్లాడుతూ గిరిజన మహిళలు పండితులు



చెప్పేది అనుసరించనవసరం లేదని అన్నారు. గిరిజన కుటుంబాలు సింధూరం వాడా ల్సిన పని లేదని, మంగళ సూత్రం కూడా ధరించనవసరం లేదన్నారు. అయితే గిరిజన సొసైటీకి చెందిన మహిళలే దమోర్ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. దామోర్‌ప్రసంగంపై విద్యాశాఖకు ఫిర్యాదులు వెల్లడంతో అధికారులు స్పందించి ఆమెను సస్పెండ్‌చేస్తూ ఉత్తర్వులు జారీచేసారు.

# కెనడాలో కార్చిచ్చు .. సగం భస్మీపటలమైన జాస్పర్ నగరం



**వొట్టావా, జులై 26 :** కెనడాలో కార్చిచ్చు తాజాగా సగం జాస్పర్ నగరాన్ని బూడిదగా మార్చేసాయి. దీంతో వేలమంది ఆప్రాంతాన్ని వదిలి వెళ్లిపోయారు. కెనడాలో రేగిన కార్చిచ్చు శరవేగంగా పట్టణాలకు వ్యాపిస్తున్నాయి. తాజాగా జాస్పర్ నగరాన్ని అవి తాకాయి. ముఖ్యంగా జాస్పర్‌లో అగ్నికీలలు చేరుకున్నాయి. దాదాపు 100 మీటర్ల ఎత్తున ఎగిసిపడుతున్న నిప్పు ఇక్కడి ఇళ్లు, వ్యాపార సంస్థలను కాల్చిబూడిద చేస్తోంది. ఈ మంటలు ఐదు కిలోమీటర్ల దూరంలో చేరుకోవడానికి కేవలం 30 నిమిషాల సమయం పట్టిందంటే.. అవి ఎంత వేగంగా వ్యాపిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. చాలా మంది ఫస్ట్ రెస్పాండర్లు కూడా ఈ పట్టణాన్ని వదిలి వెళ్లి పోయారు. అల్బర్టా ప్రీమియర్ డెనీయల్లీ స్మిత్ విలేకర్ల సమావేశంలో ఈ విషయం చెబుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజలకు ఇది అత్యంత కష్టకాలమన్నారు. దాదాపు 50శాతం పట్టణం కాలిపోయినట్లు ఆమె పేర్కొన్నారు. భారీ సానతయిలో పునర్నిర్మాణ కార్యక్రమాలు జరగాల్సి ఉందని పేర్కొన్నారు.

# 'గ్యాంగ్‌స్టర్' కొంప ముంచిన ఫ్యాన్స్ ర్యాలీ, మళ్లీ జైలుకు

**న్యూఢిల్లీ, జులై 26:** కాలం మారింది. దానికి అనుగుణంగా ప్రజలు కూడా మారారు. దీంతో వీధి రౌడీల నుంచి గ్యాంగ్‌స్టర్‌ల వరకు.. అం దరికీ అభిమానులు, ఫ్యాన్స్ అసోసియేషన్లు భారీగా పెరిగిపోయాయి. అలాగే జైలు నుంచి బయటకు వచ్చిన వారికి పూలదండలు వేసి.. కార్లు, బైకులతో భారీ ఊరేగింపుతో.. పెద్ద ర్యాలీగా తీసుకువెళ్తారు. అయితే ఈ నెల 23న జైలు నుంచి విడుదలైన ఓ గ్యాంగ్‌స్టర్‌కు ఆయన అభి మానులు భారీగా కారు, బైక్ ర్యాలీ నిర్వ హించారు. అందుకు సంబంధించిన విడియోను సైతం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఘటన మహారాష్ట్రలో తాజాగా చోటుచేసుకుంది. నాసిక్‌లో గ్యాంగ్‌స్టర్ హర్షాద్ పట్నాకర్. అతడు మహా రాష్ట్ర ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ ఆఫ్ స్లమ్‌లార్డ్, బూట్‌లెగ్గర్స్, డ్రగ్స్ అఫెండర్ అండ్ డేంజర్ పర్సన్ యాక్ట్ (ఎంపిడిఎ) కింద పోలీసులు అరెస్ట్‌చేసి మళ్లీ జైలుకు పంపారు.






# కేరళ, బెంగాల్ గవర్నర్ కార్యాలయాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, జులై 26 :** పెండింగ్ బిల్లుల విషయంలో కేరళ, బెంగాల్ గవర్నర్లకు సుప్రీం కోర్టు నోటీసులు జారీచేసింది. కేరళ, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కార్యాలకు సుప్రీం నోటీసులు జారీ చేసింది.గవర్నర్ వద్ద పలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. పిటిషన్‌పై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్‌డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పరిద్వాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం కేంద్ర హోంశాఖకు,గవర్నర్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రపతికి పంపించాల్సిన బిల్లులపై ఆమోదం తెలపకుండా ఆలస్యం చేస్తున్న గవర్నర్ల చర్యను సవాలు చేస్తూ కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఏడాదికి పైగా ఏనిమిది బిల్లులపై గవర్నర్లు ఆమోదం తెలపకుండా ఆపుతున్నారని, ఆలస్యానికి గల కారణం తెలియజేయట్లేదని రెండు రాష్ట్రాలు తమ పిటిషన్‌లలో పేర్కొన్నారు. దీంతో సుప్రీం కోర్టు గవర్నర్లకు నోటీసులు జారీ చేసింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ప్రజలకు ఉచిత ఇసుక అందించేందుకు కృషి :కలెక్టర్ నాగరాణి

భీమవరం జూలై 26 ప్రభతవార్త :జిల్లా వాసులకు ఉచిత ఇసుకను తక్కువ రవాణా చార్జీలతో అందించడానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం వెలగపూడి ఐదో బ్లాక్ నుండి గనులు భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఇసుకపై ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారుల నుండి వసూలు చేయాలని వెల్లడించారు. ఇసుక నిల్వ పాయింట్ల వద్ద రవాణా చార్జీలను శాశ్వతంగా డిసిప్లే చేయాలన్నారు. డీ సిల్టేషన్ ను వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ చూడాలన్నారు. ఇసుక రీచ్ ల వద్ద ట్రక్కులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. రవాణా ఛార్జీలు ప్రజలకు అందుబాటులో రీజనబుల్ రేటు ఉండాలన్నారు. రవాణా ఛార్జీలను జిల్లా స్థాయి కమిటీ నిర్ణయించాలని చెప్పారు. స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు. గనులు, భూగర్భ శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్ జిల్లాల వారీగా ఇసుక నిల్వ, వార్షిక డిమాండ్ యొక్క కార్యాచరణ ప్రణాళిక, రీచ్ ల గుర్తింపు, రవాణా చార్జీలు, డీ సిల్టేషన్, తదితర వాటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ




నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక అందుబాటులో లేదని, సమీప జిల్లా తూర్పుగోదావరి రావులపాలెం నుండి ఇసుకను కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని చార్జీలతో కలిపి రావులపాలెం స్టాక్ పాయింట్ వద్ద మెట్రిక్ టన్ రూ. 265/-లు, ఉసులుమర్రు, పెండ్యాల, పందలపర్రు వద్ద మెట్రిక్ టన్ను రూ. 270/- ధరకు అందుబాటులో ఉందన్నారు. రవాణా చార్జీలు జిల్లాలోనీ ప్రాంతాలను బట్టి ఉంటుందని వివరించారు. డీసిల్టింగ్ పాయింట్లు వినియోగంలోనికి తీసుకురావడానికి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదలను పంపడం జరిగిందన్నారు. జిల్లా నుండి జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయభాస్కరరావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శివన్నారాయణ రెడ్డి, జిల్లా గనులు భూగర్భ శాఖాధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

# వరద సహాయ కార్యక్రమాలలో.....

## ఫిర్యాదులొస్తే అధికారులపై చర్యలు -జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ఏలూరు/వేలేరుపాడు, ప్రభాతవార్త : వరద బాధితులకు సహాయక కార్యక్రమాలు సక్రమంగా చేయాలనీ, ప్రజల నుండి ఫిర్యాదులొస్తే సంబంధిత సిబ్బంది చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పలు గ్రామంలో అమలు జరుగుతున్న వరద సహాయ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం స్వయంగా పరిశీలించారు. తిరుమలాపాలెం నకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి లు బోట్ ద్వారా వెళ్లి అక్కడ ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వరద ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల ప్రజలు తప్పనిసరిగా సహాయక కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లాలో వరద సహాయక కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ప్రతీ బాధిత కుటుంబానికి 5 కిలోల బియ్యం, కందిపప్పు, వంటనూనె, 5 రకాల కాయగూరలు అందించాలన్నారు. వరద పరిస్థితి తగ్గే వరకు బాధితులకు సహాయ కార్యక్రమాలు అమలు జరగాల్సిందేనన్నారు. త్రాగునీరు, నిత్యావసర సరుకుల పంపిణీలో

ప్రజలనుండి ఎటువంటి ఫిర్యాదు అందినా సంబందిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. వరద సహాయ కార్యక్రమాలలో ఎటువంటి అలసత్వానికి, ఫిర్యాదులకు తావులేకుండా బాధితులందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను వరద సహాయక కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సుద్దిగొంపు నుండి వరద కారణంగా రహదారి మార్గం ద్వారా వెళ్లేందుకు వీలులేని తూర్పుమెట్ట గ్రామ ప్రజలతో వీడియో కాల్ ద్వారా కలెక్టర్ పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులు తమకు





అందించిన నిత్యావసర సరుకులు ఐపోయాయయని, మరల నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ తూర్పుమెట్ట గ్రామ ప్రజలకు వెంటనే 5 కిలోల బియ్యం, కందిపప్పు, వంటనూనె, 5 రకాల కాయగూరలు అందించాలని అధికారులను ఆదేశించారు. వరద సహాయక కేంద్రాలకు తరలించిన ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, పిల్లలకు పాలు అందించాలన్నారు. ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలకు టార్పాలిన్లు అందించాలన్నారు. అనంతరం సుద్దిగొంపు, కన్నయ్యగుట్ట, దాచారం, తదితర గ్రామాలలో పర్యటించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సౌకర్యం పునరుద్దరించని గ్రామాలకు వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఆర్డీఓ కె. అద్దయ్య , తహసీల్దార్ చిన్నారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం - జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి




ఏలూరు, ప్రభాతవార్త : కుక్కునూరు మండలానికి చెందిన చిన్నారిపై అత్యాచార ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని శుక్రవారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పరామర్శించారు. కుటుంబసభ్యులను కలిసి సంఘటనకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో తనను కలిసిన పాత్రికేయులతో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జరిగిన సంఘటనపై పోక్సో చట్టం కింద విచారణ జరుపుతున్నామని, చిన్నారికి వైద్య పరీక్షలు జరుగుతున్నాయన్నారు. వైద్య పరీక్షలు, విచారణ అనంతరం నేరం రుజువైతే నేరానికి పాల్పడిన వ్యక్తిపై కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి పోక్సో చట్టం కింద సహాయం అందిస్తామన్నారు. ప్రస్తుతం వైద్య పరీక్షలు, పోలీసు విచారణ జరుగుతున్నాయని, విచారణ అనంతరం తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు.

# 151 సెల్‌ఫోన్లు రికవరీ

**ఏలూరు సిటీ, ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా వ్యాప్తంగా 2024 ఫిబ్రవరి నుంచి ఏప్రియల్ వరకు సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారి కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 9550351100ను ప్రజలకు అందుబాటులో ఉంచిన నేపథ్యంలో ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. మురళీకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్, పోలీస్ క్రైమ్ సిబ్బంది సంయుక్తంగా 151 మొబైల్ ఫోన్లు రికవరీ చేశారు. 12వ దఫాలో జరిగిన ఈ రికవరీలో స్వాధీనపర్చుకున్న ఫోన్లు విలువ రూ. 21.14లక్షలు ఉందని అధికారులు తెలిపారు. ఏలూరు జిల్లాలో వివిధ ఫిర్యాదుదారుల మొబైల్ హ్యాండ్ సెట్లు దొంగిలింపబడిన మిస్సింగ్ మొబైల్ హ్యాండ్ సెట్లను ఐఎంఈఐ నంబర్ల ద్వారా స్వీకరించి, ప్రస్తుత వినియోగదారులను కనుగొని వారి వద్ద నుంచి స్వాధీనపర్చుకున్నామని తెలిపారు. ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, విశాఖపట్నం, తెలంగాణా తదితర ప్రదేశాల నుంచి 151 మొబైల్ ఫోన్లను స్వాధీనపర్చుకోవడం జరిగిందన్నారు.

# మనస్థాపానికి గురై

## ఉరివేసుకున్న విన్నకోట రామకృష్ణ

### ఆత్మహత్యకు కారుకులైన వారిని అరచేయాలంటూ జాతీయ రహదారిపై ఆందోళన



కైకలూరు జూలై 26 (ప్రభాతవార్త) :కలిదిండి మండలం సానా రుద్రవరం గ్రామానికి చెందిన విన్నకోట రామకృష్ణ (40) గురువారం మనస్థాపానికి గురై వేప చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కలిదిండి మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తన జీవన భృతిపై దెబ్బతీసే విధంగా ప్రవర్తించారని మనస్థాపానికి గురై తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు రామకృష్ణ భార్య ఫిర్యాదు చేసింది. పోస్టుమార్టం కోసం కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రి కి రామకృష్ణ మృతదేహం తరలించారు. రామకృష్ణ మృతి కథనాలతో ప్రభుత్వాసుపత్రికి సానా రుద్రవరం గ్రామస్తులు జనసేన కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. రామకృష్ణ ఆత్మహత్య చేసుకోవడానికి ప్రేరేపించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని జాతీయ రహదారిపై గ్రామస్తులు బైఠాయించి ఆందోళన చేసారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సూచనలతో మృతుడి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన విరమించారు. పోస్టుమార్టం అనంతరం పోలీసు బందోబస్తుతో మృతదేహాన్ని పోలీసు సిబ్బందితో గ్రామానికి తరలించారు. మృతుడు భార్య ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని త ఏలూరు డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఈ ఆత్మహత్య కైకలూరులో హార్ట్ టాపిక్ గా మారింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# నరసాపురం బార్లో పది పదవులు ఏకగ్రీవం

## - అధ్యక్ష కార్యదర్శులు పదవులకు 31న ఎన్నిక

నరసాపురం, ప్రభాతవార్త : నరసాపురం న్యాయవాదుల సంఘానికి జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా కొందరు అభ్యర్థులు తమ నామినేషన్ లు ఉప సంహరించుకోవడంతో 10 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లమిల్లి జోసెఫ్ తెలిపారు.. న్యాయవాదుల సంఘం నూతన ఉపాధ్యక్షునిగా కొత్తపల్లి రమేష్, కోశాధికారి గా పూరిళ్ళ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గా కురెళ్ళ సోమశేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.. అలాగే కార్యవర్గ సభ్యులు గా ఓసూరి జ్యోతి మాంగళ్య ,తోట రాజ్య సూర్యలక్ష్మి ,కుంచె దుర్గా భవాని గోపిరెడ్డి మణి, కురెళ్ళ అన్నపూర్ణ, కె.ఎల్. ఎస్. ఎస్. నాగ శిరీష, ఎం.కాశీనాథ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన వివరించారు.. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, గ్రంధాలయ కార్యదర్శి, క్రీడలు సాంస్కృతిక వ్యవహారాల కార్యదర్శి, మహిళా ప్రతినిధి స్థానాలకు పోటీ జరగనున్నదని ఆయన తెలిపారు.. అధ్యక్ష పదవికి చేగొండి ఎస్. ఆర్.ఆర్. మోహన్ బాలాజీ, గన్నాబత్తుల మత్స్య వల్లభరావు, ప్రధాన కార్యదర్శి పదవికి ఆర్.గ్లాడ్ స్టన్ కుమార్, రంపా పుల్లాజీ, గ్రంధాలయ కార్యదర్శి పదవికి కె.అమరేశ్వరరావు, నారిన శ్రీనివాసరావు, క్రీడలు, సాంస్కృతిక వ్యవహారాల కార్యదర్శి పదవికి మేడిది శ్రీమంత్, కె.సి. హెచ్. పద్మజ మహిళా ప్రతినిధి పదవికి బొడ్డు ప్రగతి, రొక్కాల జెస్సికళ పోటీలో నిలిచారని తెలిపారు... ఈ పదవులకు ఈ నెల 31వ తేదీన కోర్టు ప్రాంగణంలో ఎన్నికలు నిర్వహిస్తామని జోసెఫ్ వెల్లడించారు..





# నరసాపురం మచిలీపట్నం రైల్వే లైన్ కు ప్రాథమిక సర్వే విజ్ఞప్తి చేసిన చినిమిల్లి

## - స్పందించిన రైల్వే మంత్రి

ప్రభాతవార్త నర్సాపురం : నాడు కోస్తా నేషనల్ హైవే కోసం ఉద్యమించి నడుం బిగించిన డాక్టర్ చినిమిల్లి నేడు నరసాపురం నుండి మచిలీపట్నం కు రైల్వే లైన్ కావాలని విజ్ఞప్తి. డా. చినమిల్లి అర్జీపై రైల్వే లైన్ నిర్మాణానికి ప్రాథమిక సర్వే చేయవలిసిందిగా ఆదేశాలిచ్చిన రైల్వే మంత్రిత్వ శాఖ శ్రీ వై. ఎన్. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మరియు జనసేన సీనియర్ నాయకులు డా . చినమిల్లి సత్యనారాయణ రావు కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల సహాయ మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ కు జూలై నెల ఒకటో తారికున మర్యాద పూర్వకంగా కలసి నరసాపురం నుండి మచిలీపట్నం కు రైల్వే లైన్ నిర్మాణాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రైల్వే నిబంధనల మేరకు ప్రాథమిక సర్వే నిర్వహించి సెంట్రల్ రైల్వేస్ నుంచి అనుమతులు వచ్చేవిధంగా కృషిచేస్తానని శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ గారు హామీ ఇచ్చారు. అప్పుడు ఇచ్చిన హామీలో బాగంగా నరసాపురం నుండి మచిలీపట్నం కు రైల్వే లైన్ నిర్మాణాన్నికి ప్రాథమిక సర్వే చేయవలిసినదిగా కేంద్ర రైల్వే మంత్రి గారు అంగీకరించారు. ఈ సందర్భాంగా సానుకూల నిర్ణయం తీసుకొన్నందుకు గాను దేశ ప్రధాన మంత్రి నరేంద్ర, మోడీ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల సహాయ మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ గారికి, నర్సాపురం ఏం.ఎల్.ఎ. శ్రీ బొమ్మిడి నాయకర్ నర్సాపురం పుర ప్రజల తరుపున డా. చినమిల్లి సత్యనారాయణ రావు కృతజ్ఞతలుతెలియ చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.



# నాలుగు షాపులు స్వాధీనం



నరసాపురం ప్రభాతవార్త :నరసాపురం పురపాలక సంఘ పరిధిలో గల శ్రీ కొప్పర్తి వేణుగోపాలరావు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి గల 4 షాపు రూములకు సంబంధించి మొండి బకాయిలు ఉన్నందున సదరు లీజుదారులకు సదరు పై విషయమై పలుమార్లు నోటీసులు జారీ చేసియునప్పటికినీ సదరు లీజుదారులు బకాయిలు చెల్లించనందున మునిసిపల్ అధికారులు ది. 26.07.2024 వ తేదీన అద్దెలు వసూళ్ళ చర్యలలో భాగంగా సదరు పై తెలిపిన 4 షాపు రూములకు తాళాలు వేసి షాపు రూములను స్వాధీన పరచుకోవడమైనది. సదరు అద్దెలు వసూళ్ళ నందు రెవిన్యూ ఆఫీసర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వార్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనియున్నారు.

ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# న్యాయవాది కొత్తపల్లికి పలువురు అభినందన

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం న్యాయవాదుల సంఘానికి ఉపాధ్యక్షునిగా కొత్తపల్లి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 10 పదవులు ఏకగ్రీవం కాగా అందులో ఉపాధ్యక్ష పదవి కూడా ఉంది. అధ్యక్ష స్థానానికి ముఖాముఖి కార్యదర్శి స్థానానికి ముఖాముఖి పోటీ జరుగుతుంది. రమేష్ పూరెళ్ళ శ్రీనివాస్ కురెళ్ళ సోమ సుందర్ తదితరులను బార్ సభ్యులు పూలమాలలతో అభినందించారు. రమేష్ కొంతకాలం జర్నలిస్టుగా కూడా పనిచేశారు. సాహిత్య సభల్లోనూ సామాజిక చైతన్యపూరిత కార్యక్రమాల్లోనూ విశేషంగా పాల్గొంటారు. ఆయనను సీనియర్ న్యాయవాదులు పోలిశెట్టి బాబ్జి కామన బాల సత్యనారాయణ టీ వెంకటేశ్వరరావు వెన్న ప్రకాష్ గొట్టుముక్కల రాజు సైమన్ ప్రస్తుత బార్ అధ్యక్షులు చల్ల దానయ్య నాయుడు కార్యదర్శి ఆర్ జి కె కుమార్ నల్లిమిల్లి



జోసెఫ్ వంగల వెంకటాచార్యులు అందే రాజా చేగొండి బాలాజీ సరిపల్లి రామసత్తయ్య జక్కం శెట్టి శరత్ చంద్రబాబు ముత్యాల సుబ్బారావ్ కోటిపల్లి శ్రీనివాస్ తదితరులు అభినందించారు. ట్రెజరర్ గా ఎన్నికైన పూరెల్ల శ్రీనివాసును బార్ సభ్యులు సిపిఎం నాయకులు పట్టణ ప్రముఖులు అభినందించారు.

# అసెంబ్లీ సమావేశాలు వీక్షించిన తణుకు విద్యార్థులు

తణుకు రూరల్ ( ప్రభాత వార్త) : అమరావతి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను తణుకు శ్రీ చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ కళాశాల విద్యార్థి, విద్యార్థినులు స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ గారిని కలిసి స్వయంగా అసెంబ్లీ సమావేశాలు వీక్షించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు. టీవీలలో చూడటం తప్ప స్వయంగా వచ్చి ఈ అసెంబ్లీ సమావేశాలు వీక్షించడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవకాశాన్ని కల్పించిన గౌరవ స్పీకర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు



# ఘనంగా టిడిపి నేత సత్తిబాబు జన్మదిన వేడుకలు

కైకలూరు జులై 26 (ప్రభాతవార్త) : కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు అధ్యక్షులు ముల్లపూడి సత్తిబాబు 59వ జన్మదిన వేడుకలు మండవల్లి గ్రామంలోని నాగేంద్ర స్వామి కళ్యాణ మండపం నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధమంగా సత్తిబాబు తో రాజకీయ నాయకులు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్తిబాబు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి పూలమాలలతో దుశ్శాలువాలతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రెసిడెంట్ మెండ ఝాన్సీ, చాపరాల దుర్గాప్రసాద్ సజ్జ సురేష్ ఎల్ ఎస్ భాస్కరరావు, గుడివాడ గణేష్, వీరవల్లి శివయ్య, గోల్కొండ చంద్రశేఖర్, గజ్జల గణేష్,గుడివాడ మురళి, నల్లమోతు పెదబాబు, బండి రంగారావు, కోనపురెడ్డి కోటేశ్వరరావు, తలారి రాజేష్, మారగాని మురళీకృష్ణ, కోరపాటి శాంతరాజు, బండి దివాకర్, శంకర్ కంటే హాస్పిటల్ డాక్టర్ దివ్య, కొండపల్లి రవి, ఇండియా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ ఆదేశాలతో..,
## ముంపు ప్రాంతాల్లో సహాయ చర్యలు

కుక్కునూరు-ప్రభాతవార్త : గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాలు జారీచేశారు. శుక్రవారం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని గోదావరి ముంపు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి త్రాగునీరు సరఫరా చేయడం జరిగింది. ఆయా గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చలించడం జరిగింది. డ్రైనేజీలో పేరుకు పోయిన చెత్తతో పాటు రోడ్ల పైన ఉన్న చెత్త మురికిని తొలగించారు. దోమలు ప్రబలకుండా పాగింగ్ చేపట్టారు. వేలేరుపాడు మండలం మేడేపల్లి కోయ మాదారం, బోళ్లపల్లి, కొయిదా, నార్లవరం పడమర మెట్ట, అరవపల్లి, కుక్కునూరు మండలం దాచారం, దామరచర్ల, మద్రిపాడు కుక్కునూరు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు



చేశారు. వరద సహాయ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించే అధికారులు పై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలి

పెనుమంట్ర, జూలై-26, ప్రభాతవార్త: రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులకు, అసంబద్ధత డేటాతో సుమోటో క్యాస్ట సర్టిఫికెట్స్ చెయ్యాలని, మరో పక్క కౌలు కార్డులకు టార్గెట్ లు పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడిని పరిష్కరించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఉన్నత స్థాయి నుండి క్రింది స్థాయి వరకు, తప్పులు కావాలని చేయిస్తూ కింద స్థాయిలో మా గ్రామ రెవెన్యూ అధికారులను, ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రెవెన్యూకు సంబంధం లేని పంచాయతీకి సంబంధించిన ఓడిఎఫ్ ఫైల్స్ సర్వే పేరుతో మరల కొంతమంది ఎంపీడీవోలు, వీఆర్వోలుకు డ్యూటీలు వేస్తూ టార్గెట్లు ఫిక్స్ చేస్తున్నారని అన్నారు. విఆర్వోలుకు ఎంపీడీవోలు డ్యూటీలు ఎలా వేస్తారు. అసలు రెవిన్యూ డిపార్ట్మెంట్స్ కు సంబంధించి కేవలం రెవిన్యూ వర్కులను మాత్రమే వీఆర్వోలకు చెప్పాలని ఇతర డిపార్ట్మెంట్ కు సంబంధించి ఇతర విధులు ఏమి వీఆర్వోలకు చెప్పకుండా చూడాలని అన్నారు. సీసీఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు గతంలో ఇచ్చిన జిల్లా అధికారులు ఎవరూ సీసీఎల్ఏ ఆదేశాలు పట్టించుకోకపోవడం వల్ల కొంతమంది మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీకి సంబంధించిన పెన్షన్లు పంపిణీ మరియు ఇప్పుడు ఓడిఎఫ్ పల్స్ సర్వే పేరుతో వీఆర్వోలకు డ్యూటీలు వేస్తున్నారని అన్నారు. రెవెన్యూకు సంబంధం లేని డ్యూటీలు, వెయ్యడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేస్తుందని తెలిపారు.

# మునిగి తేరుకున్న వరి చేల ను సంరక్షించండి.

అత్తిలి - జులై 26 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం లో స్కిన్నెరపురం గ్రామంలో నారుమడులు, వరిచేలు ను వ్యవసాయాధికారి టి. కే. రాజేష్ పరిశీలించారు. ప్రస్తుతం రైతులు స్వల్ప కాలిక రకాలు మాత్రమే వెయ్యాలనిలేకపోతె దాళ్వా పంటకు ఆలస్యం అవుతుందని రైతులకు తెలిపారు. ప్రస్తుతం నీటి ముంపు నుంచి కొలుకున్న వరి పంటకు ఎకరానికి 15 కేజీ ల యూరియా,20 కిలోల యమ్ ఒ పి వేసుకోవాలని సూచించారు. మొక్క నిలదొక్కుకున్న తరువాత 2 గ్రా కర్బెండిజమ్, మాంకొజేబ్ మిశ్రమము పిచికారీ చేస్తే తెగుళ్ళ బెడద తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వి. ఏ. ఏ. రూప రైతులు పాల్గొన్నారు.



# దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్

చాట్రాయి, జులై 26,ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో ఒక ఇంట్లో చోరీకి పాల్పడిన ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ చెప్పారు. వివరాల ప్రకారం చనుబండ శివారు సూరంపాలెం గ్రామానికి చెందిన షేక్ రమాదేవి ఈ నెలలో 25న ఉదయం 10 సమయంలో ఇంటికి తాళం వేసి విసన్నపేట పని మీదగావెళ్లి 11 గంటలకు తిరిగి వచ్చారు. రమాదేవి ఇంటికి వచ్చే సమయానికిఇంటి తాళం పగలగొట్టడమే కాకుండా ఇంట్లో ఉన్న నగదు బంగారాన్నిదొంగిలించినట్లు చాట్రాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఏలూరు ఎస్పీ కెపిఎస్ కిషోర్ ఉత్తర్వుల మేరకు డి.ఎస్.పి జి లక్ష్మయ్య, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, చాట్రాయి ఎస్సై స్వామి బృందాలుగా ఏర్పడి గాలింపు చేయగా శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో చాట్రాయి గ్రామం శివారు లో ముగ్గురు వ్యక్తులు ఉన్న అదుపులోకి తీసుకొని దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. దొంగిలించిన ముగ్గురు వ్యక్తులు చాట్రాయివాసులుగా గుర్తించగా కూరాడి సిద్ధార్థ,సాదు మధుబాబు, కోలేటి హేమంత్ అరెస్ట్



చేసినట్లు ఆయన చెప్పారు. చోరీకి సంబంధించిన వస్తువుల వివరాలను వివరిస్తూ బంగారు నానుతాడు, బంగారు నల్లపూసల గొలుసు, ఐదు జతల చెవి జూకాలు,నగదు 9200 స్వాధీనం చేసుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ చెప్పారు. ఈ బృందంలో చాట్రాయి ఏఎస్ఐ గజపతిరావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ విష్ణు,గిరిధర్ తదితరులు పాల్గొన్నారు

# నేడు నీటి సరఫరా ఉండదు

నరసాపురం ప్రభాతవార్త :నరసాపురం పురపాలక సంఘము ప్రధాన రక్షిత మంచినీటి సరఫరా విభాగంలోని వాటర్ క్లారిపోక్యులేటర్ క్లీనింగ్ కారణంగా రేపు అనగా ది27-07-2024 న తేదీ శనివారం సాయంత్రం పట్టణంలో మంచినీటి సరఫరా చేయటానికి ఆటంకం కలుగుతుంది. కావున రేపు సాయంత్రం మంచి నీరు సరఫరా జరగదు తిరిగి మరల ఎల్లుండి ఉదయం అనగా ది 28-07-2024 ఆదివారం ఉదయం నుంచి యధావిధిగా మంచినీటి సరఫరా జరుగుతుంది . కావున పుర ప్రజలు రేపు ఉదయం వచ్చు మంచినీరుని జాగ్రత్తగా వాడుకొని పురపాలక సంఘ అధికారులకు సహకరించ ప్రార్థన.

## నేడే ర్యాగింగ్ , మహిళా చట్టాలపై సదస్సు.

అత్తిలి - జులై 26 ( ప్రభాత వార్త ):తణుకు చిట్టురి ఇంద్రయ్య మెమోరియల్ జూనియర్ కళాశాలలో లో మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ , 4వ అదనపు జిల్లా జడ్జి డి. సత్యవతి ఆదేశ మేరకు పిల్లలకు ర్యాగింగ్ , మాదక ద్రవ్యాలు దుర్వినియోగం, మహిళా చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. న్యాయవాదులు, పోలీసు అధికారులు, స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తణుకు కోర్టు ప్రతినిధి మైఖేల్ రాజు కోరారు.

## ఆరవల్లి గ్రంధాలయ కమిటీ.



అత్తిలి - జులై 26 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో టిడిపి నాయకులు వెలగల ప్రసాద్ రెడ్డి , ఎల్ ఐ సి సత్యనారాయణ రెడ్డి కూటమి నేతల ఆధ్వర్యంలో శాఖా గ్రంధాలయం నూతన కమిటీ ని ఏర్పాటు చేశారు. గ్రంధాలయం అభివృద్ధి కి నూతన కమిటీ కృషిచేయాలని అందుకు అందరి సహకారం ఉంటుందని తెలిపారు. . నూతన కమిటీ అధ్యక్షునిగా కర్రి బులి వెంకట రెడ్డి, ఉపాధ్యక్షునిగా కడలి శ్రీనివాస్ ,కార్యదర్శి గా మేడపాటి అమృతరావు ,సంయుక్త కార్యదర్శి గా మేడిది మాధవి, కోశాధికారిగా ద్వారంపూడి వెంకట ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు.

## పవన్ కు సమస్యలు వివరించిన ఆరిమిల్లి .



అత్తిలి - జులై 26 ( ప్రభాత వార్త ):అమరావతి అసెంబ్లీ సమావేశాలలో తణుకు నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ శాఖ రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ కి వివరించారు. గ్రామాలలో పంచాయతీ రాజ్ రోడ్లు రోడ్లు, జల జీవన్ మిషన్ నుండి ఇంటింటికి కుళాయి ద్వారా త్రాగునీరు సరఫరా పైన నియోజకవర్గంలోని పలు గ్రామ పంచాయితీ లలో నెలకోన్న సమస్యలను పవన్ కళ్యాణ్ కి వివరించారు. త్వరితగతిని వాటికీ పరిష్కార మార్గాలు చూపాలని ఆరిమిల్లి కోరారు.

## రాష్ట్ర అసెంబ్లీ ని సందర్శించిన తణుకు విద్యార్థులు.




అత్తిలి - జులై 26 ( ప్రభాత వార్త ): తణుకు చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అమరావతి లో గల రాష్ట్ర అసెంబ్లీ ని సందర్శించారు. అసెంబ్లీ లో జరిగే సభా కార్యకలాపాలను తిలకించారు. విద్యార్థులను తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ అభినందించారు.

## లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు.



అత్తిలి - జులై 26 ( ప్రభాత వార్త ): పనిచేసే ప్రదేశం లో లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటారని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి అన్నారు. ఉరదా ళ్ల పాలెం లో మిషన్ శక్తి కార్యక్రమం లో భాగం గా మహిళలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం పలు చట్టాలను చేసిందని శ్రీదేవి తెలిపారు. బాల్య వివాహాలు చట్ట ప్రకారం నేరమన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే అమ్మాయిలకు వివాహం చేయాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు సీహెచ్ ఆర్ కె కుమారి , ఎం. వెంకటలక్ష్మి, జి. నాగ జ్యోతి , మహిళా సంరక్షణ కార్యదర్శి జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఐశ్వర్య దుర్గ ఆలయం వద్ద అన్నదానం.



అత్తిలి - జులై 26( ప్రభాత వార్త ): అత్తిలి రామన్న పేట వద్ద గల ఐశ్వర్య దుర్గ అమ్మవారు ఆలయం వద్ద శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు లలిత పారాయణం చేసారు. అమ్మవారికి విశేష హారతులు ఇచ్చారు. ఏఎంసీ మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి ఆధ్వర్యంలో అన్న దానం చేసారు. ఆలయ ప్రధాన నిర్వాహకుడు దాసరి నాగరాజు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ట్రీ కటింగ్ తో పవర్ కట్

ప్రభాతవార్త నరసాపురం రూరల్ : విద్యుత్ వినియోగదారులు కు విజ్ఞప్తి,27 తేదీ నాడు నరసాపురం 132 కె వి సబ్స్టేషన్ నుండి తూరుపుతాళ్ళు 33/11 కె వి సబ్స్టేషన్ వరకు ట్రీ కటింగ్ వర్క్ చేయబడును. నరసాపురం మండలం లో గల ప్రాంతాలు తూరుపుతాళ్ళు , పెదమైనవానిలంక ,వేములదీవి ,బియ్యపుతిప్ప , చినమైనవానిలంక ,పసలదీవి ,లింగబోయినచర్ల చామకూరివారిపాలెం మోడీ మరియు కె పి పాలెం సబ్ స్టేషన్ పరిలోని కె పి పాలెం గ్రామాలలో ఉదయం 07:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ నకు అంతరాయము ఏర్పడును .కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సురేష్ కుమార్ తెలియజేసియున్నారు.

# తూర్పు తాళ్లలో దేశం పార్టీ సమావేశం

ప్రభాతవార్త నరసాపురం రూరల్ :నరసాపురం నియోజకవర్గం నరసాపురం మండలం తూర్పు తాళ్లు గ్రామం గ్రామపంచాయతీ పక్కన మారెమ్మ ఆలయం వద్ద నరసాపురం మండలం తెలుగుదేశం పార్టీసర్వసభ, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీ శ్రీ దండు మారమ్మ, పేట మారమ్మహా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరిహా రామరాజు పాల్గొని ఈ విధంగా మాట్లాడారుహా ప్రతి కార్యకర్త పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేసిహా ఇటీవల కాలంలో కూటమి శాసనసభ,పార్లమెంటు సభ్యులుహా అభ్యర్థి గెలుపునకు విశిష్టమైన సేవలు అందించి అత్యధిక మెజార్టీతో గెలుపొందించారని వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకి ఎల్లప్పుడూ గౌరవం, సముచిత స్థానం కల్పిస్తామని భరోసానిచ్చారు, ప్రధానమంత్రి మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ గారు అభివృద్ధి, చేయటంలో ఎల్లప్పుడూ ముందు ఉంటారని తెలియజేశారు, ప్రతి కార్యకర్త ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడలి నాగేశ్వరావు గుత్తుల రాధాకృష్ణ నరసాపురం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు, దొంగ మురళి నరసాపురం మండలం తెలుగు యువత అధ్యక్షులు , కడలి మోహన్ రావు శెట్టిబల్లిజ సాధికారిక జిల్లా చైర్మన్, ముక్కు బాబురావు, నక్క ఆనందబాబుహా నరసాపురం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు, సంధి నరసింహారావుహా క్లస్ట్ ఇన్చార్జ్, సంకు భాస్కర్ నాయుడు,మల్లాడి మూర్తి, అందే రామకృష్ణ మండల ప్రధాన



కార్యదర్శి, సంకరపు వెంకటేశ్వర్లుహా క్లస్టర్ ఇంచార్జ్ నడిపూడి కృష్ణ జిల్లా రజక సాధికారహా అధ్యక్షులు, మన్నే బాలకృష్ణహా తిరుమణి అర్జున్ రావు ఓడుగు రాధాకృష్ణ శివశంకర్హా ఎల్బీచర్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెచ్చెట్టి శ్రీనివాసుహా లక్ష్మేశ్వరం పార్టీ గ్రామ అధ్యక్షులు, కటకం శెట్టి పెద్దిరాజు, గుబ్బల హరిచంద్రుడు, వాతాడి నారాయణమూర్తి, కటకం శెట్టి పార్థసారథి, తిరుమల శెట్టి నాగేశ్వరావు, కొల్లాటి రాజు, వద్దే ముక్తేశ్వరావు, దొంగ పద్మారావు, చమకూరి రాంబాబు,శ్రీను, ఎర్రం శెట్టి నాగేశ్వరావు, కొండేటి త్రినాధులు,తిరుమని రాము,జెండా రాజు, గుబ్బల వీరాస్వామి, దొంగ శ్రీరామచంద్రుడు, కొప్పునేని నాగు, కొండేటి నరసింహారావు,కావురు యేసు రాజు, గొర్ల సూర్యనారాయణ, వీరస్వామి, జక్కం కాశీ,శాంతరాజు, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడేళ్ల చిన్నారిపై లైంగిక దాడి



కుక్కునూరు- ప్రభాతవార్త: ఏడేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన సంఘటన శుక్రవారం నాడు వెలుగులోకి లోకి వచ్చింది .ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం అమరవరం పంచాయతీ చెరువు కొమ్ముగూడెంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి 8.గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన మడకం.వెంకటేష్ (27) అనే యువకుడు పాపను ట్రాక్టర్ పై ఎక్కించుకుని గోదావరి చూపిస్తానని చెప్పి అమరవరం గిరిజన ప్రాథమిక సహకార మార్కెట్ సొసైటీ నిత్యవసర వస్తువుల విక్రయశాల ప్రక్కన ఉన్న పాడుపడ్డ గదిలోకితీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు పాప ఎక్కడికి వెళ్లిందని కుటుంబ సభ్యులు వెతగగా ట్రాక్టర్ పై తీసుకువచ్చి ఊరు చివర వదిలి వెళ్ళాడు. పాప ఇంటికి ఏడ్చు కుంటు వచ్చింది. ఎందుకు ఎడుస్తున్నావు? అని తల్లిదండ్రులు అడగగా వెంకటేష్ “మామ నన్ను చికాకు చేసిండు” అని చెప్పడంతో తల్లిదండ్రులు చిన్నారి బట్టలపై రక్తపు మరకలు చూచి భయాందోళనకు గురైన తల్లిదండ్రులు వెంకటేష్ ఎక్కడ ఉన్నాడని వెతగగా అప్పటికే చిన్నారిని వదిలి పరారైనాడు . ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పాపను జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించి నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బాలిక చట్టాలపై అవగాహన

నూజివీడు, జూలై26 ప్రభాతవార్త: అంగన్వాడి కేంద్రాల్లో 100వ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కిషోర్ బాలికలకు బాలికల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముసునూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించబడింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల బాలికలపై అఘాయిత్యాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో బాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలికల రక్షణకు తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు సహకరించాలన్నారు. బాలికల పై దాడులు జరగకుండా నిరోధించేందుకు 3 రకాల చట్టాలున్నాయన్నారు. బాలికలు ఇంటి దగ్గర నుంచి పాఠశాలకు వచ్చేటప్పుడు, తిరిగి వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## నూకాలమ్మ దేవస్థానంలో శ్రావణ మాసోత్సవ కరపత్రం ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీనూకాలమ్మ వారి సన్నిధిలో శ్రావణ మాస ఉత్సవాల పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మ వారికి ప్రీతికరమైన మాసం శ్రావణమాసమని, మహాలక్ష్మి స్వరూపంగా అమ్మవారిని అర్చించే శ్రావణ మాసంలో విశేష పూజా కార్యక్రమాలు అనేకం నూకాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలతో కూడిన కరపత్రికను భక్తుల సమక్షంలో ఆలయ కమిటి సభ్యులు ఆవిష్కరించారు. ప్రతీ శుక్రవారం అమ్మవారికి పంచామృత అభిషేకాలు ఏకాదశ హారతి పూజలు, వేద దర్బారు సేవ, చతుర్వేద స్వస్తి తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే, శ్రావన మాసం నెల రోజుల పాటు మహిళా బృందంతో అనేక కార్యక్రమాలు రూపకల్పన చేశామన్నారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని తరించాలని రాజాన సత్యనారాయణ కోరారు. శ్రావణ మాసంలోమొదటి శుక్రవారం లక్ష పసుపు కొమ్ముల అలంకరణ, రెండవ శుక్రవారం



స్వర్ణ వర్ణ పూర్ణ కవచలాంకరణ, మూడవ శుక్రవారం లక్ష గాజుల అలంకరణ, నాల్గవ శుక్రవారం వివిధ రకాల కాయకూరల అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తారని వివరించారు. ఈ అలంకరణల నిమిత్తం భక్తులు ధన, వస్తు రూపంలో గాని ఆలయ కార్యాలయంలో సమర్పించి రశీదు పొందాలని అర్చక స్వాములు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : దళితులు, ఆదివాసీలు ఉపాధి మెరుగుదలకై ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేసి, అమలు చేయాలని ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి కేవీ.రమణ డిమాండ్ చేశారు. ఇఫ్టూ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక బోసు బొమ్మ సెంటర్లో గంపల శ్రీను అధ్యక్షతన సభ జరిగింది. సభలో కేవీ.రమణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే బీవోసీ బోర్డును పునరుద్ధరిస్తానని చంద్రబాబు హామీనిచ్చారని, దాని ప్రకారం ఆ బోర్డును తెరిపించాలని కోరారు. మద్దిపాటి లక్ష్మయ్య, రామకృష్ణ, మర్లపాటి సుబ్బారావు, మద్దిపాటి గంగరాజులు పాల్గొన్నారు.




# ముత్తారెడ్డిని పరామర్శించిన వైసీపీ నాయకులు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న చింతలపూడి నియోజకవర్గ టీడీపీ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డిని హైదరాబాద్లోని ఆయన స్వగృహంలో శుక్రవారం వైసీపీ నాయకులు పరామర్శించారు. వైసీపీ ఏలూరు జిల్లా పార్లమెంట్ కార్యదర్శి చిలుకూరి జానారెడ్డి, ఏపీ లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్, ఆయన సోదరులు సొంగా ఉదయ్ జ్ఞానరెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నారు. ముత్తారెడ్డి త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.



# కౌలు రైతులకు రుణాలు ఇప్పించాల్సిన భాద్యత మనదే

## - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ బాషా

చాట్రాయి, జులై26,ప్రభాతవార్త : కౌలు రైతులందరికి కౌలు కార్డులు ఇవ్వటంతోపాటు వారికి బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించాల్సిన భాధ్యత మనమీదే ఉందని ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ బాషా అన్నారు. శుక్రవారం చాట్రాయి వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ మరియు ఉద్యోగ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు వేసుకునే ప్రతి రైతుకు కౌలు కార్డు ఇప్పించే బాధ్యత సిబ్బంది తీసుకోవాలని ఆయన చెప్పారు. ఇప్పుడు వరకు ఎన్ని కార్డులు ఇచ్చారనేది పరిశీలించి ఎవరైనా మిగిలి ఉంటే తక్షణమే కార్డు తీసుకునే విధంగా రైతుల్లో అవగాహన తీసుకురావాలని ఆయన కోరారు. కౌలు కార్డు తీసుకున్న రైతులకు బ్యాంకుల నుండి రుణాలు కావాలంటే కార్యాలయ సిబ్బంది బ్యాంకులో వద్దకు వెళ్లి ఆయా బ్రాంచ్ మేనేజర్లతో మాట్లాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్డులు ఇచ్చినప్పటికీ బ్యాంకులు రుణాలు అందించకపోతే కౌలు రైతుకు ప్రయోజనం ఉండదని టిడిపి మండల స్థాయి నుండి గ్రామస్థాయి సిబ్బంది వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. చాట్ ట్రైన్లో ఉన్న భారతీయ స్టేట్



బ్యాంక్ మరియు సప్తగిరి బ్యాంకు మేనేజర్లను కలిసి కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం చాట్రాయి లోని భారతీయ స్టేట్ బ్యాంక్,సప్తగిరి గ్రామీణ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లతో ఆయన కౌలు రైతులకు రుణాలు అందించాలని సూచించారు. అనంతరం యాజమాన్య పద్ధతులు పాటించి నాట్లు వేసిన పంటలను స్వయంగా పరిశీలించారు. రైతులకు మంచి సలహాలు ఇచ్చే పట్టు దిగుబడి పెరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు విద్యాసాగర్, చాట్రాయి మండల వ్యవసాయ అధికారి శివ శంకర్,వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య కోసం వేల కోట్లు కేటాయింపు

## - తెదేపా నేత మోరంపూడి

చాట్రాయి, జులై 26,ప్రభాతవార్త : పేద విద్యార్థులు విద్య కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం చనుబండ మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నతాధికారులుగా వివిధ హోదాల్లో ఉన్నారని అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడాప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నారని దీనిపై తల్లిదండ్రులకు అవగాహన రావాలని అని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బూట్లు బ్యాగులు వీటితో పాటు నాణ్యమైన మధ్యాహ్న



భోజన పథకాన్ని అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాహనాజ్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఏకాంబరా చారి తదితరులు పాల్గొన్నారు.

# పాముల పర్రులో దోమల నిర్మూలన మందు పిచికారి.

ఉండి. జులై26. ప్రభాతవార్త.: మండల పరిధిలోని పాముల పర్రు గ్రామంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ కేశన శాంతి కుమారి, బలుసులరావు, వెంకటేశ్వరరావు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కేశన యాదగిరి ఆధ్వర్యంలో దోమల నిర్మూలన మందు పిచికారి శుక్రవారం చేయటం జరిగింది. గ్రామ పురవీధుల్లో ఉన్న డ్రైనేజీ వెంబడి రోడ్లకు ఇరువైపులా ఈ మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శాంతి కుమారి, బలుసుల రావు, యాదగిరి మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అనేక చర్యలు చేపడుతున్నామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే చందంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూలనకు పెద్దపీట వేశామన్నారు . గ్రామంలో మలేరియా, డయేరియా వంటివి రాకుండా దోమలను నిర్మూలించేందుకు దోమల మందు పిచికారి చేశామన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వర్రె వీర రాఘవులు, వైద్య ఆరోగ్య సిబ్బంది వై రాము, జయమణి, నాగమణి, ఏసు మని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కె ఆర్ కు బి బి ఏ కోర్స్ మంజూరు!

భీమవరం జులై 26 ప్రభతవార్త : భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి బి బి ఏ కోర్స్ మంజూరు అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ మేరకు ఉన్నతి విద్యా మండల్ నుండి అనుమతి రావడంతో పాటు వెబ్ ఆప్షన్ లో కూడా ఎస్ ఆర్ కె ఆర్ నీ ఇంక్లూడ్ చేశారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాకు వివరాలు అందిస్తూ ఇంజనీరింగ్ కళాశాలలో కూడా బిజినెస్ కోర్సులు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ ఉంటుందని విద్యా రంగ నిపుణుల నుండి వచ్చిన సూచనల మేరకు దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



మేనేజ్మెంట్ కోర్సులకు కూడా భవిష్యత్తులో తమ కళాశాలలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుకు ప్రభు ఎంపిక



**ఏలూరు సిటీ, ప్రభాతవార్త :** తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్) తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (తెలంగాణ)సంయుక్తంగా రెండు రాష్ట్రాల పరిధిలో ఉత్తమ తెలుగు జర్నలిస్టు లు - 2024 కు సంబంధించి వివిధ విభాగాలలో పురస్కార గ్రహీతల వివరాలను శుక్రవారం హైదరాబాదు లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పురస్కార గ్రహీతల వివరాలను తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మిద్దెల జితేందర్ ప్రకటించారు. ఏలూరుకు చెందిన ఈపూరీస్ టి.వి 18 జర్నలిస్ట్ ఉత్తమ జర్నలిస్ట్ గా ధనియాల ప్రభుదాస్ ఎంపిక అయ్యారు.మొత్తం 40 విభాగాల్లో నిర్వాహక జర్నలిస్ట్ సంఘాలు వర్కింగ్ జర్నలిస్టుల నుండి దరఖాస్తులు కోరగా ట్రావెల్ జర్నలిజం విభాగం నందు ప్రభుదాస్ స్క్రీనింగ్ టెస్ట్ లో అర్హత సాధించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నేషనల్ పర్మిట్ డ్రైవర్స్ సమస్యలపై మరియు మేఘాలయలో దసరా ప్రత్యేక వేడుకలు వంటి కథనాలకు గాను ట్రావెల్ జర్నలిస్ట్ గా రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో ఉత్తమ జర్నలిస్ట్ గా ప్రభు ఎంపిక కాబడినట్లు నిర్వాహకులు విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలుస్తుంది. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 40 విభాగాలలో 41 మంది జర్నలిస్టులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన ఉత్తమ జర్నలిస్టులకు హైదరాబాద్ రవీంద్రభారతి లో ఆగస్టులో జరిగే పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో అవార్డులను ప్రముఖ వ్యక్తులచే అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు.విలేకరుల సమావేశంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆనం చిన్ని వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘ ఎన్నికకు ఆత్మీయ సమావేశం

అత్తిలి – జులై 26 ( ప్రభాత వార్త ): తణుకు మెడికల్ అసోసియేషన్ హాల్ నందు తణుకు పట్టణ స్వర్ణకార సంఘ ఎన్నికలలో అధ్యక్షుడుగా నాగమల్లి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా సుబ్బారావు పోటీ చేస్తున్న సందర్భంగా స్వర్ణకార , విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న నాగుమల్లి సాంబశివరావు మాట్లాడుతూ సంఘంతో తనకున్న అనుబంధాన్ని అనుభవాన్ని వివరించారు. ప్రధాన కార్యదర్శి అభ్యర్థి కోరుమిల్లి సుబ్బారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నుండి తణుకు పట్టణ స్వర్ణకార సంఘానికి కోశాధికారిగా పని చేసిన అనుభవం ఉందని , బ్రహ్మంగారి గుడి నిర్మాణంలో పాలుపంచుకుని విగ్రహ ప్రతిష్టకు సంఘ నాయకులతో కలిసి పని చేశానని తెలిపారు. ఆలయానికి ధర్మకర్తగా పనిచేశానని తన మిత్రుడు నాగుమల్లి సాంబశివరావుతో కలిసి సంఘాన్ని అభివృద్ధి చేయటానికి ,గుడి ని అభివృద్ధి చేయటానికి పనిచేస్తానని కృషి చేస్తానని తెలిపారు. తణుకు మండల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మందరపు నాగ మనోహర్ మాట్లాడుతూ వీరిద్దరిని అత్యధిక మెజారిటీతో



గెలిపించవలసిందిగా కోరారు. విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తణుకు పట్టణ స్వర్ణకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. మరో ప్యానెల్ లో పోటీ చేస్తున్న పూడి వెంకట అనంతరావు వారికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరేశలింగం, వేల్పూరు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు టేకి రమేష్, గుల్తి శ్రీనివాసరావు, గురజాపు శ్రీనివాసరావు ,శీలా మంతుల వెంకట అప్పలరాజు, సొంటి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# తణుకు లో కార్గిల్ దివాస్ కార్యక్రమం.



అత్తిలి – జులై 26 ( ప్రభాత వార్త ): కార్గీల్విజయ దివాస్ 25 వ వార్షికోత్సవాన్ని తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో 23 రోజులు పైలెట్ సేవలు అందించిన తణుకు పట్టణానికి చెందిన కడించర్ల రాజేశ్వరరావు ను నిర్వాహకులు సత్కరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరుని తాతాజీ , నియోజకవర్గ కన్వీనర్ ఐనంపూడి శ్రీదేవి , పట్టాన సఖ అధ్యక్షుడు అవినాష్ కాంట్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ శక్తి కార్యక్రమం



పెనుమంట్ర, జూలై-26, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు బసంతి దేవి జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమం పై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి కే కృష్ణ కుమారి మాట్లాడుతూ ఆడపిల్లలను కాపాడుట అందరు బాధ్యత అని, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, వ్యక్తిగత పరిశుభ్రత, శారీరిక మరియు మానసిక మార్పులు గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆడపిల్లలు ప్రమాదకర పరిస్థితులలో ఉండే చట్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డా. మల్లిక, మహిళా రక్షణ కార్యదర్శి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కె.ఎస్.గట్టు లో భేటీ బచావో కార్యక్రమం.



అత్తిలి – జులై 26 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కేఎస్ గట్టుగ్రామం లో ఎఫ్ఈసి కార్యక్రమం 100 డేస్ మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు బాల్య వివాహాలు జరక్కుండా గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా శ్రద్ధ వహించాలని అత్తిలి సూపర్వైజర్ కే కుమారి గారు అన్నారు. . పి హెచ్ సి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కాచి చల్లార్చిన త్రాగాలని కోరారు. అంగన్వాడీ సిబ్బంది ఎస్ దీపికా రాణి , పూర్ణ గిరి, నవోమి మహిళా పోలీసు భవాని ఏఎన్ఎం విజయ్ కుమారి ఆశాలు లక్ష్మి, రమ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మలను కలసిన నామవరపు రవి కుమార్



పోడూరు, జులై 26,ప్రభాతవార్త: రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డా. నిమ్మల రమానాయుడు ను పాలకొల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెనుమదం గ్రామ టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ నామవరపు రవికుమార్ (యాన్ఆర్కే) , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా తెలుగు రైతు కార్యదర్శి రాచకొండ విశ్వనాథం (పెద్దబాబు) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రమా నాయుడుకు మంత్రి పదవి లభించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెనుమదంలోని చేయవలసిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు.

# యడవల్లిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల ప్రకారం లింగపాలెం మండలం యడవల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలో విష జ్వరాలు ప్రబలకుండా వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో, డ్రెయినేజీల్లో మురికినీరులో ఉండే లార్వా చనిపోవడానికి గ్రామమంతా స్ప్రే చేయించారు. సర్పంచ్ రమేష్, కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన తూ డు, గుర్రపు డెక్క తొలగింపు

ఉండి. జులై26. ప్రభాత వార్త.: మండల పరిధిలోని మేజర్ మురుగు బొండాడ డ్రై న్ లో పేరుకుపోయిన తూ డు, గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన క్రేన్ తో శుక్రవారం తొలగించారు. తొలగించిన డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలు, తూ డును ట్రాక్టర్ల పై సుదూర ప్రాంతాలకు తరలించారు. గత రెండు రోజుల గా ఈ తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో బొండాడ్రైన్లు మురుగునీరు పారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా మురుగు నీరు గలగల కిందకు పారుదల పోతుంది. స్థరైనోడు నియోజవర్గంలో పగ్గాలు చేపడితే అభివృద్ధి చక చక చరవేగంతో ముందుకు సాగిపోతుందని గుసగుసలు బలంగా ఏర్పడుతున్నాయి. రైతుల పాలిట ఆపద్బాంధవుడుగా నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు నిలిచారని



ప్రశంసలు జల్లు నియోజకవర్గం మొత్తంలో హాట్ హాట్ గా ప్రచారం జోరుగా సాగుతుంది. పనులు శరవేగంగా జరగడంతో రైతన్నలు కళ్ళల్లోనూ గుండెల్లోన ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పారిశుద్ధ్య పనులు పటిష్టంగా చేస్తా

## - సర్పంచి రమేష్

చాట్రాయి, జులై 26, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామంలో సర్పంచ్ తిరివీధి రమేష్ పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. శుక్రవారం గ్రామంలో వాటర్ ట్యాంకులు వద్ద మురికిని సరిచేసి బ్లీచింగ్ ను చల్లించినట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా ఎక్కడా మురికి నీరు లేకుండా పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆయన ప్రభాతవార్తకు తెలియజేశారు. ఇప్పటికే గ్రామంలో దోమల మందు పిచికారి చేశామని మరోసారి పిచికారి చేస్తామని ఆయన తెలియజేశారు. పారిశుధ్య పనులపై పంచాయతీ ఉన్నతాధికారులు కూడా ఆదేశాలు జారీ చేశారని గ్రామంలో పారిశుధ్యం పూర్తిస్థాయిలో చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో వైద్య బృందం పర్యటించి జ్వరాలపై కూడా ఆరా తీస్తోందని ఆయన చెప్పారు. ఇంకా గ్రామంలో జ్వరాలు ఉన్నాయని ఆయన చెప్పారు.



# తాడేరు డ్రైన్ ను ప్రక్షాళన చేయాలి:సిపిఎం

పోడూరు, జూలై-26, ప్రభాతవార్త: ఆచంట మండలం తాడేరు డ్రైన్ ను ప్రక్షాళన చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆచంట వేమవరం ఇసుక గురువు తాడేరు డ్రైన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో కౌలు రైతులు ఆందోళన చేపట్టారు. తాడేరు డ్రైన్ ను తక్షణమే ఆధునికరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అధిక వర్షాలకు ఆకుముదులు, ఊడ్చిన నాట్లు ముంపు బారిన పడటంతో రైతులు నష్టపోయారన్నారు. నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారం అందించాలని అన్నారు. నష్టపోయిన రైతులకు విత్తనాలు సబ్సిడీపై అందజేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ కాలువల ఆధునీకరణ చేపట్టకపోవడంతో ఆదిలోనే కౌలు రైతులకు హంసపాదు ఎదురైందన్నారు. తాడేరు డ్రైను పై ఆధారపడిన కొడమంచిలి, పెనుమంచిలి, ఆచంట వేమవరం గ్రామాల్లో సుమారు 1000 ఎకరాల్లో సాగు అవుతున్నాయని ఈ డ్రైన్ ప్రస్తుతం గురపుడెక్క తూడు తో నిండి పోవటంతో మురుగనీరు ముందుకి పారకపోవడంతో ముంపునకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచంట వేమవరంలో సుమారు 50 ఎకరాలకు సంబంధించిన నారు ముదులు పూర్తిగా



దెబ్బ తిన్నాయన్నారు. ఇప్పటికే కౌలు రైతులు ఎకరాకు రూ. 10.00 నుంచి రూ. 12.00 వేల ఖర్చు పెట్టారని అన్నారు. ప్రతి ఏటా ఇదే విధంగా వర్షాలకు కౌలు రైతులు నష్టపోతున్నారని వాపోయారు. కౌలు రైతులకి కౌలు కార్డులు లేకపోవడంతో బ్యాంకులో అప్పులు ఇవ్వడంక పోవడంతో దీంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో నర్సింహమూర్తి, తలుపూరి బుల్లబ్బాయి ,వెన్నపు ప్రసాద్ రావు, రైతులు బొమ్మిశెట్టి ఆదినారాయణ, కాంగ్రెకులు హరిబాబు,, గుత్తుల సత్తి రాజు, కాపా వెంకటేశ్వరు లు తదితరులు పాల్గొన్నారు.

# వల్లూరులో జనసేన సభ్యత్వాలు నమోదు

పోడూరు, జూలై-26, ప్రభాతవార్త: ఆచంట మండలం వల్లూరు గ్రామం లో జనసేన పార్టీ క్రియశీల సభ్యుత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చిట్టూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జనసేన సిద్ధాంతాలు, జనసేన సభ్యత్వాలు వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆచంట మండలం అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ యర్రగొప్పుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు తోట తాతాజీ, వల్లూరు గ్రామ అధ్యక్షులు కడిమి ఉమామహేశ్వరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మన శేఖర్, కొడమంచిలి గ్రామ అధ్యక్షులు, మండల కార్యదర్శిలు పంపన శ్రీను, కాపవరపు రామకృష్ణ, తోట సాయిబాబా, సభ్యుత్వ వాలంటీర్ లు అడబాల అజయ్, ఏడిద తేజా విఘ్నేశ, కట్టుంగ వెంకటముత్యం, ఏడిద బాలు పంపన సాయి, కట్టుంగ




హేమంత్, రుద్రరాజు రామురాజు, ఇర్రింకి శ్రీనివాస్, సాయి, మొదలగువారు పాల్గొన్నారు.


# వీరుల త్యాగాలు ఎన్నటికీ మరువరాదు!

## - బిజెపి సీనియర్ నేత పాక సత్యనారాయణ!





భీమవరం జులై 26 ప్రభాతవార్త :దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల త్యాగాలు నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని దేశానికి సేవలు అందించాలని బిజెపి జాతీయ నాయకులు పాక సత్యనారాయణ పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ 25వ వార్షికోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్గిల్ వీరులకు సత్కారం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాక సత్యనారాయణ మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. అందువల్లే యువతని చైతన్యం చేసేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారని యువత దాన్ని గమనించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి ఏట కార్గిల్ వీరులను సత్కరించటం జరుగుతుందని ఆయన వివరించారు . విద్యార్థి యువత వారిని ఇన్స్పిరేషన్ గా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్గిల్ వారిలో స్వయంగా పాల్గొన్న హవల్దారు గా పనిచేసిన పి ప్రభాకర్ రావు, మాజీ సైనికుల సంఘం కు చెందిన సిహెచ్ నాగరాజు ,బి బోడకం, ఎస్.కె శ్రీనివాస్ ,ఎం శ్యాంబాబు, జి రాంప్రసాద్, టి అబ్రహం రాజు, సిహెచ్ రమేష్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకులు పేర్చర్ల సుభాష్ రాజు, సాయి దుర్గరాజు, అడ బాల శివ, అరసవల్లి సుబ్రహ్మణ్యం, కపర్ది, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# జిన్నూరులో మిషన్ శక్తి కార్యక్రమం



పోడూరు, జూలై-26, ప్రభాతవార్త: మండలంలోని జిన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి-100 రోజులుపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమతులసి, నాగ పద్మావతి, మోహన్ రాణి గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి, లైంగిక వేధింపుల గురించి, స్త్రీల హెల్ప్ లైన్ గురించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు, శారీరక, మానసిక మార్పులు, రక్తహీనత, మహిళలు చట్టాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చదువుతోపాటు కళలపై అవగాహన ఏర్పరచుకోవాలని తెలిపారు. అదే విధంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, సచివాలయం మహిళా పోలీసులు, హెల్త్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బాడీలోషన్ రాస్తున్నారా?



ఎప్పటికప్పుడు మారే వాతావరణం చర్మంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. అయితే చర్మంలో తేమని నిలిపి ఉంచడానికి ఏదో ఒక క్రీమ్/బాడీ లోషన్ రాసుకుంటే సరిపోతుందనుకుంటారు చాలామంది. కానీ వీటిలో కూడా చర్మతత్వానికి నప్పే లోషన్లను ఎంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అప్పుడే ఫలితం ఉంటుందంటున్నారు.

**కాస్త తడిగా ఉన్నప్పుడే...** ముఖానికి చర్మానికి క్రీమ్‌లు, లోషన్లు.. మొదలైనవి రాసుకునే ముదు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అలాగే చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే వాటిని రాసుకోవాలి. అప్పుడే అది చర్మ గ్రంథుల్లోకి చేరే అవకాశం ఉంటంది. తద్వారా చర్మం తేమను కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు.

**స్నానం చేసిన వెంటనే..** క్రీమ్ లేదా బాడీ లోషన్స్ ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా.. స్నానం చేసిన వెంటనే రాసుకోవాలి. ఎందుకంటే ఆ సమయంలో చర్మ కణాలు తెరుచుకొని ఉంటాయి. కాబట్టి ఆ సమయంలో క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అది చర్మ గ్రంథుల్లోకి చేరి సులభంగా ఇంకుతుంది. అలాగే స్విమ్మింగ్ పూల్ ఈత కొట్టిన తర్వాత కూడా తప్పకుండా క్రీమ్ లేదా బాడీ లోషన్ రాసుకోవాలి. లేదంటే నీటలో ఉండే క్లోరిన్ వల్ల చర్మం మరింత పొడిగా మారే ప్రమాదం ఉంటుంది.

చర్మం ఉష్ణోగ్రతను బట్టి.. అలాగే చర్మం కాస్త ఉన్నప్పుడే క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అవి చర్మంలోకి సులభంగా ఇంకుతాయంటున్నారు నిపుణులు. అందుకే క్రీమ్ లేదా లోషన్ రాసుకునే ముందు చర్మం చల్లగా అనిపిస్తే.. గోరువెచ్చని నీళ్లలో ముంచిన టవల్‌తో తుడుచుకొని ఆపై లోషన్‌ను చర్మానికి అప్లై చేసుకోవాలంటున్నారు.

**ఎన్నో ప్రయోజనాలు..**

✦ పొడిబారి నిర్జీవంగా మారిపోయిన చర్మానికి క్రీమ్ లేదా లోషన్ రాసుకోవడం వల్ల అది తేమను సంతరించుకోవడంతోపాటు పునరుతేనతజతం



అవుతుంది.

✦. బాడీ లోషన్ చర్మంపై ఉన్న మచ్చల్ని క్రమంగా తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

✦ అలాగే బాడీ లోషన్ వెదజల్లే పరిమళాలు మానసిక ప్రశాంతతనూ అందిస్తాయి.

✦గరుకుగా ఉండే చర్మ ఏ భాగాలపై తరచుగా క్రీమ్ లేదా లోషన్స్ అప్లై చేయడం వల్ల కొన్నాళ్లకు అవి మృదువుగా మారతాయి. □

# ఒలింపిక్స్‌లో తొలిసారి అమ్మయిలు 50:50



**త్వరలో జరగబోతున్న పారిస్-2024 ఒలింపిక్స్‌లో మహిళలు విజయం సాధించారు! అరె.. ఇంకా ఆ క్రీడలు మొదలే కాలేదు. అప్పుడే గెలుపు ఏంటనేగా మీ సందేహం? మీరు విన్నది నిజమే! ఈ ఒలింపిక్స్‌లో తొలిసారి 50:50 నిష్పత్తిలో అమ్మాయిలు, అబ్బాయిలు పాల్గొంటున్నారు. వందేళ్లగా మహిళలు చేస్తున్న పోరాట ఫలితమే ఈ జెండర్ న్యూట్రల్ ఒలింపిక్స్ విజయం. ప్రాచీన ఒలింపిక్స్‌లో ఆడవాళ్లకు ప్రవేశం లేదు. అది మగవాళ్ల శారీరక దారుఢ్యం ప్రదర్శించడానికే అనే భావన ఉండేది. 2016లో జరిగిన రియో ఒలింపిక్స్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఈ క్రీడల్లో 44శాతం మెడల్స్‌ని ఆడవాళ్లు గెలుచుకున్నారు. ఇవి విమెన్ గేమ్స్ అంటూ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయి. 2012 లండన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో మాత్రమే మహిళలకు అన్ని ఆటల్లోనూ అవకాశం కల్పించారు. బాక్సింగ్‌లో మహిళలకు అవకాశం కల్పించడానికి 108 సంవత్సరాలు పట్టింది. ఒలింపిక్స్‌లో మహిళల ప్రాధాన్యం పెంచేందుకు 2016లో ఆలిస్ మిలియట్ ఫౌండేషన్‌ని స్థాపించారు.**

అసాధ్యం అసలు వాళ్లు ఆడితే ఎవరు చూస్తారు? ఎవరికీ ఆసక్తి ఉండదు! వద్దే.. వద్దు..

నేను బతికున్నంతవరకూ ఆడవాళ్లని అడ్డుకుంటా..

సరిగ్గా ఇప్పటికి వందేళ్ల క్రితం ఇదే పారిస్ వేదికగా ఆధునిక ఒలింపిక్స్ పితామహుడు, ఫ్రెంచ్ విద్యావేత్త పియరీడి కూబెర్టిన్ ఆడవాళ్లు ఒలింపిక్స్‌లోకి రావాలను కున్నప్పుడు తన అభిప్రాయాన్ని ఇలా కచ్చితంగా చెప్పాడు. అనడమే కాదు, తను చని పోయేంత వరకూ శాయశక్తులా అడ్డుకున్నాడు కూడా. కానీ మరో ఫ్రెంచ్ క్రీడాకారిణి ఆలిస్ మిలియట్ సంకల్పం ముందు మాత్రం చిత్తుగా ఓడిపోయాడు. అందుకే ఒలింపిక్స్‌లో అడుగుపెట్టాలనుకొనే ప్రతి అమ్మాయి ఆలిస్ మిలియట్ సంకల్పం ముందు మాత్రం చిత్తుగా ఓడిపోయాడు. అందుకే ఒలింపిక్స్‌లో అడుగుపెట్టాలనుకొనే ప్రతి అమ్మాయి ఆలిస్ మిలియట్‌కి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఎందుకంటే ఆమె తన జీవితమంతా ఒలింపిక్స్‌లో మహిళల ప్రాధాన్యం పెరగాలని పోరాడింది.



**.అవమానం.. వివక్ష !.......** ఏథెన్స్‌లో తొలి ఒలింపిక్స్ ప్రారంభమయ్యాయి. అందులో మహిళా 'సున్నా'. ఆ తర్వాత 1900లో పారిస్‌లో జరిగాయి. ఇందులో కూడా కూబెర్టిన్ లాంటి వారు మహిళలని వద్దనే అన్నారు. వాళ్ల శరీరాలు ప్రదర్శించే వస్తువులు కాదని గగ్గోలు పెట్టారు. కానీ ఎంతోమంది ఆడవాళ్లు పోరాడితే అవకాశం ఇవ్వక తప్పలేదు. అలా తొలిసారి 22 మంది ఈ ఆటల్లో పాల్గొన్నారు. 997మంది మగవాళ్లు ఉంటే అందులో 2 శాతం మాత్రమే ఆడవాళ్లు ఉన్నారు. అది కూడా అన్ని ఆటల్లో ప్రవేశం లేదు. గోల్ఫ్, టెన్నిస్‌వంటి వాటికి మాత్రమే అవకాశం ఇచ్చారు. ఆ తరవాత ఆమ్‌స్టర్‌డామ్‌లో జరిగాయి. ఇందులో 300 మంది మహిళలకు అవకాశం వచ్చింది. అంటే 10 శాతం మందికి, ఒక్కసారిగా ఈ సంఖ్య పెరగడానికి ఆలిస్ మిలియట్ కూడా ఒక కారణం ఆమె పారిస్‌లోనే పుట్టినా పెళ్లయ్యాక, లండన్ వెళ్లిపోయింది. భర్త చనిపోవడం, లండన్‌లో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో తిరిగి పారిస్ వచ్చేసిది. అంతవరకూ స్టెనోగ్రాఫర్‌గా పనిచేసింది. అప్పుడప్పుడే ఆడవాళ్లు శారీరక, మానసిక ఆరోగ్యం కోసం ఆటలు అవసరం అని దృష్టిపెడుతున్న రోజులవి. అలా మాకూ ఆటల్లో అవకాశం కల్పించాలంటూ మిలియట్ ఉద్యమించింది. విమన్ ఒలింపియాడ్ పేరుతో అంతర్జాతీయ ఈవెంట్‌ని నిర్వహించింది. దీనిలో ఏడుదేశాలకు చెందిన మహిళా అథ్లెట్లు పాల్గొన్నారు. అలా మిలియట్ నుంచి ఒత్తిడి పెరగడంతో ఆమ్‌స్టర్‌డామ్‌లో జరిగిన ఒలింపిక్ క్రీడల్లో ఆడవాళ్లకు అవకాశం ఇవ్వాల్సి వచ్చింది. వాళ్లకోసం ప్రత్యేకించి రన్నింగ్ ట్రాక్‌ని తొలిసారి ఏర్పాటు చేశారు. కానీ ఏం లాభం? అది మగవాళ్ల సామర్థ్యానికి తగ్గట్టుగా ఉండటంతో చాలామంది ఆడవాళ్లు నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోలేక ట్రాక్‌లోనే కుప్పకూలారు. పైగా జడ్జీలంతా మగవాళ్లు. ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధం మొదలై మళ్లీ పరిస్థితి మొదలుకొచ్చినా క్రమంగా ఆర్చరీ, జావలిన్‌త్రో ఇలా ఒక్కో క్రీడకూ అవకాశం ఇచ్చుకుంటూ వచ్చారు. అలా ఫ్రెంచ్ నేలపై మిలియట్ కథని నేటికీ థియేటర్ గ్రూపుల్లో ప్రదర్శిస్తున్నారు. అకనకడి పిల్లలకు ఇదో స్ఫూర్తి పాఠం అయ్యింది. ఐఓసి(ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ) వచ్చిన తర్వాత క్రమగా మహిళల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఈ సంస్థ ఐరాస మహిళా విభాగంతో కలిసి వివిధ దేశాల నుంచి మహిళలు క్రీడల్లోకి రావడానికి కృషిచేసింది. అలా ఈ సారి మొత్తం 10,500 మంది క్రీడాకారులు ఉంటే అందులో 5250 మంది మహిళలు పాల్గొంటున్నారు. అలా మొదటిసారి జెండర్ న్యూట్రల్ గేమ్స్‌గా చరిత్ర సృష్టించబోతు న్నాయి.



ఒలింపిక్స్‌లో మహిళా ప్రాధాన్యం పెరగాలనుకున్న వారిలో నవాల్ ఎల్‌మౌతావాల్ ఒకరు. 'లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో మొరాకో నుంచి పాల్గొన్న ఒకే ఒక్క క్రీడాకారిణిని. నలభై ఏళ్లుగా ఆ విషయం నన్ను బాధిస్తూనే ఉంది' అనే నవాల్ ఐఓసి ప్రెసిడెంట్‌గా ప్రపంచ దేశాల నుంచి మహిళలను సంఖ్య పెంచడానికి ఎన్నో విధాలుగా కృషి చేశారు. □

# చినుకుల్లో ఫ్యాబ్రిక్ డ్రెస్



ఎండల నుంచి ఉపశమనంగా లేత రంగులూ, కాటన్ దుస్తులూ వేసుకుంటాం. చలిని తట్టుకునేందుకు ముదురు వర్ణాలు, లేయర్‌న డ్రెస్‌లు, ఉన్ని కోట్లు వంటివాటికి ప్రాధాన్యం ఇస్తాం. వానాకాలం వచ్చే సరికి మాత్రం చినుకులకు భయపడి పక్కన పెట్టేస్తాం. ఫ్యాషన్లనీ రంగుల్నీ పట్టించుకోం. గొడుగో, రెయిన్‌కోటో వేసుకుని కాలేజీలకు, ఆఫీసులకు వెళ్లాల్సిందే. అలాంటివారికి స్టైల్‌తో పాటు సౌకర్యాన్నీ అందించే చిట్కాలివి.

ఈ కాలంలో వర్షంలో తడిసినా త్వరగా ఆరిపోయే ఫ్యాబ్రిక్ డ్రెస్‌లను ఎంచుకోవాలి. ఖాదీ, క్రేప్ సిల్క్, షిఫాన్, సింథటిక్ వస్త్రంతో తయారుచేసిన దుస్తులను వాడటం మంచిది. అలానే, లేయర్డ్ ప్యాటర్న్‌వి కాకుండా కాస్త తేలిగ్గా ఉండేవాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షాకాలంలో సౌకర్యంగా ఉండటమే కాదు. సింపుల్‌గా, స్టైలిష్‌గా కనిపించేలా వాటిల్లో ట్రెంచ్ కోట్ ఒకటి. దీనిన జీన్స్ మీదకు జత చేసుకుంటే మీ లుక్కే మారిపోతుంది. అలానే ఫుల్ లెంత్ జీన్స్, లాంగ్ గౌన్‌లు వంటివాటిని వేసుకోకపోవడమే మంచిది. బదులుగా కాఫ్‌లెంత్, నీలెంత్ స్కర్టులు, ప్యాంటులు ఎంచుకుంటే మేలు. ఎంత గొడుగు పట్టుకెళ్లినా చినుకులకు ఎంతో కొంత తడవాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు ఒంటికి అతుక్కుపోయే దుస్తులను ధరిస్తే.. ఆ తేమ కారణంగా బ్యాక్టీరియల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఇబ్బంది పెట్టొచ్చు. అలానే, కాటన్ వస్త్రాలు తడిస్తే ఒపట్టాన ఆరవు. దుస్తులూ వాసన వస్తాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. ప్యాంటుల్లో చుడీ, పటియాలా వంటివి అసౌకర్యంగా ఉంటాయి. బదులుగా కాఫ్‌లెంత్ పలాజో, లెగ్గింగ్స్ వంటివి చక్కటి ఎంపిక. ట్రెంచ్ కోట్లు, వైడ్ లెడ్ ట్రౌజర్లు, మిడీస్, మ్యాక్సీ, కోఆర్డ్ సెట్స్ వంటివీ వేసుకోవచ్చు. అయితే, ఏవి ఎంచుకున్నా పారదర్శకంగా ఉండేవి మాత్రం వాడొద్దు.

**.. కంటికింపుగా...**

వర్షాకాలంలో మబ్బులూ, చిరుజల్లులతో వాతావరణం కాస్త డల్‌గా ఉంటుంది. అందుకు తగ్గట్లే మనలోనూ కాస్త చురుకుదనం తగ్గుతుంది. ఆ ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే వేసుకునే దుస్తులు కాస్త కలర్‌ఫుల్‌గా ఉండేలా చూసుకోండి. ఇవి మనసును ఉల్లాసంగా ఉంచుతాయి. వేసవిలో లేత రంగులు వాడేశాం కాబట్టి మరీ ముదురు ఛాయల జోలికి పోకుండా కాస్త కాంతిమంతంగా ఉండే వాటికి ప్రాధాన్యం ఇవ్వండి. మోనోక్రోమ్ కలర్స్ వాడండి. పసుపు, ఆరెంజ్, ఎరుపు, గులాబీ, ఆకాశ నీలం, మట్టి, ఇసుక వర్ణాలు బాగుంటాయి.మోనోక్రోమ్ కలర్స్ వాడండి. పసుపు, ఆరెంజ్, ఎరుపు, గులాబీ, ఆకాశ నీలం, మట్టి, ఇసుక వర్ణాలు బాగుంటాయి. ఆకుపచ్చ విషయానికి వస్తే మింటీ పేస్టల్స్ నుంచి ముదురు ఆకుపచ్చ వరకూ అన్ని టోన్‌లూ ఈ కాలానికి చక్కటి ఎంపిక. □



# గుమ్మడికాయ పుడ్డింగ్



**కావలసినవి :** గుమ్మడికాయ ముక్కలు-4 కప్పులు, నెయ్యి-4 టేబుల్ స్పూన్లు, చిక్కటి పాలు, పంచదార-ముపానవపు కప్పు చొప్పున, యాలకుల పొడి-పావు చెంచా, కుంకుమ పువ్వు-కొద్దగా, బాదం, పిస్తా, కిస్‌మిస్, జీడిపప్పులు-అనీనవ కలిపి అర కప్పు.

**తయారీ :** బాదం, పిస్తా కిస్‌మిస్, జీడిపప్పులను నేతిలో వేయించి పక్కన ఉంచాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి, గుమ్మడికాయ ముక్కలను మూడు నిమిషాలు వేయించాలి. పచ్చి వాసన పోయాక.. పాలు పోసి ఉడికించాలి. ఆరేడు నిమిషాల తర్వాత ముక్కలను పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. అందులో పంచదార వేసి, రెండు నిమిషాల పాటు కలియ తిప్పుతూనే ఉండాలి. దగ్గరగా అయ్యాక మిగిలిన నెయ్యి, యాలకుల పొడి, డ్రైఫ్రూట్స్, కుంకుమ పువ్వు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అంతే..రుచికరమైన గుమ్మడికాయ పుడ్డింగ్ రెడీ. దీన్ని గిల్ఫ్ ఫిర్‌దౌస్ అని కూడా అంటారు. అంటే స్వర్గంలో చిన్న తునక అని అర్థం. □

ఆరోగ్య భాగ్యం

# ఆకలి లేకపోవడం



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

ఆహారం పట్ల ఆసక్తి లేకపోవడం, తినడానికి వికారంగా ఉండడం, తినాలనిపించకపోవడాన్ని 'ఆకలి మాండ్యం' లేదా 'అనోరెక్సియా' అంటారు. ఇది తాత్కాలికంగా లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు.

**కారణాలు :** వైరల్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్, హార్మోన్ల అసమానత, సరైన మానవ సంబంధాలు లేకపోవడం, బలహీన పరిచే అనారోగ్యాలు చెడుగా తినే రుగ్మతలు, మందులు, జింక్, మెగ్నీషియం విటమిన్ల లోపం, చిలగడ దుంపలు, బాదం ఎక్కువ తిన్నా, కాఫీ, టీ, అలవాట్లు, కేన్సర్స్, థైరాయిడ్, షుగర్, గుండె, శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, కిడ్నీ, కాలేయ వ్యాధులు, క్షయ, హెపటైటిస్, మెనింజైటిస్, గ్యాస్ ట్రబుల్ ఆంటిబయాటిక్స్ ఎక్కువగా వాడడం, ఆల్కహాల్, ధూమపానం, మార్ఫిన్, డ్రగ్స్, గంజాయి, గుట్కా, పాన్‌పరాగ్ వంటి చెడు అలవాట్లు, కోమ్ థరపీ మందులు, విష ఆహారం, ఎలర్జీలు, శస్త్ర చికిత్సచేయించుకున్న తర్వాత, న్యూరాల్జియా నొప్పులు, పిఎమ్ఎస్, సిఓపిడి. బహిష్టు లోపాలు. జలుబు, వృద్ధ్యాపం, కడుపులో కొంకి, నులి పరుగులుండడం, రక్తహీనత, నాగరికత, బద్ధకంతో ఏ పని చేయకపోవడం, పోషకాహార లోపం, నిరుత్సాహం, ఆత్రుత, విసుగు, స్ట్రెస్, భయం, నిరాశ, కోపం, పగ, ద్వేషం, అసూయ, డిప్రెషన్, నర్వస్‌నెస్ వంటి ఆనసిక సమస్యలు, లెప్టిన్ హార్మోన్ ఎక్కువ ఆకలి తగ్గుతుంది.

**లక్షణాలు:** అలసట, ఏ పని చేయాలనిపించకపోవడం, బరువు తగ్గడం, గుండె రేటు ఎక్కువగా ఉండడం, జ్వరం, చిరాకు, విటమిన్ల పోషక లోపం ఉండడం, కడుపునొప్పి, దగ్గు, శ్వాస సరిగా ఆడకపోవడం, నీరసం, వికారం, తరుచు అనారోగ్యం, ఆకలి లేనట్లు భావించడం, ఆహారం పట్ల విరక్తిగా ఉండడం, కళ్ళు తిరగడం, గందరగోళంగా ఉండడం, చలికి వేడికి తట్టుకోలేకపోవడం, కొంచెం తినగానే కడుపు నిండినట్లుండడం పొట్ట ఉబ్బరం, మల బద్ధకం, శరీరంలో నీరు చేరడం, మూడ్ ఛేంజ్స్ వంటి లక్షణాలుంటాయి. **నిర్ధారణ పరీక్షలు :** రక్త, మల, మూత్ర పరీక్షలు, ఎక్స్‌రే, కిడ్నీ, లివర్, థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్స్, ఇసిజి, సిటి, ఎమ్ఆర్ఐ స్కానిష్ ద్వారా అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయవచ్చు. **కాంప్లికేషన్స్ :** పోషకాహారలోపం, అలసట, రోగనిరోధక వ్యవస్థ తగ్గడం, ఎముకల నొప్పులు, మలబద్ధకం, డీ హైడ్రేషన్, బరువు తగ్గడం, నిద్రలో మార్పులు, రక్తహీనత, కండరాల నిస్సత్తువ, గాయాలు త్వరగా మానకపోవడం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. **జాగ్రత్తలు -హోమియో చికిత్స :** సహజంగా ఆకలిని పెంచే విధంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి. తరుచుగా కొద్ది కొద్దిగా 6-8 సార్లు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని టైమ్ ప్రకారం తీసుకోవాలి. సోంపు మెంతుల టీ, అల్లంటీ, తులసి టీ, పిప్పరమెంట్ టీ తీసుకోవచ్చు. దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, ధనియాలు, పుదీనా వాడడం వల్ల పొట్ట ఉంబ్బరం తగ్గి ఆకలి పెరుగుతుంది. కొత్తిమీర రసం గ్యాస్ట్రిక్ ఎంజైమ్‌ని ప్రేరేపించి ఆకలిని పెంచుతుంది. వాము, జీలకర్ర, ఆవాలు, నల్లఉప్పు, నెయ్యి, కొబ్బరి నీళ్ళు వల్ల లాలాజలం, జీర్ణరసాలు ఎక్కువై ఆకలిని కల్గిస్తుంది. ఫిష్ ఆయిల్, సప్లిమెంట్స్, మజ్జిగ, ఇంగువ, బి కాంప్లెక్స్ విటమిన్లు, తాజాపండ్లు, నానపెట్టిన గింజలు, కొబ్బరి, నువ్వులు, చిక్కీలు తీసుకోవచ్చు. భోజనానికి అరగంట ముందు నీళ్ల త్రాగడం, 4-5 కర్జురాలు, 2-3 యాలకులు నమిలి మ్రింగాలి. పెరుగులో తురిమిన పచ్చి ముల్లంగిని తినాలి. ద్రాక్ష, ఆపిల్, బ్లాక్ బెర్రీ, బొప్పాయి, దానిమ్మ, గూస్బెర్రీ వంటి ఆకలిని పెంచే పండ్లని తీసుకోవచ్చు. ఆకలి లేదనపుడు తినమని బలవంతం చేయకూడదు. కలిసి భోజనం చేయాలి. డీహైడ్రేషన్ లేకుండా గోరువెచ్చని నీళ్ళలో నిమ్మరసం, తేనె వేసుకొని త్రాగడం మంచది. ఎక్కువగా స్వీట్స్, ఉప్పు ఉన్న జింక్ ఫుడ్ తినరాదు. రిలాక్స్‌గా నమిలి ఆహారాన్ని తీసుకోవాలి.

**హోమియో చికిత్స: ఆల్ఫాల్ఫా:** ఆకలి ఉండదు. బరువు తగ్గుతారు. కృశించిపోతారు. నీరసం, అలసట ఉన్నప్పుడు దీని వాడితే మానసింగా శారీరకంగా మేలు కల్గుతుంది. **చైనా:** గ్యాస్ ట్రబుల్ వల్ల పొట్ట ఉబ్బరించి ఆకలి ఉండదు. దీర్ఘకాలిక వ్యాధులతో (మలేరియా, హెపటైటిస్, గాల్‌స్టోన్స్) ఆకలి తగ్గిన వారికిది మంచి మందు. **సోరినం :** తరుణ వ్యాధుల అనంతరం ఆకలి తగ్గి, నీళ్ళు దప్పిక, నీరసం ఉన్న వారికిది మంచి మందు. **ఇగ్నేషియా:** డిప్రెషన్, విచారం, దిగులు, వత్తిడితో ఆకలి తగ్గి ఎవ్వరితో కలవక, శారీరక, మానసిక నిస్సత్తువతో బాధపడేవారికిది మంచి మందు. **సెపియా:** హార్మోన్ల, ఇంబాలెన్స్, బహిష్టులోపాల వల్ల ఆకలిలేక బాధపడే వారికిది మంచి మందు. □

# మహిళలకు జింక్ అవసరం

**మహిళల ఆరోగ్యానికి అవసరమయ్యే కీలక పోషకాల్లో జింక్ ఒకటి.. మరి దీని వల్ల ప్రయోజనాలేంటి? ఇది ఎందులో దొరుకుతుంది? తెలుసుకుందామా..**

✦ జింక్ గాయాల్నీ, వాపుల్నీ తగ్గిస్తుంది. ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. చర్మ కణాల పునరుద్ధరణకు సాయపడుతుంది. వ్యాధినిరోధక వ్యవస్థ బలంగా పనిచేసేలా చేస్తుంది. తెల్ల రక్తకణాలను ఉత్పత్తి చేయడంలోనూ ప్రధాన పాత్ర పోషిస్తుంది.


✦ జింక్ ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్‌ల ఉత్పత్తిలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రోస్టా గ్రంథిని అడ్డుకుని గర్భాశయానికి రక్తసరఫరా సరిగ్గా జరిగేలా సాయపడుతుంది. ఫలితంగా నెలసరి సమయంలో వచ్చే నొప్పులు తగ్గుతాయి.



✦ జింక్ అండాల పనితీరుని మెరుగుపరిచి పునరుత్పత్తి సామర్థ్యాన్నీ పెంచుతుంది. గర్భం దాల్చిన మహిళలో పాటు కడుపులోని పిండం ఆరోగ్యానికి రక్షణగా ఉంటుంది. మెదడు ఆరోగ్యాన్నీ, ఎముక బలాన్నీ పెంచుతుంది. రక్తంలో చక్కెర నిల్వల్ని సమన్వయపరుస్తుంది.

**ఎందులో దొరుకుతుంది.....** చిక్కుళ్లు, వేరుశనగ, శనగలు, గుమ్మడి, పుచ్చ గింజలు,కాయధాన్యాలు, బీన్స్ మొదలైన వాటి నుంచి సరిపడా జింక్ లభిస్తుంది. రోజూ కొన్ని బాదం, జీడిపప్పుల్ని నానబెట్టుకుని తినడం వల్ల శరీరానికి ఈ పోషకం తగినంతగా అందుతుంది. అలానే పొద్దుతిరుగుడు విత్తనాలు, చికెన్, సోయా, పుట్టగొడుగులు, గుడ్డు, బంగాళాదుంప, క్యారెట్, బీట్‌రూట్, చిలగడదుంపలు..వంటి వాటిల్లోనూ పుష్కలంగా ఉంటుంది. □

# వాల్మీకి మదిలో..



వాల్మీకి మహర్షికి తన ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడిపై ఎంత పూజ్యభావమో ఆ అవతారపురుషుడు ఆవిర్భవించిన అయోధ్య అంటే కూడా అంతే ఆరాధనా భావం. అందుకే తన రామాయణ బాలకాండలో ఆ నగరాన్ని అమోఘంగా కీర్తించాడు. ప్రజారంజకరమైన పాలనకే కాదు పారమార్థిక చింతనకు కూడా నెలవైన ఆ నగరం సనాతన భారతీయ సాంస్కృతిక సందపకు పెట్టని కోటలాంటిది. ఆ భావనతోనే వాల్మీకి మహర్షి 'యోద్ధుం అశక్యా ఇతి అయోధ్య.. జయించటానికి వీలు కానిది అయోధ్య' అని శ్లాఘించాడు. అంతేకాదు తన అంతరంగాన్నే అయోధ్యగా చేసుకుని ఆ ఆజాను బాహుణ్ణి అందులో ప్రాణప్రతిష్ఠ చేసుకున్నాడు. రామాయణ కాలం ప్రకారం అయోధ్య పొడవు 12, వెడల్పు 3 యోజనాలు. అప్పట్లో దాదాపు 7 వేల కిలోమీటర్లు. వాల్మీకి అయోధ్యను రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, ఇలా అన్ని రంగాల్లోనూ ఆదర్శప్రాయం అంటూ అభివర్ణించాడు. కేవలం శ్రీరాముణ్ణి, ఆయన అవతరించిన అయోధ్యను ఆరాధించటమే కాదు.. ఆ గుణగణాలను అనుసరించటం ప్రధానమని చెప్పకనే చెప్పాడు. భౌగోళికంగా కాదు భక్తిభావంతో అయోధ్యను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి. అప్పుడే దర్శనభాగ్యం లభిస్తుందంటారు తాత్వికులు. □

ఆధ్యాత్మికం

# ఇంటి కాలుష్య నివారణ కోసం..

కాలుష్యం ఇప్పుడు బయట కాదు. ఇంట్లోనే తిష్ఠ వేస్తుందంటున్నారు శాస్త్రవేత్తలు. గ్యాస్ స్టవ్, ఫర్నిచర్, కార్పెట్, ఎయిర్ కండిషనర్, ఫ్రిజ్, పెయింట్లు.. ఇవన్నీ కాలుష్యాన్ని వెద జల్లుతున్నాయని చెబుతున్నాయి. కొన్ని నగరాల్లోనైతే బయటికన్నా ఇంట్లో ఐదురెట్లు ఎక్కువగా కలుష్యం ఉంటోందట. జలుబూ దగ్గుల నుంచీ ఉబ్బసం దాకా పలు సమస్యలకి ఇది దారితీస్తోందట. వీటికి విరుగుడుగా కొందరు ఇళ్లలోనే ఎయిర్ ప్యూరిఫయర్‌లుకొంటున్నారుకానీ. ఓ చిన్న మొక్కనే అలా ఎయిర్ ప్యూరిఫయర్‌గా మారిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చింది. యూనివర్సిటీ ఆఫ్ ప్యారిస్‌కి చెందిన పరిశోధకులకి. ఇందుకోసం ఓ మనీప్లాంట్‌ని ఎంచుకుని దానికి జన్యుమార్పు చేశారు. మనకి మంచి చేసే బ్యాక్టీరియాకి ఆశ్రయమిచ్చేలా ఆ మొక్కని మార్చారు. ఆ బ్యాక్టీరియా గాలిని కాలుష్య కారకాల్ని తింటూనే బతుకు తాయట. అలా మామూలు మొక్కకన్నా వెయ్యిరెట్లు ఎక్కువగా కాలుష్యాన్ని పీల్చి గాలిని శుభ్రం చేస్తాయన్నమాట.



ప్యారిస్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ మొక్కని ఆవిష్కరించడంతోనే ఊరుకోలేదు. దానితో నియోప్లాంట్స్ అనే స్టార్టప్‌ని పెట్టి అలాంటి మొక్కల్ని విక్రయిస్తున్నారు కూడా ! □

# విశ్వ క్రీడల్లో తెలుగు తేజాలు



## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి 8 మంది

**న్యూఢిల్లీ:** పారిస్‌లోని సెన్ నదిపై అట్టహాసంగా ప్రారంభమైన ఒలింపిక్స్-2024లో తెలుగు తేజాలు వెలుగులు వెదజల్ల నున్నాయి. ఒలింపిక్స్ చరిత్రలో స్టేడియంలో కాకుండా ఆరుబయట నదిలో ఓపెనింగ్ సెర్మనీని నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుండి 16 క్రీడాంశాల్లో 69 పతక ఈవెంట్లలో 117 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. వీరిలో 70 మంది పురుషులు, 47 మంది మహిళ అథ్లెట్లు ఉన్నారు. ప్రపంచ వేదికపై భారత్ ఖ్యాతిని మరింత చాటాలని వీరంతా పట్టులతో ఉన్నారు. కాగా భారత్ నుండి పాల్గొన్న అథ్లెట్లలో 8 మంది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు కావడం విశేషం. వీరు బరిలోకి దిగి ఒత్తిడి అధిగమిస్తే చాలు పతకం సాధించడం ఖాయమే. తెలుగు తేజాల్లో భారత్ స్టార్ షట్లర్ పివీ సింధు హ్యాట్రిక్ ఒలింపిక్ పతకంపై కన్నేసింది. హైదరాబాద్‌లో పుట్టిన సింధు 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన ఈమె ఈ సారి కూడా పోడియంపై చోటే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. అయితే ఇటీవల జరిగిన కామెన్వెల్త్ గేమ్స్‌లో గాయపడిన సింధు పునరాగమనంలో గొప్పగా రాణించ లేకపోతోంది. కానీ పారిస్‌లో తన సత్తా చాటి పతకాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. ఇక బ్యాడ్మింటన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి తూర్పు గోదావరికి చెందిన సాత్విక్‌పై ఎన్నో ఆశలు ఉన్నాయి. చిరాగ్ శెట్టితో కలిసి ఈ సీజన్‌లో ఎన్నో సంచలనాలను సృష్టించాడు. కామెన్వెల్త్‌లో డబుల్స్ విభాగంలో సాత్విక్-చిరాగ్ జోడీ స్వర్ణం, వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, ఫ్రెంచ్ ఓపెన్‌లో తొలి సూపర్-750 సిరీస్ టైటిల్‌తో పాటు, ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 సిరీస్‌ను ఈ జోడీ నెగ్గింది. ఈ క్రమంలో పారిస్‌లో పతకమే లక్ష్యంగా ఈ జోడీ బరిలోకి దిగుతోంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్‌కు చెందిన నిఖత్ జరీన్ పారిస్ ఒలింపిక్స్‌లో పతకమే ధ్యేయంగా బరిలోకి దిగుతోంది.

బాకింగ్స్‌లో రెండు సార్లు వర్ల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. కామెన్వెల్త్‌లో స్వర్ణంతో పాటు, ఆసియా క్రీడల్లో బ్రాంజ్ మెడల్‌ను సాధించింది. అలాగే టేబుల్ టెన్నిస్‌లో హైదరాబాద్‌కు చెందిన ఆకుల శ్రీజ పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలిచింది. డబ్ల్యూటీటీ కంటెండర్ సింగ్స్ టైటిల్ సాధించిన తొలి భారత్ టీటీ ప్లేయర్‌గా రికార్డు సృష్టించింది. పారిస్ ఒలింపిక్స్‌లో సింగిల్స్, డబుల్స్ ఈవెంట్స్‌లలో పోటీ పడుతోంది.

మరో హైదరాబాదీ అమ్మాయి ఈషా సింగ్ షూటింగ్ విభాగంలో పోటీపడుతోంది. ఇక 100 మీటర్ల హర్డిల్స్‌లో ఎపిలోని విశాఖప్నటంకు చెందిన యర్రాజి జ్యోతి బరిలోకి దిగుతోంది. ఒలింపిక్స్‌లో 100 మీటర్ల హర్డిల్స్‌లో పోటపడుతున్న తొలి భారత అథ్లెట్‌గా ఆమె రికార్డులకు ఎక్కింది. ఆసియా, అంతర్జాతీయ పోటీల్లో 10 పతకాలు, రెండు కామన్వెల్త్ పతకాలు, జాతీయ పోటీల్లో 10 పతకాలను సాధించింది. 4+400 రిలే ఈ వెంట్‌లో ఎపిలోని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన దండి జ్యోతిక శ్రీ భారత్‌కు ప్రాతినిధ్యం వహించనుంది. రెండు అంతర్జాతీయ పతకాలు, ఆరు జాతీయ పతకాలు సాధించింది.

కాగా ఎపి లోని విజయవాడకు చెందిన ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ గత ఏడాది ఆసియా క్వాలిఫయర్స్‌లో సత్తాచాటి ఒలింపిక్స్ బెర్తు పట్టేశాడు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్నాడు. ఆర్చరీలో దేశానికి తొలి పతకం లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాడు.



## మహిళల ఆసియా కప్ ఫైనల్స్‌కు టీమిండియా

### 10 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన బంగ్లాదేశ్

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా టి20 కప్-2024లో టీమిండియా హవా కొనసాగుతోంది. గ్రూప్ దశలో హ్యాట్రిక్ విజయాలతో అజేయంగా నిలిచిన భారత్ మహిళల జట్టు సెమీ ఫైనల్లోనూ అదే జోరును కొనసాగించింది. డంబ్లూ వేదికగా శుక్రవారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఆల్ రౌండ్ ప్రదర్శనతో బంగ్లాదేశ్‌ను భారత్ చిత్తుగా ఓడించింది. 10 వికెట్ల తేడాతో గెలుపొంది ఫైనల్‌కు దూసుకెళ్లింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 81 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని హర్మన్ ప్రీత్ కౌర్ సేన 11 ఓవర్లలోనే ఒక్క వికెట్ కోల్పోకుండా 83 పరుగులతో ఛేదించింది. ఓపెనర్లు స్మృతి మంధాన 39 బంతుల్లో 55 పరుగులు, 9 ఫోర్లు, ఒక సిక్స్‌తో చెలరేగింది. ఇక షఫాలీ వర్మ 28 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు చేసి మ్యాచ్‌ను ముగించింది. ఇక బంగ్లా పతనాన్ని శాంచిన బౌలర్ రేణుకా సింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది. కెప్టెన్ నిగర్ సుల్తానా 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఓపెనర్లు దిలారా అక్తర్ 4 బంతుల్లో 6 పరుగులు, ముర్షిదా ఖతున్ 9 బంతుల్లో 4 పరుగులు, ఇషామ్ తంజిమ్ 10 బంతుల్లో 8 పరుగులు, రుమనా అహ్మద్, రబియా ఖతున్ చెరో ఒక్కొక్క పరుగు, రితు మోని 5 పరుగులు, షోర్నా అక్తర్ 19 పరుగులు చేయగా, నహిదా అక్తర్, మర్ఫా అక్తర్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటయ్యారు.

టీమిండియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేశారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 80 పరుగులకే బంగ్లాదేశ్ జట్టు కుప్పకూలింది. రేణుకా సింగ్, రాధా యాదవ్ చెరో 3 వికెట్లు, పూజా వస్త్రకార్, దీప్తి శర్మ తలో 1 వికెట్ పడగొట్టారు. కాగా ఈ టోర్నీలో ఓటమి లేకుండా దూసుకెళుతున్న టీమిండియా తాజా విజయంతో ఫైనల్‌లో అడుగు పెట్టింది. ఇక రెండో సెమీఫైనల్ విజేతతో టీమిండియా ఆదివారం ఫైనల్‌లో తలపడనుంది.

## ఆటగాళ్ల కొనుగోలు బడ్జెట్ రూ.130 కోట్లు!

### రిటైన్ చేసుకునందుకు 6 గురికి మాత్రమే ఛాన్స్

### 31న ఫ్రాంచైజీలతో బిసిసిఐ భేటీ




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 మెగా వేలం మరి కొద్ది నెలల్లో జరనుంది. ప్రతీ మూడేళ్లకు జరిగే ఈ మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలుకు ఫ్రాంచైజీల బడ్జెట్‌ను 120 నుండి 130 కోట్ల రూపాయల వరకూ పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. దీంతో పాటు ఆటగాళ్ల రిటైన్ల సంఖ్య, వేలం కాల పరిమితి తదితర అంశాలపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కీలక మార్పులు చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ మేరకు వీటికి సంబంధించిన డిమాండ్లను ఇప్పటికే ఫ్రాంచైజీలు బిసిసిఐ ముందుంచాయి. ఈ నేపథ్యంలో వీటిపై చర్చించేందుకు ఈ నెల 31వ తేదీన ఫ్రాంచైజీలతో బిసిసిఐ సమావేశాన్ని నిర్వహించనుంది. ఇందులో మొత్తం 10 ఫ్రాంచైజీల యజమానులు పాల్గోనున్నారు. ఈ సమావేశ ఎజెండాను ఇప్పటికే ఫ్రాంచైజీల నిర్వహకులకు పంపించింది. ఈ సమావేశం జరిపే వేదిక ఇంకా ఖరారు కానప్పటికీ ముంబయిలోని వాంఖడే స్టేడియం కాంప్లెక్స్‌లోని బిసిసిఐ ప్రధాన కార్యాలయం క్రికెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసే వీలుంది. కాగా 2022లో మారిన నిబంధన ప్రకారం ఐపీఎల్ 2018 మెగా వేలం సమయంలో ఫ్రాంచైజీలు 5 గురు ఆటగాళ్ల వరకూ రిటైన్ చేసుకోవచ్చు. ఇందులో వేలం నుండి నేరుగా 3 గురు ఆటగాళ్లను, మిగిలిన ఇద్దరిని రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) కార్డ్‌ను ఉపయోగించి తీసుకోవచ్చు. అయితే 2022లో గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలు కొత్తగా ప్రవేశించాయి. దీంతో నిబంధనల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఆర్‌టీఎం కార్డ్ ఆప్షన్ తొలగించారు. కేవలం 4 గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. అయితే ఇప్పుడు ఈ సంఖ్యను 8 మందికి పెంచాలని తాజాగా ఫ్రాంచైజీలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ రిటైన్ చేసుకునే ఆటగాళ్ల సంఖ్యను 5 లేక 6 గురికి పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఫ్రాంచైజీలు డిమాండ్ చేస్తున్నట్లు ప్రతీ జట్టుకు 8 మంది ప్లేయర్లను ఉంచుకునే అవకాశం ఇస్తే ఇతర దేశాలు, భారత్‌కు చెందిన 80 మంది బెస్ట్ ప్లేయర్లు వేలం భాగం అయ్యే అవకాశాలు ఉండవు. దీంతో మెగా వేలంపై ఆసక్తి పోయే వీలుందని బిసిసిఐ భావిస్తోంది. అలాగే ఈ సమావేశంలో ఫ్రాంచైజీల బడ్జెట్‌ను పెంచే వీలుంది. గత వేలంలో ఆస్ట్రేలియా ఆటగాళ్ల మిచెల్ స్టార్క్, పాట్ కమ్మిన్స్ వరుసగా 24.75 కోట్ల రూపాయలు, 20.50 కోట్ల రూపాయలకు అమ్ముడు పోయారు. టోర్నమెంట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాళ్లుగా నిలిచారు.

## రంజీ ట్రోఫీ టీమ్ కెప్టెన్‌గా రుతురాజ్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ-2024-25 సీజనుకు గాను మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) 28 సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జట్టుకు కెప్టెన్‌గా స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌ను నియమించింది. గత సీజన్‌లో మహారాష్ట్ర జట్టుకు సారధ్యం వహించిన కేదార్ జాదవ్ ఈ ఏడాది జూన్‌లో అన్ని ఫార్మాట్ల క్రికెట్లకు గుడ్ బై చెప్పేశాడు. ఈ క్రమంలోనే మహారాష్ట్ర జట్టు కెప్టెన్‌గా రుతురాజ్ ఎంపికయ్యాడు. గత రంజీ సీజనులో మహారాష్ట్ర జట్టు దారుణ ప్రదర్శన కనపరచింది. దీంతో ఈ ఏడాది సీజనులో కొత్త కెప్టెన్, కోచ్‌తో మహారాష్ట్ర బరిలోకి దిగింది. మహారాష్ట్ర జట్టుకు హెడ్ కోచ్‌గా సులక్షణ కులకర్ణి వ్యవహరించనున్నాడు. గతంలో తమిళనాడు జట్టుకు సులక్షణ కోచ్‌గా పనిచేశాడు. ఇక రుతురాజ్ కెప్టెన్‌గా అనుభవం ఉంది. అతడు ఇప్పటిక మహారాష్ట్ర జట్టుకు పరిమితి ఓవర్ల క్రికెట్‌లో సారధ్యం వహిస్తున్నాడు. అదే విధంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూర్ కింగ్స్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా రుతురాజ్ ఉన్నాడు. అంతేకాకుండా అతడి సారధ్యంలోనే భారత్ జట్టు ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. రుతురాజ్ చివరగా భారత్ తరపున జింబాబ్వే సిరీస్‌లో ఆడాడు. ఈ సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన కనపరచినప్పటికీ శ్రీలంక పర్యటనకు అతడికి భారత్ జట్టులో చోటు దక్క లేదు. అతడిని కాదని రియాన్ పరాగ్, శివమ్ దూబే వంటి వారికి చోటు ఇవ్వడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఐదు రోజుల వరుస నష్టాల అనంతరం దలాల్ స్ట్రీట్‌లో మళ్లీ కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. ఐటి స్టాక్స్ సూచీలను ముందుకు నడిపించాయి. ముఖ్యంగా కనిష్టాల వద్ద కొనుగోళ్ల వ్యూహం, ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి స్టాక్స్ రాణించాయి. ఈ క్రమంఓలనే సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24,800 ఎగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6.92 లక్షల కోట్లు పెరిగి రూ.456.74 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ 80,158.50 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కొనుగోళ్ల ఉత్సాహంతో ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,427.18 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 1,292.92 పాయింట్లు జంప్ చేసి 81,332 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 428.85 పాయింట్లు పెరిగి 24,834.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.64గా ఉంది. నెస్లే ఇండియా మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.95 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2,372 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ రెండో త్రైమాసికంలో అంచనాలను మించి రాణించడం వంటి స్టాక్స్‌లో కొనుగోళ్ల ఉత్సాహానికి కారణమైంది. సాధారణంగా ఐటి కంపెనీలకు మెజారిటీ ఆదాయం అమెరికా నుంచే వస్తుండడం ఇందుకు నేపథ్యం. కనిష్టాల వద్ద కొనుగోళ్లు మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్ వంటి షేర్లు కలిపి సెన్సెక్స్ 500 పాయింట్ల మేర పరుగులు తీయడానికి కారణమయింది.



### బోనస్ షేర్లను ప్రకటించిన రాధాకిషన్ దమానీ

**ముంబై, జులై 26:** రాధాకిషన్‌దమానీ ఇన్వెస్ట్ చేసిన విఎస్‌టి ఇండస్ట్రీస్ తన పెట్టుబడిదారులకు పెద్ద శుభవార్త వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీలో షేర్లు కలిగిఉన్న వ్యక్తులకు 10:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇవ్వడానికి ఆమోదించింది. కంపెనీ ప్రతి ఒక్క షేరుకు 10 బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించింది. కంపెనీ తన ఇన్వెస్టర్లకు ఉచితంగా బోనస్ షేర్లను బహుమతిగా ఇవ్వడం ఇదే తొలిసారి. ఇందుకోసం రికార్డు తేదీని ఆగస్టు 30గా నిర్ణయించింది. ప్రముఖ ఇన్వెస్టర్ల రాధాకిషన్ దమానీ విఎస్‌టి ఇండస్ట్రీస్‌పై పెద్ద పందెం వేశారు. రాధాకిషన్ దమానీ ఇటీవలే విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో తన వాటాను తగ్గించుకున్న విషయం విదితమే. వాస్తవానికి కంపెనీ బోనస్ షేర్ల ప్రకటనకు ముందు దమానీ కంపెనీలో ఉన్న 2.26 శాతం వాటాను బ్లాక్ డీల్స్ ద్వారా విక్రయించింది. విఎస్ఇలో వాటాలను విక్రయించిన తర్వాత కూడా దమానీకి 35శాతంను కలిగిన అతిపెద్ద వాటాదారుడిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం దమానీ కంపెనీలో 5,35,185 షేర్లను కలిగి ఉన్నారు. దమానీ తనపెట్టుబడి సంస్థలైన బ్రైట్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్, డెరైవ్ ట్రేడింగ్ అండ్ రిసార్ట్స్, దమానీ ఎస్టేట్ అండ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా విఎస్‌టి ఇండస్ట్రీస్ లో వాటాలను హోల్డ్ చేస్తున్నారు. వాస్తవానికి కంపెనీ బోనస్ షేర్లను ప్రకటించిన తర్వాత కంపెనీ షేర్లలో మంచి పెరుగుదల నమోదైంది. సిగరెట్, పొగాకు ఉత్పత్తుల పరిశ్రమకు అనుబంధంగా ఉన్న విఎస్‌టి ఇండస్ట్రీస్ షేర్లు శుక్రవారం ఏడు శాతానికి పైగా పెరిగి రూ.4,290కి చేరాయి. దీనికి తోడు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో పొగాకు ఉత్పత్తులపై పన్ను రేట్లను పెంచకపోవడంతో ఈ రంగంలోని కంపెనీల షేర్లు భారీగా లాభపడ్డ విషయం విదితమే.



### వచ్చే పదేళ్లలో ఈ ఉద్యోగాలుండవ్

### లింక్డ్ఇన్ సహ వ్యవస్థాపకుడి అంచనా

**న్యూఢిల్లీ, జులై 26:** వచ్చే పదేళ్లలో 9 టూ 5 ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రభావం ఉందని లింక్డ్ఇన్ సహ వ్యవస్థాపకులు రీడ్ హాఫ్‌మన్ అన్నారు. 2034 నాటికి ఏఐ మానవ జీవితాన్ని మరింత సులభతరం చేస్తుందని ఆయన తెలిపారు. ఆ క్రమంలో వర్క్‌ఫోర్స్ విధానంలో చాలా మార్పులు వస్తాయన్నారు. ఏఐ ఉపయోగంతో మానవులకు పని భారం తగ్గవచ్చని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇలాంటి సమయంలో మరింత సృజనాత్మకతపై దృష్టి పెట్టాలన్నారు. వాటిలో ప్రధానంగా ఏఐ పద్ధతులు, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, ఆటోమేషన్ వంటి అనేక అంశాలను నేర్చుకుని మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అలా చేయడం ద్వారా ఒకే సమయంలో అనేక చోట్ల పని చేసుకునే వెసులుబాటు వస్తుందన్నారు. ఇదే సమయంలో డేటా గోప్యత వంటి సమస్యలు కూడా ఆందోళన కలిగించే అవకాశం ఉందన్నారు.



# వాణిజ్యం

## భారత్‌లో ఐప్యాడ్ తయారీ!

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్‌లో ఆపిల్ ఉత్పత్తులను తయారు చేస్తున్న ఫాక్స్‌కాన్ తన కార్యకలాపాలను విస్తరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం తమిళనాడు యూనిట్‌లో ఆపిల్ ఐఫోన్‌లను తయారుచేస్తున్న కంపెనీ త్వరలో ఐప్యాడ్‌లను కూడా అసెంబుల్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ఈ మేరకు త్వరలో కంపెనీ నుంచి ప్రకటన విడుదల కావొచ్చని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు తెలిపారు. ఆపిల్ భారత్‌లో మరిన్ని ఉత్పత్తులను తయారుచేసేందుకు ఆసక్తిగా ఉందని గతంలోనే ప్రకటించింది. ఇప్పటికే ముంబై, ఢిల్లీలో ప్రత్యేకంగా ఆపిల్ అవుట్‌లెట్లను ప్రారంభించింది. తమిళనాడులో ఫాక్స్‌కాన్ ద్వారా ఐఫోన్‌లను తయారు చేస్తోంది. ఆ యూనిట్‌లోని పరికరాల్లో కొన్నింటిని అప్‌గ్రేడ్ చేసి ఐప్యాడ్‌లను తయారు చేయవచ్చని నిపుణులు సూచించినట్లు తెలిసింది. అందుకు సంస్థ కూడా ఆమోదం తెలిపిందని కొందరు అధికారులు చెప్పారు. త్వరలో దీనిపై కంపెనీ స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. ఆపిల్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి పూర్తిగా చైనాపైనే ఆధారపడకుండా విభిన్న ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. అందులో భాగంగా ఐప్యాడ్ తయారీలో కొంత భాగాన్ని గత సంవత్సరంలో వియత్నాంకు మళ్లించారు. తమిళనాడులో కొత్త యూనిట్ కోసం భారత్‌కు చెందిన ఓ సంస్థ రూ.1,200 కోట్లు వెచ్చిస్తున్నట్లు ఫాక్స్‌కాన్ ఫిబ్రవరిలో ప్రకటించింది. బడ్జెట్ 2024-25లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 20శాతం నుంచి 15శాతానికి తగ్గిస్తున్నట్లు చెప్పారు. దాంతో దేశీయ తయారీకి ప్రోత్సాహం లభించనుంది. ఆపిల్ సంస్థ ఫాక్స్‌కాన్ ద్వారా భారత్‌లో ఐప్యాడ్‌ల ఉత్పత్తి ప్రారంభిస్తే స్థానికంగా మరింత మంది ఉపాధి పొందుతారని నిపుణులు చెబుతున్నారు. దాంతోపాటు అంతర్జాతీయంగా భారత్‌లో తయారైన ఉత్పత్తులను ఎగుమతి చేసిసొమ్ము చేసుకోవచ్చని అభిప్రాయ పడుతున్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల వల్ల కూడా దేశీయ తయారీని పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెబుతున్నారు.




## ఎస్‌కెవిఎన్ లిమిటెడ్ షేర్ల ర్యాలీ

**ముంబై, జులై 26:** ఎనర్జీ రంగంలో పనిచేస్తున్న అనేక కంపెనీల షేర్లు ప్రస్తుతం స్వర్ణయుగాన్ని చూస్తున్నాయి. ఈ కంపెనీలకు బంగారు సమయం ఇంకా ముందుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కంపెనీలు భారీ ఆర్డర్లను చేజిక్కించుకుంటూ ముందుకు సాగుతున్నాయి. ఎనర్జీ కంపెనీ ఎస్‌జెవిఎన్ లిమిటెడ్ షేర్లు శుక్రవారం ఇంట్రాడేలో దాదాపు 14శాతం లాభపడ్డాయి. వాస్తవానికి ఈ భారీ పెరుగుదలకు కారణం కంపెనీ రూ.14వేల కోట్లు విలువైన కొత్త ఆర్డర్ పొందటమని తెలుస్తోంది. వాస్తవానికి ఈశాన్య రాష్ట్రాల నుంచి కంపెనీ ఈ మెగా ఆర్డర్ పొందింది. మిజోరం ప్రభుత్వం డార్జో లూయి పంప్డ్ స్టోరేజీని కంపెనీకి అప్పగించినట్లు స్టాక్ ఎక్ఛేంజీ ఫైలింగ్స్‌లో ఎస్‌జెవిఎన్ లిమిటెడ్ తెలిపింది. తువై నదిపై కంపెనీ 2400 ఎండబ్ల్యూ పనిని పొందింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం విలువ రూ.13,947.50 కోట్లుగా ఉంది. కంపెనీ ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని 72 నెలల్లో పూర్తి చేయాల్సి ఉందని తెలుస్తోంది. అలాగే ఐఆర్‌ఇడిఎతో కలిసి ఎస్‌జెవిఎన్ నేపాల్‌లో 900 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ పనిని పొందింది. 2024లో ఇప్పటివరకు కంపెనీ షేర్ల ధర 67శాతం పెరిగి ఇన్వెస్టర్లకు ఊహించని లాభాలను అందించింది. అలాగే గడచిన యేడాది కాలంలో కంపెనీ షేర్ల ధరలు 155శాతం పెరిగాయి. ప్రస్తుతం కంపెనీలో ప్రభుత్వానికి 55శాతంవాటాలను హోల్డ్ చేస్తుండగా, రిటైల్ ఇన్వెస్టర్లు 11.83శాతం వాటాలను హోల్డ్ చేస్తున్నారు. బిఎస్ఇలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట ధర రూ.170.45గా ఉంది. అయితే ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ రూ.60వేల కోట్లకుపైగా ఉంది.

యంగా పెరిగింది. మరో



## చైనాలో తగ్గిన ఐఫోన్ విక్రయాలు..

**బీజింగ్, జులై 26:** స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఆపిల్ ఐఫోన్ అమ్మకాలు చైనాలో క్రమంగా తగ్గుతున్నాయి. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడిసి) డేటా ప్రకానం, చైనీస్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో తీవ్రమైన పోటీ కారణంగా నాలుగు సంవత్సరాలలో మొదటిసారిగా ఆపిల్ మొదటి ఐదు ర్యాంకుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది అక్కడి స్థానిక కంపెనీల నుంచి వస్తున్న పోటీ కారణంగా ఐఫోన్ విక్రయాలు గతంతో పోలిస్తే చాలా వరకు తగ్గాయి. జూన్ త్రైమాసికంలో మొత్తం చైనా స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్‌లు సంవత్సరానికి 8.9శాతం పెరిగి 71.6 మిలియన్ యూనిట్లకు చేరుకోగా, వీటిలో వివో, హువాయి, గ్జియామీ వంటి కంపెనీల వాటా ఎక్కువగా ఉంది. హువాయి, గ్జియామీ పుంజుకోవడంతో ఆపిల్‌కు తీవ్ర దెబ్బ తగిలింది. చైనా ప్రభుత్వ డేటా ప్రకారం, ఏప్రిల్, మేలో ఆపిల్ షిప్‌మెంట్‌లో 40శాతానికిపైగా పెరుగుదల ఉండగా, స్థానిక కంపెనీలకు ఆదరణ పెరగడంతో గతనెలలో ఐఫోన్ విక్రయాలు పడిపోయాయి. మార్కెట్ రీసెర్చ్ కంపెనీ కెనాలిస్ చైనా ఐఫోన్ షిప్‌మెంట్‌లలో 3.9శాతం తగ్గుదలని నివేదించింది. అలాగే కౌంటర్ పాయింట్ రీసెర్చ్ కూడా 5.7శాతం తగ్గుదలని పేర్కొంది. చైనా స్మార్ట్‌ఫోన్ అమ్మకాల్లో ప్రస్తుతం వివో కంపెనీ అగ్ర స్థానంలో ఉంది. గత త్రైమాసికంలో ఐదవ స్థానం నుంచి ఇది గణనీ



వైపు చైనాలో అమ్మకాలను పెంచుకోవడానికి ఆపిల్ తీవ్రంగా కృషి చేస్తుంది. ఇటీవల మార్చిలో కంపెనీ షాంఘైలో కొత్త స్టోర్‌ను ప్రారంభించింది. దీనికి సిఇఒ టిమ్‌కుక్ ప్రారంభించారు. అమెరికా వెలుపల ఆపిల్‌కు చైనా అతిపెద్ద మార్కెట్ కాగా ఇప్పుడు అక్కడ తక్కువ అమ్మకాలను నమోదు చేయడం విశేషం.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.